WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, జూన్ 28, 2024 | సంపుటి - 20 | సంచిక 288 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



## అంగన్వాడీల్లో ఏకరూప దుస్తులు

### చిన్నారులకు రెండు జతలు పంపిణీకి ఏర్పాట్లు

### ఇప్పటికే జిల్లాలకు చేరిన వస్త్రం



**పెద్దపల్లి ప్రతినిధి(నినాదం):** రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. వచ్చే నెల నుంచి అంగన్వాడీలను పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే కొత్తగా రూపొందించిన పాఠ్యాంశాలకు సంబంధించి అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కొనసాగుతోంది. కాగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మాదిరిగానే అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఏకరూప దుస్తులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే అన్ని జిల్లాలకు గ్రే, రెడ్ కలర్ బట్టలు పంపిస్తున్నారు. వీటిని స్వశక్తి సంఘాల ద్వారా కుట్టించనున్నారు. యూనిఫాం కలర్, నమూనా ఇప్పటికే సిద్ధం చేశారు. బాలురకు షర్టు, నెక్కర్, బాలికలకు గౌను రెండు జతలు చొప్పున ఇవ్వనున్నారు. రాష్ట్రంలో 149 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 35700 అంగన్వాడి కేంద్రాలు న్నాయి. కాగా వీటి ద్వారా పూర్వ ప్రాథమిక విద్యకు జవజీవాలు కల్పించాలని ప్రభుత్వం సంకల్పించింది. ▶▶2లో..

## రెండురోజుల్లో భారీ వర్షాలు

నగరంలో వలువోట్ల వాన

అప్రమత్తం అయిన జిహెచ్ఎంసి సిబ్బంది



## దేశాభివృద్ధి ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి

### పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం

- రిఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ ఆధారంగా ముందుకు
- మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత
- వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది
- నీట్, నెట్ పేపర్ లీకేజీపై కొనసాగుతున్న దర్యాప్తు
- ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

**న్యూఢిల్లీ,జూన్27(నినాదం):** దేశాభివృద్ధి ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆకాంక్షించారు..పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. రిఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ ఆధారంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పెట్టుబడులు, ఉపాధి కల్పనకు ప్రాధాన్య మిచ్చామని తెలిపారు. ▶▶2లో..



## రాహుల్ హామీ మేరకు రుణమాఫీ

▶▶2లో..

### ఫిరాయింపులకు ఆద్యుడే కెసిఆర్

- 61మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను చేర్చుకున్నారు
- పార్లమెంటులో బిజెపికి ఓటేయించిన ఘనులు
- ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది
- జీవన్ రెడ్డి అంశంతో రాజకీయంగా లబ్ది పొందాలని చూశారు
- మంత్రివర్గ విస్తరణపై ఎలాంటి నర్ణయం తీసుకోలేదు
- ఢిల్లీలో మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

▶▶2లో..



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిగా మంచి విజయాలు సాధించానని చెప్పారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుభవాన్ని కాంగ్రెస్ పార్టీ వినియోగించుకుంటుందని అన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ మాట్లాడారు. కాంగ్రెస్‌ను ఓడిరచేందుకు లోక్‌సభ ఎన్నికల్లో భాజపాను కేసీఆర్ గెలిపించారు. కంచుకోట గా చెప్పుకొనే మెదక్‌లో భారాస మూడో స్థానంలో నిలిచింది. సిరిసిల్ల, సిద్దిపేటలో భాజపాకు అన్ని ఓట్లు పడ్డాయంటే అర్థమేంటని ప్రశ్నించారు. ఇన్నాళ్లూ ఎమ్మెల్యేలను దగ్గరకు రానివ్వని కేసీఆర్ ఇప్పుడు ఫామ్‌హౌస్ తలుపులు తెరిచారు.



విచారణ కమిషన్ కేసీఆర్‌కు లేఖ రాయగానే విచారణ ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. రాష్టావ్రతరణ వేడుకల్లో విపక్ష నేత మాట్లాడే సంప్రదాయం ఉందా?గతంలో మాకు కనీసం ఆహ్వానం కూడా లేదని రేవంత్‌రెడ్డి అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ చేరికతో గందరగోళం నెలకొందని,ఇప్పుడు అంతా సర్దుకుందని.. పరిస్థితి చక్కబడిరదని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**న్యూఢిల్లీ,జూన్27(నినాదం):** పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతికత కేసీఆర్‌కు లేదని, దానికి పునాది వేసింది కేసీఆరే అని సీఎం రేవంత్ అన్నారు. గతంలో 61 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఆయన లాక్కున్నారు. ఆ విషయం ఆయనకు గుర్తులేదా? ఫిరాయింపులను ప్రోత్సహించినందుకు కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి.. ముక్కు నేలకు రాయాలి. మా ప్రభుత్వం వచ్చిన నెలరోజుల్లోనే కూలిపోతుందని కేటీఆర్,హరీశ్‌రావు అన్నారు. వారి మాటలకు అప్పట్లో భాజపా వంతపాడిరది. ప్రభుత్వాన్ని కూలగొడతామని భారాస, భాజపా రంకెలేశాయి. ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకోవడమే కేసీఆర్ భావదారిద్యమని అన్నారు. ఇప్పటికీ ఆయనకు కనువిప్పు కలగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో భారాస ఓటింగ్ 16శాతానికి తగ్గింది. రాష్ట్రావతరణ దినోత్సవాలకు కేసీఆర్‌ను ఆహ్వానించాం.

## విధుల నిర్లక్ష్యంపై కొరడా

- ఇద్దరు జిల్లా అధికారులను సస్పెండ్ చేసిన కలెక్టర్ శ్రీ హర్ష
- రెండు రోజుల్లో ముగ్గురిపై వేటు



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 27(నినాదం):** ▶▶2లో..

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కోయ శ్రీహర్ష అధికారుల పనితీరుపై దృష్టి సారించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని సంకేతాలిస్తూ 'వేటు' వేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా భూగర్భ జల శాఖ అధికారిగా రవి శంకర్, జిల్లా ఆడిట్ అధికారిగా ఎం. సురేష్ బాబు లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లో వివిధ ప్రభుత్వ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## కెసిఆర్ హయాంలో ఆర్థిక విధ్వంసం

▶▶2లో..

- రూ.42 వేల కోట్లు ఖర్చుతోమిషన్ భగీరథ దోపిడీ
- గ్రామాలకు నేటికీ అందని మంచినీరు
- రూ.130 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- భద్రాద్రి జిల్లాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భట్టి



**ఖమ్మం,జూన్27(నినాదం):** గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి ఆర్థిక విధ్వంసం చేశారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.130 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో భట్టి మాట్లాడారు.

## పిసిసి చీఫ్ కోసం కాంగ్రెస్ కసరత్తు

- ఎవిరిని నియమించినా కలిసి పనిచేస్తానని వెల్లడి
- రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చానన్న తృప్తి
- తన పదవీకాలం ముగిసిందన్న సిఎం రేవంత్ రెడ్డి
- సోనియాతో మధుయాష్కీ, మహేశ్ కుమార్ గౌడ్ల భేటీ
- పిసిసి కోసం పోటీ పడుతున్న పలువురు సినయర్ నేతలు

▶▶4లో..



## సింగరేణిని ప్రైవేటీకరించేందుకే బొగ్గు గనుల వేలం

- మోడీతో కుమ్మక్కయిన సిఎం రేవంత్ రెడ్డి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,జూన్27(నినాదం):** సింగరేణిని ప్రైవేటీకరించేందుకే తెలంగాణ బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం వేలం వేసిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో సింగరేణి ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతోపాటు బొగ్గు గని కార్మిక సంఘం నాయకులతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వంతో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కై.. బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ▶▶2లో..





## ప్రేమ పేరుతో బాలికపై రెండేళ్లుగా అత్యాచారం

నగ్నవీడియోలు తీసి కానిస్టేబుల్ బెదిరింపులు

చివరకు ఫిర్యాదుతో బండారం బట్టబయలు..అరెస్ట్

## కోడలిని కిరాతకంగా చంపిన అత్త

▶▶2లో..

### అత్తాపూర్‌లో దారుణ ఘటన

హైదరాబాద్: నగరంలో దారుణం జరిగింది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హసన్ నగర్ లో కోడలిని అతి కిరాతకంగా చంపింది ఓ అత్త. వివరాల్లోకి వెళ్తే అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హసన్ నగర్ లో అజ్మీరీ బేగమ్ ఫ్యామిలి నివాసం ఉంటుంది.

# అంగన్వాడీల్లో ఏకరూప దుస్తులు

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో తొలుత ఏకరూప దుస్తులు ఇవ్వాలని నిర్ణయించారు. తరువాత సొంత, అద్దె భవనాల్లోని చిన్నారులకు యూనిఫాం ఇవ్వనున్నట్లు అధికారులు వెల్లడించారు. అంగన్వాడీలను పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దనున్న క్రమంలో మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మూడు నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులకు నర్సరీ నుంచి యూకేజీ వరకు ఆంగ్లం మాధ్యమంలో బోధిస్తారు. ఆటపాటల ద్వారా చిన్నారుల్లో ఆసక్తిని కలిగించేలా పాఠ్యాంశాలను బోధించాలని నిర్ణయించారు. ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా అంగన్వాడీలను మార్చడం ద్వారా పిల్లల సంఖ్య పెరుగుతుందని భావిస్తున్నారు. తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గించాలన్నది ప్రభుత్వ సంకల్పం. పూర్వపు ప్రాథమిక విద్యను అభ్యసించిన పిల్లలు మునుముందు చదవబోయే తరగతుల్లో మరింత చురుకుగా ఉండేలా పాఠ్యాంశాలను రూపొందించారు. పిల్లలు మానసికంగా, శారీరకంగా, ఉల్లాసంగా, భాష, మేధో వికాసం, సృజనాత్మకత పెంపొందించేందుకు కొత్త పాఠ్యప్రణాళిక ఉపకరిస్తుందని భావిస్తున్నారు.

**పెద్దపల్లి జిల్లాలో..**

పెద్దపల్లి జిల్లాకు ముందుగా గ్రే కలర్ యూనిఫామ్ వస్త్రం చేరిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ గురువారం తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో 278 అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు యూనిఫామ్స్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వీటిలో 3547 మంది బాలురు, 3263 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. మహిళా స్వశక్తి సంఘాల ద్వారా అంగన్వాడి పిల్లలకు ఏకరూప దుస్తులు( యూనిఫామ్స్) కుట్టించనున్నట్లు అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తెలిపారు.

# విధుల నిర్లక్ష్యంపై కొరడా

**మొదటిపేజీ తరువాయి**

జిల్లా భూగర్భ జల అధికారి, జిల్లా ఆడిట్ అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరయినట్లు గుర్తించారు. బయోమెట్రిక్ అటెండెన్స్, సంబంధిత కార్యాలయాల హాజరు పట్టికలను పరిశీలిస్తే గత 10 రోజులుగా ఎటువంటి సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరవుతున్నట్లు వెల్లడయింది. విధుల నిర్వహణ పట్ల జిల్లా అధికారులు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం కారణంగా సదరు కార్యాలయాల్లో పని చేసే సిబ్బంది కూడా కార్యాలయాల వేళల్లో అందుబాటులో ఉండకుండా కలెక్టరేట్ ప్రాంగణంలో తిరగడాన్ని కలెక్టర్ గమనించారు. మరోవైపు గతంలో దిన పత్రికలలో ఈ శాఖలకు సంబంధించి వచ్చిన ప్రతికూల వార్తలు పరిశీలించి విధి నిర్వహణ మెరుగు పర్చుకోవాలని కలెక్టర్ పలుమార్లు హెచ్చరికలు జారీ చేసిన మార్పు రాలేదు. విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్న అధికారులను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేశారు. బుధవారం రామగుండం లో పర్యటించిన కలెక్టర్ ఆర్ అండ్ బి ఏఈ యం.డి జావిద్ పై తొలివేటు వేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రామగుండం ఏఈ జావిద్ ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విధులు సక్రమంగా నిర్వర్తించని అధికారులపై కొత్త కలెక్టర్ కోయ శ్రీహర్ష వరుసగా కొరడా ఝులిపించడం జిల్లా యంత్రాంగంలో కలకలం రేపింది.

# ప్రేమ పేరుతో బాలికపై రెండేళ్లుగా అత్యాచారం

**హైదరాబాద్:**

ప్రేమ పేరుతో బాలికపై అత్యాచారం చేసిన కానిస్టేబుల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ వెల్లడిరచారు. హైదరాబాద్ శివారులో నివసించే బాలికను కానిస్టేబుల్ ప్రదీప్ ప్రేమ పేరుతో లోబర్చుకొని అత్యాచారం చేశాడు. వీడియోలు తీసి బెదిరిస్తూ.. నాలుగేళ్లుగా బాలికపై అఘాయిత్యానికి పాల్పడుతున్నాడు. గతేడాది వేరే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తోన్న ప్రదీప్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని.. రిమాండ్‌కి తరలించారు. అయితే మైనర్ అమ్మాయిలను బెదిరించి వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా.. వారిని వాడుకుంటున్నట్లుగా బాధితులు వాపోయారు. ఫొటోలు మార్ఫింగ్ చేసి అమ్మాయిల ఫోన్లకు పంపిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లుగా గుర్తించారు. తనతో పడుకోకపోతే ఆ ఫోటోలను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తానంటూ కానిస్టేబుల్ పలువురిని బెదిరిస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చినట్లు పోలీసులు వెల్లడిరచారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ మైనర్ బాలికతో గత రెండు సంవత్సరాల నుండి ఎఫైర్ ఉందని.. అయితే, ఆమె గర్భం దాల్చకుండా కీచకుడు పసరు పోసినట్లుగా గుర్తించారు. పైగా బాలిక నగ్న వీడియోలు తీసి బాలిక ఫోన్‌కు కానిస్టేబుల్ పంపాడు. తాను పిలిచినపుడు తనతో గడపాలని బెదిరించడమే కాకుండా.. విడియోలు బయట పెడతానంటూ వేధించాడు. చేసేది ఏమి లేక ఆ బాలిక ఆ కానిస్టేబుల్‌కు లొంగి పోయింది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా నిందితుడు ప్రదీప్ పని చేస్తున్నాడు. 2020 బ్యాచ్ కు చెందిన ప్రదీప్.. రాజేంద్రనగర్, కొంపల్లి, కూకట్‌పల్లిలో పని చేశాడు. అతను పని చేసిన ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఇదే వ్యవహారం నడిపాడు. ప్రదీప్ వ్యవహారం బయటకు పొక్కడంతో పై అధికారులు సీరియస్ అయ్యారు. బుధవారం సైబరాబాద్ కమిషనర్ ను బాధితురాలి కుటుంబ సభ్యులు కలిసి ఈ విషయం చెప్పడంతో విషయం బయటికి వచ్చింది. తమను కూడా కానిస్టేబుల్ ప్రదీప్ బెదిరించినట్లుగా బాలిక కుటుంబ సభ్యులు తెలిపారు. షీ టీమ్ సహాయంతో రాజేంద్రనగర్ పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కోడలిని కిరాతకంగా చంపిన అత్త

**మొదటిపేజీ తరువాయి**

కుటుంబంలో ఏవో సమస్యలు తలెత్తడంతో అజ్మీరీ బేగమ్ కు, అత్తకు మధ్య వివాదం జరిగింది. దీంతో ఇద్దరు పరస్పరంగా దాడులు చేసుకున్నారు. ఒక్కసారిగా కోపంతో ఊగిపోయిన అత్త కోడులిని చున్నీతో గొంతు నులిమి చంపింది. ఇంతటితో ఆగిందా తనకేం సంబంధం లేదన్నట్టు పోలీస్ స్టేషన్ కు వెళ్లి తన కోడలికి తనకు మధ్య గొడవ జరిగిందని ..తన కోడలు ఉన్నట్టుండి ఉలుకూ పలుకూ లేకుండా పడిపోయిందని చెప్పింది. వివరాలు తీసుకున్న పోలీసులు క్లూ టీంతో స్పాట్ కు చేరుకన్నారు. విచారణ చేసి అత్తే చున్నీతో హత్య చేసిందని కనిపెట్టారు. అత్తను అదుపులోకి తీసుకున్న అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్న పో లీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# స్పీకర్‌తో విపక్ష నేత రాహుల్ భేటీ

## ఎమర్జెన్సీ ప్రస్తావనపై అభ్యంతరం- స్పీకర్‌కు లేఖ రాసిన కాంగ్రెస్ పార్టీ

**న్యూఢిల్లీ:** లోక్‌సభ స్పీకర్‌గా బుధవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎమర్జెన్సీ పై ఓం బిర్లా చదివిన తీర్మానం లోక్‌సభలో తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే లోక్‌సభ లో విపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం స్పీకర్ వద్ద ఈ వ్యవహారంపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. మరోవైపు.. సభాపతి నుంచి ఇలాంటి రాజకీయ ప్రస్తావన రావడం పార్లమెంటు చరిత్రలో ఎన్నడూ జరగలేదని కాంగ్రెస్ పేర్కొంది. విపక్ష నేతగా గుర్తింపు పొందిన అనంతరం రాహుల్ గాంధీ 'ఇండియా' కూటమి నేతలతో కలిసి తొలిసారి స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంటు పనితీరు గురించి చాలా అంశాలు చర్చకు వచ్చాయి. స్పీకర్ 'ఎమర్జెన్సీ ప్రస్తావన తీసుకురావడాన్ని రాహుల్ లేవనెత్తారు. ఇది రాజకీయపరమైన అంశమని, దీనిని నివారించి ఉండొచ్చని చెప్పారని కేసీ వేణుగోపాల్ తెలిపారు. మరోవైపు.. ఆయన కూడా స్పీకర్‌కు ఈ వ్యవహారంపై ఓ లేఖ రాశారు. పార్లమెంట్ విశ్వసనీయతపై ప్రభావం చూపుతోన్న ఓ తీవ్రమైన అంశం నేపథ్యంలో ఈ లేఖ రాస్తున్నాను. 50 ఏళ్ల క్రితం నాటి ఎమర్జెన్సీని మీరు ప్రస్తావించడం దిగ్భ్రాంతికరం. సభాపతి నుంచి ఇలాంటి రాజకీయ ప్రస్తావన రావడం పార్లమెంటు చరిత్రలో ఎన్నడూ చూడనిది. పార్లమెంటరీ సంప్రదాయాలను అపహాస్యం చేయడంపై కాంగ్రెస్ తరఫున ఆందోళన వ్యక్తం చేస్తున్నాను అని కేసీ వేణుగోపాల్ తన లేఖలో పేర్కొన్నారు. 1975జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో ఎమ్జ్గంªన్సీ విధించారు. పలువురు ప్రతిపక్ష నేతలను ప్రభుత్వం జైళ్లలో పెట్టింది. మీడియాపై ఆంక్షలు విధించింది. న్యాయ వ్యవస్థపైనా నియంత్రణలు అమలు చేసింది. ఎమ్జ్గంªన్సీ విధించి 49 ఏళ్లు పూర్తయి 50వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా ఈ సభ బాబాసాహెబ్ రాజ్యాంగాన్ని రక్షించడంతోపాటు దాని విలువలకు కట్టుబడి ఉందని హామీ ఇస్తున్నా' అని స్పీకర్ బుధవారం పేర్కొన్నారు.

# దేశాభివృద్ధి ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి

**మొదటిపేజీ తరువాయి**

18వ లోక్‌సభ తొలి సమావేశాల నాలుగోరోజు ఆమె పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి మాట్లాడారు. గత పదేళ్లలో కేంద్రప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు.. రానున్న ఐదేళ్లలో ప్రభుత్వ ప్రాధాన్యతలను ఆమె తన ప్రసంగంలో వివరించారు. మొదటగా ఆమె కొత్తగా గెలిచిన ఎంపీలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజల విశ్వాసం గెలిచి లోక్‌సభకు ఎన్నికయ్యారన్నారు. ప్రజల ఆకాంక్షలను ప్రతి సభ్యుడు నెరవేరుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రథమ కర్తవ్యంగా ఎంపీలు పనిచేయాలన్నారు. ప్రజల సుస్థిరతకు పట్టాం కట్టారని.. విశ్వమంతా దేశంలో జరిగిన ఎన్నికలను పరిశీలించిందన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకెళ్తోందన్నారు. అభివృద్ధిలో తమ ప్రభుత్వం పరుగులు పెడుతుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. మౌలిక వసతులు కల్పలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తోందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని.. రైతలు?, మహిళలు, యువత సాధికరత దిశగా ప్రభుత్వం పయనిస్తోందన్నారు. సిఎఎ ప్రకారం శరణార్థులకు ప్రభుత్వం పౌరసత్వం మంజూరు చేయడం ప్రారంభించిందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కించపరిచే ప్రతి ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ ఖండిరచాలన్నారు. దేశ ఖ్యాతిని దిగజార్చేలా ఎవరూ వ్యవహరించకూడదని అన్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం మరో కీలక నిర్ణయం తీసుకోబోతున్నామన్నారు. 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ ఆయుష్మాన్ భారత్ కింద ఉచిత ఆరోగ్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. గతంలో తీసుకొచ్చిన ఎన్నో సంస్కరణలతో దేశంలో ఎన్నో మార్పులు తీసుకురాగలిగామని చెప్పారు. జీఎస్టీ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో వాణిజ్యం, వ్యాపార కార్యకలాపాలు సులభతరమయ్యాయన్నారు. దేశ ప్రజలు సుస్థిరతకు పట్టం కట్టారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. ప్రజలు ప్రభుత్వ సుస్థిరత, నిజాయతీని నమ్మారని అన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు. పంటలకు మద్దతు ధరకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువచ్చామని.. ప్రజాక్షేమం కోసం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలకు ప్రోత్సాహం అందిస్తున్నామని.. రైతుల సంక్షేమం కోసం అతి పెద్ద నెట్‌వర్క్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో అడవుల విస్తరణ ఉంటుందన్నారు. ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఆయుష్మాన్ భారత్‌తో దేశ ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పిస్తున్నామని, చిన్నరైతులకు పీఎం సమ్మాన్ నిధి ఏర్పాటు చేసినట్లు రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని, పెట్టుబడులు, ఉపాధికల్పనకు అధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలను ప్రజలు విశ్వసించారని.. ఆర్గానిక్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరిగిందని రాష్ట్రపతి తెలిపారు. ప్రపంచ వ్యాప్త డిమాండ్ మేరకు భారత్ ఉత్పత్తులు అందిస్తోందన్నారు. ఆరోగ్య రంగంలో భారత్ అగ్రగామిగా ఉందని తెలిపారు. తమ దేశం వేగంగా పురోగతి సాధిస్తోందన్నారు. దేశంలో పేపర్ లీకేజీ ఘటనలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. నీట్, నెట్ పేపర్ లీకేజీపై ఆమె తన ప్రసంగంలో మాట్లాడుతూ.. దర్యాప్తు కొనసాగుతుందన్నారు. పేపర్ లీకేజీపై నిష్పక్షపాతంగా విచారణ జరుగుతోదంన్నారు. నిందితులపై చర్యలు తప్పవన్నారు. పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడం ప్రభుత్వ జవాబుదారీతనాన్ని తెలియజేస్తుందన్నారు. అలాగే దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఆరు దశాబ్దాల తర్వాత దేశంలో సంపూర్ణ మెజారిటీతో సుస్థిర ప్రభుత్వం ఏర్పడిరదన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజలు మూడోసారి విశ్వాసం చూపించారని తెలిపారు. ప్రతి భారతీయుడి ఆకాంక్షలను ఈ ప్రభుత్వం నెరవేర్చగలదని రాష్ట్రపతి తెలిపారు. 18వ లోక్‌సభ అమృత కాలం ప్రారంభ సంవత్సరాల్లో ఏర్ప



డిరదన్నారు. త్వరలోనే ఈ ప్రభుత్వం తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుందని తెలిపారు. ఈ బడ్జెట్ ప్రభుత్వ ఆర్థిక విధానాలను తెలియజేయడంతో పాటు అనేక కీలక నిర్ణయాలు బడ్జెట్‌లో ఉండే అవకాశాలున్నాయనే సంకేతాలను రాష్ట్రపతి తన ప్రసంగం ద్వారా ఇచ్చారు. దాదాపు 64 కోట్ల మంది ఓటర్లు తమ కర్తవ్యాన్ని ఉత్సాహంగా నిర్వర్తించారన్నారు. ఈసారి మహిళలు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు. కశ్మీర్ లోయలో రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదైందని తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగిస్తున్నంతసేపు ప్రధాని మోడీ సహా అధికార సభ్యులు బల్లలు చరిచారు.

# రాహుల్ ఇచ్చిన హామీ మేరకు రరుణమాఫీ



**మొదటిపేజీ తరువాయి**

అక్కడ మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ కొనుగోళ్లపై విచారణ కోరింది భారాస ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డే. కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఇంకా ఖరారు కాలేదని సీఎం తెలిపారు. విద్యాశాఖ తన పరిధిలోనే ఉందని, అన్ని పరీక్షలు సవ్యంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. శాఖలకు మంత్రులు లేరనడం సరికాదన్నారు. మంత్రులు నిరంతరం సమీక్షలు చేస్తున్నారని, జీవన్‌రెడ్డి వల్ల కాంగ్రెస్‌కు నష్టం జరగాలని.. గుంటనక్కలు ఎదురు చూస్తున్నాయని, ప్రత్యర్థుల ఆశలు నెరవేరలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీవన్‌రెడ్డి అలక అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని ప్రతిపక్షాలు చూశాయి. కాంగ్రెస్ పట్ల ఆయనకున్న నిబద్ధత వారికి అర్థం కాదు. సీనియర్ నేత అయిన ఆయన సేవలను పార్టీ వినియోగించుకుంటుంది. పీసీసీ అధ్యక్షుడి పదవీ కాలం మూడేళ్లు. కొత్త అధ్యక్షుడిని నియమించమని అధిష్ఠానానికి ఇదివరకే చెప్పాను. మంత్రివర్గ విస్తరణ గురించి ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. అన్ని శాఖలకు సమర్థమైన మంత్రులు ఉన్నారు. విద్యాశాఖ నా పరిధిలోనే ఉంది. ఇప్పటివరకు అన్ని పరీక్షలు సవ్యంగానే నిర్వహించా. నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. కేసీఆర్ ఒక్కరే ప్రమాణస్వీకారం చేసి మంత్రులను నియమించకపోయినా ఆనాడు మీడియా ప్రశ్నించలేదు. కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్టానికి రావాల్సిన నిధుల కోసం ప్రయత్నిస్తున్నాం. రాష్టాభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తాం. బడ్జెట్‌లో నిధుల కోసం కేంద్ర మంత్రులను కలుస్తున్నాం. త్వరలో ప్రధాని మోదీని, కేంద్ర హోంమంత్రిని కలుస్తాం. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాష్టాభివృద్ధే మా ధ్యేయం. తెలంగాణ ప్రజలకు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయబోతున్నాం. ఆనాడు సోనియా గాంధీ తెలంగాణ ఇస్తానని చెప్పి ఆ వాగ్దానాన్ని నెరవేర్చారు. రాష్ట్రంలో ఎలాంటి ఘటనలు జరగకుండా ఎన్నికలు పూర్తయ్యాయి. దానిపై విమర్శించడానికి భారాసకు అవకాశం లేకుండా పోయింది. శాంతిభద్రతలను కాపాడుకుంటూ ముందుకు వెళ్తున్నాం. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌తో ఎలాంటి సమస్యలు లేవు. ఏమైనా ఉంటే పరిష్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. ఫామ్ హౌస్‌లో పడుకోవడానికి తాను కేసీఆర్‌ని కాదని, క్యాలెండర్ డేట్ ప్రకారం నిర్దిష్టంగా ముందుకు వెళ్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యాశాఖ మీద అనేక రివ్యూలు చేశామని, ఏ ఒక్క శాఖ ఖాళీగా లేదని అన్ని శాఖలకు మంత్రులు ఉన్నారని, సమర్థవంతంగా పని చేస్తున్నారని చెప్పారు. కేంద్రంలో అన్ని శాఖల మంత్రులను కలుస్తున్నామని, బీజేపీ పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు కూడా కేంద్రాన్ని కలవలేదని రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్‌కు ఓట్లు వేయకపోతే ప్రజల తప్పు అన్నట్టు కెసిఆర్ మాట్లాడుతున్నారని, బీఆర్‌ఎస్ ఓట్లు బీజేపీకి వేయించారని ఆరోపించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కులగొట్టాలని చూస్తున్నారంటూ కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసుకొని కేంద్రం నుంచి రావాల్సిన అంశాలు...పక్క రాష్టంతో సంబంధాలు కొనసాగిస్తామని, రోజుకు 18 గంటలు పని చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యుత్‌పై కమిషన్ తాము ప్రతిపాదించలేదని.. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీలో డిమాండ్ చేశారని, దీంతో రిటైర్డ్ జడ్జితో విచారణకు ఆదేశించామన్నారు. వాళ్లు కమిషన్ అడిగారు.. మేము కమిషన్ వేశామని.. కేసీఆర్ తన వాదనను కమిషన్ ముందు వినిపించుకునే అవకాశం వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో జీవన్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు.

# సింగరేణిని ప్రైవేటీకరించేందుకే బొగ్గు గనుల వేలం

**మొదటిపేజీ తరువాయి**

అందుకే సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా నష్టాల్లోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆ తర్వాత సింగరేణి నష్టాల్లో ఉందంటూ పెట్టుబడుల ఉపసంహరణ కోసం రంగం సిద్ధం చేస్తున్నారని విమర్శించారు. అయితే కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై సింగరేణి గనులను అమ్మకానికి పెట్టిన విషయం.. ప్రతి సింగరేణి కార్మికుని అర్థమవుతోందన్నారు. ఇక తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన సకల జనుల సమ్మె కారణంగా సింగరేణి ప్రాధాన్యతను దేశం గుర్తించిందని చెప్పారు. ఈ సమ్మె జరిగిన సమయంలో.. దక్షిణాది రాష్టాలు అతలాకుతలమయ్యాయని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతమే మన పార్టీ విధానమని కేటీఆర్ పునరుద్ఘాటించారు. ఉద్యమ కాలంలోనే కాదు.. అనంతర ప్రభుత్వంలో ఉన్నప్పుడు సైతం తమది ఇదే విధానమన్నారు. అందుకే ప్రైవేటు కంపెనీల ఒత్తిడులను పక్కన పెట్టి... రైతు బీమాను ఎల్‌ఐసీ ఇచ్చామని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణ బాధ్యతలను సైతం బీహెచ్‌ఈఎల్‌కి అప్పగించామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ బొగ్గు గనులను వేలం వేయకుండా ఆపగలిగారన్నారు. కేంద్ర ప్రభుత్వం బలవంతంగా రెండు బొగ్గు గనులను ప్రైవేట్ సంస్థలకు కేటాయించినప్పటికీ.. తట్టెడు తెలంగాణ బొగ్గును ఎత్తకుండా విజయవంతంగా అడ్డుకున్నామని కేటీఆర్ వివరించారు. అయితే కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు.. ఆ పార్టీ నాయకత్వం కలిసికట్టుగా తెలంగాణ బొగ్గు గనులను వేలానికి పెట్టాయని మండిపడ్డారు. పార్లమెంట్‌లో తెలంగాణ గొంతుక లేదన్న ఓ విధమైన భ్రమతోనే కాంగ్రెస్, బీజేపీలు ఈ కుటిల ప్రయత్నాలకు తెర తీశాయన్నారు. సింగరేణి కోసం మొదటి నుంచి పోరాటం చేసి... ఆ సంస్థను బలోపేతం చేసిందే బీఆర్‌ఎస్ పార్టీ అని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. సింగరేణి కష్టాల్లో ఉంటే కార్మికులకు అండగా బీఆర్‌ఎస్ పార్టీ ఉంటుందన్న విషయాన్ని సైతం ఆ యా పార్టీల నేతలు మర్చిపోతున్నారన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సింగరేణిని కాపాడుకుంటామని ఆ ప్రాంత నేతలకు ఈ సందర్భంగా కేటీఆర్ స్పష్టమైన హామీ ఇచ్చారు.



# రెండురోజుల్లో భారీ వర్షాలు

హైదరాబాద్ : నగరంలోని పలు చోట్ల గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, నిజాంపేట్, ప్రగతి నగర్, బోరబండ, యూసుఫ్‌గూడ, జూబ్లీహిల్స్, మైత్రీవనం, అమీర్‌పేట, పంజాగుట్ట, రామంతాపూర్, ఉప్పల్, దిల్‌షుక్‌నగర్, ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ తదితర ప్రాంతాల్లో వర్షం పడిరది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనచోదకులు ఇబ్బంది పడ్డారు. వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. రాష్ట్రంలో రాగల వారంరోజులు పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలతో పాటు ఉపరితల గాలులు వీస్తాయని పేర్కొంది. గురువారం నుంచి శుక్రవారం వరకు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో బలమైన ఉపరితలగాలులు వీస్తాయని పేర్కొంది.

# కెసిఆర్ హయాంలో ఆర్థిక విధ్వంసం

**మొదటిపేజీ తరువాయి**

బీఆర్‌ఎస్ పాలనలో మిషన్ భగీరథ కోసం రూ.42 వేల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. అయినా ఇంటింటికి తాగు నీరు ఇవ్వలేదన్నారు. ప్రతి ఇంటికి పూర్తి స్థాయిలో నీళ్లు ఇచ్చామని చెప్పారని, రూ.125 కోట్లతో మళ్లీ పనులు ఎందుకు చేపడతామని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికీ చాలా గ్రామాలకు మంచి నీరు అందడం లేదన్నారు. గతంలో వెలుగులు నింపిన థర్మల్ ప్రాజెక్టులు మూతపడ్డాయని విమర్శించారు. థర్మల్ ప్రాజెక్టులు మొదలు పెడితే ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ప్రజలు కోరుతున్నట్లుగా పాల్వంచ, కొత్తగూడం మున్సిపాలిటీని కలుపుతామన్నారు. కొత్తగూడెంపి సింగరేణి స్థలాల్లో ఐటీ హబ్ ఏర్పాటు, ఐటీ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సీతారామా ప్రాజెక్టుకు 70 కోట్లు విడుదల చేయడంతో పనులు జరిగి ట్రయల్ రన్ సక్సెస్ అయిందన్నారు. రెండు గంటల్లో హైదరాబాద్ నుంచి విజయవాడకు చేరేలా రోడ్లను నిర్మిస్తున్నామని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్` విజయవాడ జాతీయ రహదారిని ఆరు లేన్ల రోడ్డుగా నిర్మిస్తున్నామన్నారు. కేంద్ర మంత్రి గడ్కరీతో మాట్లాడి రాష్టానికి పలు జాతీయ రహదారులు తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో రహదారులను జాతీయ రహదారులుగా మారుస్తామన్నారు. 5,6 నెలల్లో కొత్తగూడంలో ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని అన్నారు. తమపై చేసే విమర్శలను పట్టించుకోబోమని, అభివృద్ధిపై నే దృష్టి పెడతామని మంత్రి వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్రంలోని రైతులకు దాదాపు 30 వేల కోట్లతో రెండు లక్షల రుణమాఫీ చేయబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అభివృద్ధిలో అన్నికులాలకు, మతాలకు సమాన ప్రాతినిథ్యం ఇస్తున్నామన్నారు. సీతరామా ప్రాజెక్టుతో ఖమ్మ,



నల్గగొండకు గోదావరి సాగు నీరు అందుతుందన్నారు. ఈ ప్రాజెక్టు పేరుతో 9వేల కోట్లను గత ప్రభుత్వం దోచుకుందని ఆరోపించారు. తమది రైతుల ప్రభుత్వం అని చెప్పారు. ప్రజలు కన్న కలలను ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఢల్లీ వెళితే రాష్టానికి జాతీయ రాహదారి వచ్చినట్టేనని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. కేంద్ర మంత్రి గడ్కరీని కలిసిన ప్రతిసారి రాష్టానికి కొత్త రోడ్ శాంక్షన్ చేసి తీసుకొస్తారని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ సక్సెస్‌తో గోదావరి జలాలను ఈ వానాకాలంలోనే సాగు కోసం అందిస్తామన్నారు. గత ప్రభుత్వం సీతారామా ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు. 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. ఇదిలావుంటే గత ప్రభుత్వంలో పద్మశ్రీ రామచంద్రయ్యను సన్మానించి అండగా ఉంటామని చెప్పారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ, పేదల ప్రభుత్వం వచ్చిన సందర్భంలో దురదృష్ట వశాత్తూ అనారోగ్య రీత్యా పద్మశ్రీ అందరికీ దూరమయ్యారు.. గత ప్రభుత్వం పద్మశ్రీ రామచంద్రయ్యకు ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమైందని వ్యాఖ్యానించారు. పద్మశ్రీ పట్ల గత ప్రభుత్వం మాటలకి పరిమితమైందే తప్ప చేతులతో ఆ కుటుంబాన్ని ఆదుకోలేకపోవటం బాధాకరం అని ఆయన పేర్కొన్నారు. పద్మశ్రీ రామచంద్రయ్యకు ఇంటి స్థలం, కోటి రూపాయల నగదు ప్రకటించిన గత ప్రభుత్వం ఆదుకోలేదు అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.

# సారు..కారు నడిపారు

## టెస్ట్ డ్రైవ్‌లో పాస్ అయిన కెసిఆర్



**హైదరాబాద్ :** తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొత్త అవతారంలో కనిపించారు. డ్రైవర్‌గా మారి ఓమ్నీ వ్యాన్‌ను స్వయంగా నడిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. డాక్టర్ల సలహా మేరకు ఆయన కారును నడిపి చూశారు. బాత్‌రూమ్‌లో జారిపడ్డ ఘటనలో కేసీఆర్‌కు తుంటి ఎముక ఫ్రాక్చర్ అయిన విషయం తెలిసిందే. ఆ గాయం నుంచి ఆయన క్రమంగా కోలుకుంటున్నారు. యశోద ఆసుపత్రిలో చికిత్స పొందిన కేసీఆర్.. తొలుత వాకర్ సహ కారంతో అడుగులు వేయడం మొదలుపెట్టారు. ఇప్పుడు ఆ ఫ్రాక్చర్ దాదాపు నయం కావడంతో స్వయంగా కారు నడిపి చూడాలంటూ వైద్యులు ఆయనకు సూచించారు. డాక్టర్ల సలహా మేరకు కేసీఆర్ ఇలా ఓమ్నీ వ్యాన్ నడిపారు. దీంతో కేసీఆర్ సాధారణ స్థితికి చేరుకుంటున్నారంటూ బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సారు మళ్లీ కారు నడపడం మొదలుపెట్టా రంటూ సోషల్ మీడియా వేదికగా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా తుంటి ఎముక ఫ్రాక్చర్ పూర్తిగా నయం కాకముందే కేసీఆర్ లోక్‌సభ ఎన్నికల క్షేత్రంలో ప్రచారం నిర్వహించారు. అసలే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీని గట్టెక్కించేందుకు ఆయన నడుంబిగించారు. విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బస్సు యాత్రలు కూడా చేపట్టారు. అయినప్పటికీ లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి ఆశాజనక ఫలితాలు రాలేదు. ఇక జనాలతో మమేకం అయ్యేందుకు కేసీఆర్ కొన్ని కార్యక్రమాలను నిర్వహించారు.

## శాం పిట్రోడాకు కాంగ్రెస్ కీలక బాధ్యతలు

- భారతీయులను అవమానించిన వ్యక్త పిట్రోడా - ఇలా జరుగుతుందని మోడీ ఆనాడే చెప్పారు

**- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ఎద్దేవా**



**న్యూఢిల్లీ:** వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే కాంగ్రెస్ నేత శాం పిట్రోడాకు పార్టీలో మళ్లీ కీలక బాధ్యతలు అప్పగించడం చర్చనీయాంశం అయింది. దీనిపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ, కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఇలా జరుగుతుందని ప్రధాని మోడీ ఆనాడే చెప్పారని గుర్తు చేశారు. 'రూపు రేఖలను ఉద్దేశిస్తూ భారతీయులను అవమాన పర్చిన రాహుల్ గాంధీ సలహాదారును (పిట్రోడా) మళ్లీ కీలక బాధ్యతల్లోకి తీసుకు న్నారు. ఇది మమ్మల్ని ఆశ్చర్యపర్చలేదు. ఎందుకంటే ప్రధాని మోడీ దీన్ని ముందుగానే ఊహించారు. 'అని రిజిజు రాసుకొచ్చారు. దీంతోపాటు ఓ ఇంటర్వ్యూలో మోడీ మాట్లాడుతున్న వీడియోను జత చేశారు. అటు బీజేపీ కూడా ఈ వీడియోను పోస్ట్ చేసింది. 'కొన్నిసార్లు ఆ పార్టీ (కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ) పక్కా ఎ÷-లాన్‌తో ఉంటుంది. వారి నేతలు సొంతంగా అలాంటి వ్యాఖ్యలు చేస్తారని నేను అనుకోను. ముందు వారితో అలా మాట్లాడిస్తారు. ఆ తర్వాత పార్టీ వారిని దూరం పెడుతుంది. కొన్నాళ్లకు మళ్లీ వారిని ప్రధాన కార్యకలాపాల్లోకి తీసుకొస్తారు. అమెరికా లోని వారి గురువు (పిట్రోడా ) విషయం లోనూ ఇలాగే జరగనుంది. ఇప్పుడు ఆయన రాజీనామా చేశారు. కొన్ని రోజుల తరువాత మళ్లీ బాధ్యతలు అప్పగిస్తారు చూడండి..! కొత్త అంశాలను తెరపైకి తెచ్చి ప్రజలను గందర గోళానికి గురిచేసేందుకు , ప్రత్యర్థులను తప్పు దోవ పట్టించేందుకు ఆ పార్టీ చేస్తున్న కుట్రలివి' అని మోడీ ఆ వీడియోలో అన్నారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల సమయంలో పిట్రోడా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. తొలుత వారసత్వ పన్ను విధానం గురించి మాట్లాడిన ఆయన, ఆ తర్వాత భారతీయుల రూపురేఖలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ' మనది వైవిధ్యమైన దేశం. తూర్పున ఉన్న ప్రజలు చైనీయుల్లా, పశ్చిమవాసులు అరబ్బుల మాదిరిగా కనిపిస్తారు. ఇక ఉత్తరాది వాళ్లు శ్వేత జాతీయులుగా, దక్షిణాదివాళ్లు ఆఫ్రికన్ల మాదిరిగా ఉంటారు' అంటూ ఆయన చేసిన పోలికపై బీజేపీ తీవ్రస్థాయిలో మండి పడింది. ఈ క్రమం లోనే పిట్రోడా తన పదవికి రాజీనామా చేయగా, ఇప్పుడు మళ్లీ ఆయననే ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఛైర్మన్‌గా నియమించడం గమనార్హం.

## బార్లు, రెస్టారెంట్ల మహా సర్కార్ కొరడా

అక్రమంగా వెలిసిన వాటిపై బుల్‌డోజర్లు - నిర్దాక్షిణ్యంగా కూల్చివేతలకు సిఎం షిండే ఆదేశాలు



**ముంబై:** మహారాష్ట్ర ప్రభుత్వం అక్రమ పబ్బులు, బార్లు, రెస్టారెంట్లపై కీలక నిర్ణయం తీసు కుంది. థానే, మీరా భైందర్ పట్టణాల్లో అనుమతి లేకుండా నిర్వహించే పబ్బులు, బార్లను బుల్డోజర్లతో కూల్చి వేయాలని మహారాష్ట్ర సీఎం షిండే మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ కమిష నర్లను ఆదేశించారు. డ్రగ్స్ రవాణాపై ఉక్కు పాదం మోపుతామన్నారు. మహారాష్ట్రలో ప్రతి నగరం, పట్టణం డ్రగ్స్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. పూణెలి ఫెర్గూసన్ కాలేజ్ రోడ్‌లోని లిక్విడ్ లీజర్ లాంజ్ నుండి వైరల్ అయిన వీడియో లో... కొంతమంది యువకులు డ్రగ్స్ తీసుకు న్నట్లుగా గుర్తించారు. ఆ యువకులు మాదక ద్రవ్యాలను రవాణా చేస్తున్నారని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటన జరిగిన 48 గంటలు తరువాత పూణెలో అక్రమంగా నిర్వహించే పబ్లు,బార్లను ధ్వంసం చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణం తీసుకుంది. దీంతో నియమాలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను కూల్చివేత కార్యక్రమం చేపట్టారు. పుణెలిలోని అక్రమ పబ్బులు, బార్స్, రెస్టారెంట్లపై పుణెలి మున్సిపల్ కార్పొరేషన్ (పీఎంసీ) కొరడా ఝుళిపించింది. ఇప్పటివరకు 33 అక్రమ పబ్బులను బుల్డోజర్లతో కూల్చివేసింది. వీటిలో పేరున్న పబ్బులు కూడా ఉన్నాయి. ముంబయి లోని ముఖ్యమంత్రి కార్యాలయం పూణెలిను డ్రగ్స్ రహిత నగరంగా మార్చడానికి డ్రగ్స్ పెడ్లర్లపై నిర్ణయాత్మకంగా వ్యవహరించాలని పోలీసులకు సీఎం షిండే ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్రలో అతిపెద్ద నగరంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టే దిశగా ఓ వీడియో వైరల్ వీడియోపై పోలీసుల దర్యాప్తు ఈవెంట్ ఆర్గనైజర్‌తో సహా ఎనిమిది మంది వ్యక్తులను అరెస్టు చేశారు. నిబంధలను విరుద్ధంగా.. అక్రమంగా నిల్వ చేసిన డ్రగ్స్, మద్యం స్టాక్‌ను స్వాధీనం చేసుకుని .. ఎల్ 3 నుండి ఆరుగురు వెయిటర్లను ఎక్సైజ్ శాఖ అదుపులోకి తీసుకుంది. మహారాష్ట్ర ముంబైలో ఇంటర్నేషనల్ స్టాండర్డ్ సెంట్రల్ పార్క్‌ను ఏర్పాటు చేయనుంది. ఇదిలా ఉండగా, విద్యా, ఐటీ హబ్‌లకు పేరుగాంచిన పూణెలిలో తమ పార్టీ పబ్ కల్చర్‌ను అనుమతించబోదని బీజేపీ పూణెలి యూనిట్ అధ్యక్షుడు ధీరజ్ ఘాటే ప్రకటించారు. పబ్ కల్చర్‌కు వ్యతిరేకంగా పోలీసులు, పూణెలి మున్సిపల్ కార్పొరేషన్, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ గట్టి చర్యలు తీసుకోవాలని ఘాట్ పిలుపునిచ్చారు. రాజకీయ ప్రతిచర్యలు పూణెలిలోని కస్బా నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే రవీంద్ర ధంగేకర్ నగరంలో గణనీయమైన స్థాయిలో డ్రగ్స్ లభ్యమయ్యాయని ఆరోపించారు. పోలీసుల సహకారంతో ఈ వ్యాపారం కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ ఆరోపణలు పూణెలిలో మాదకద్రవ్యాల సంబంధిత సమస్యలపై పోరాడతా మనన్నారు. పూణెలిలోని నైట్ లైఫ్ సీన్‌లో డ్రగ్స్ వినియోగం పెరుగుతుంది. ఈ క్రమంలో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు నిర్వహించే సంస్థలపై.. ఆ సంస్థల నిర్వాహకులను కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల నీడన పడకుండా విద్య, ఐటీ పరిశ్రమలకు పుణె కేంద్రంగా ఉండేలా కృషి చేస్తామని సీఎం షిండే అన్నారు.

### వినుకొండ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం : భార్యాభర్తలు దుర్మరణం

**వినుకొండ:** పల్నాడు జిల్లా వినుకొండ సమీపంలోని కొత్తపాలెం వద్ద ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. అనంతపురం-గుంటూరు జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున ఇన్నోవా కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గుంటూరు జిల్లా లక్ష్మీపురానికి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం విశ్రాంత ఉద్యోగి సోమసి బాలగంగాధర్ శర్మ(78), ఆయన సతీమణి యశోద(67), డ్రైవర్ మృతి చెందారు. బాలగంగాధర్ శర్మ కుమారుడు హెచ్ఎస్‌వై శర్మ, ఆయన భార్య నాగసంధ్య, వీరి పిల్లలు కార్తిక్, అనుపమ తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో శర్మ, అనుపమ పరిస్థితి విషమంగా ఉందని పట్టణ సీఐ సాంబశివరావు తెలిపారు. కర్ణాటకలోని బళ్లారి నుంచి గుంటూరుకు వెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు పేర్కొన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కోడలిని కిరాతకంగా చంపిన అత్త

### అత్తాపూర్‌లో దారుణ ఘటన




**హైదరాబాద్:**నగరంలో దారుణం జరిగింది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హసన్ నగర్‌లో కోడలిని అతి కిరాతకంగా చంపింది ఓ అత్త. వివరాల్లోకి వెళ్తే అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హసన్ నగర్‌లో అజ్మీరీ బేగమ్ ఫ్యామిలి నివాసం ఉంటుంది. కుటుంబంలో ఏవో సమస్యలు తలెత్తడంతో అజ్మీరీ బేగమ్ కు, అత్తకు మధ్య వివాదం జరిగింది. దీంతో ఇద్దరు పరస్పరంగా దాడులు చేసుకున్నారు. ఒక్కసారిగా కోపంతో ఊగిపోయిన అత్త కోడలిని చున్నీతో గొంతు నులిమి చంపింది. ఇంతటితో ఆగిందా తనకేం సంబంధం లేదన్నట్టు పోలీస్ స్టేషన్ కు వెళ్లి తన కోడలికి తనకు మధ్య గొడవ జరిగిందని ..తన కోడలు ఉన్నట్టుండి ఉలుకూ పలుకూ లేకుండా పడిపోయిందని చెప్పింది. వివరాలు తీసుకున్న పోలీసులు క్లూ టీంతో స్పాట్‌కు చేరుకన్నారు. విచారణ చేసి అత్తే చున్నీ తో హత్య చేసిందని కనిపెట్టారు. అత్తను అదుపులోకి తీసుకున్న అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్న పో లీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD**

O.S.No. 2719 of 2024

**Between:**
Vaibhav Mendiratta ...Plaintiff
AND
Smt. Gulshan Mendiratha & Ors ...Defendants

To
All Concerned

Please take notice that the Plaintiff herein has filed a suit for declaration of legal heirs of Late. Sri. Kewal Krishan Mendiratta against Defendants praying to be declared as legal heirs of Late. Sri. Kewal Krishan Mendiratta and the same is posted for your appearance. You are hereby directed to appear in person or through your counsel on 22.07.2024 at 10.30 A.M before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court, Hyderabad failing which the case will be decided in your absence.

Barkha Bhalla
Advocate
Flat No.402, Dream Apartment, Behind TV9 Office, Road No.3, Banjara Hills, Hyderabad-500034.
Cell:7674933832.

### బీహార్‌లో కూలిన మరో వంతెన

వారంలో నాలుగో ఘటన ఇది

**పట్నా:**బిహార్‌లో మరో వంతెన కూలి పోయింది. కిషన్ గంజ్ జిల్లాలో బన్ను బరి శ్రవణ్ చౌక్ వద్ద మరియా నది ఉపనదిపై నిర్మించిన వంతెన గురువారం కూలి పోయింది. దీంతో బిహార్‌లో వారం రోజుల్లో నాలుగు వంతెనలు కూలిపోయినట్లు అయింది. భారీ వర్షం తాకిడికి ఈ వంతెన కూలిపోయిందని స్థానికులు పేర్కొన్నారు. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని తెలిపారు. 3 ఏళ్ల క్రితం అంటే గ్రామీణ పనుల విభాగం రూ. 25 లక్షల వ్యయంతో ఈ 70 మీటర్లు పొడవైన వంతెనను నిర్మించారని వారు తెలిపారు. ఇక ఈ నిర్మాణం పూర్తయి.. ప్రారంభించిన 6 సంవత్సరాలకే వంతెన దెబ్బతిందని వారు వివరించారు.

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 క్రింద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలతో వ్యవహరిస్తున్న కంపెనీగా విలీనమై మరియు నమోదైన ఒక కార్పొరేట్ సంస్థ, నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారి దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **26.06.2024**న లాంఛనప్రాయముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1) శ్రీ రాఘవ మెడికల్ అండ్ జనరల్ స్టోర్, ప్రొప్రైటర్: టి. నర్సింహులు@ అలియాస్ తలారి నర్సింహులు,** షాపు చిరునామా: 2-2-276, తిరుమల లాడ్జ్, ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా తాండూర్, వికారాబాద్-501141, చిరునామా-2: ఇ.నెం. 2-2-263/ఎ, శాంతినగర్, తాండూర్, వికారాబాద్ (జిల్లా)-501141. **2) టి. నర్సింహులు@ అలియాస్ తలారి నర్సింహులు, తండ్రి: తలారి రాములు,** వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇం.నెం. -2-263/ఎ, శాంతినగర్, తాండూర్, వికారాబాద్ (జిల్లా)-501141, బి/ఓ. ప్రొప్రైటర్ "శ్రీ రాఘవ మెడికల్ అండ్ జనరల్ స్టోర్", డోర్ నెం. 2-2-276, తిరుమల లాడ్జ్, ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా తాండూర్. **3) తలారి సరిత, భర్త: తలారి నర్సింహులు,** వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. -2-263/ఎ, శాంతినగర్, తాండూర్, వికారాబాద్(జిల్లా)-501141. **4) కె అర్చన, తండ్రి: కె. బాషప్ప,** వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 15-76, బ్లాక్ 16 నుండి 17, పరిగి (పి), వికారాబాద్(జిల్లా)-501501. ఒ/ఓ. వికారాబాద్‌లో ఆర్‌టిసి కండక్టర్‌గా పనిచేస్తున్నారు. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రూ. **94,88,017/-** (రూపాయలు తొంభై నాలుగు లక్షల ఎనభై ఎనిమిది వేల పదిహేడు మాత్రమే) |

**NARAPTF1905290019-స్థిరాస్తి వివరణ: ఆస్తి హోల్డర్ పేరు: టి. నర్సింహులు@అలియాస్ తలారి నర్సింహులు, తనఖాపెట్టబడిన తేది: 01.06.2019, తనఖాపెట్టిన డాక్యుమెంట్ నెం. 4933/2019,** (తాండూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది). వికారాబాద్ జిల్లా, తాండూర్ మున్సిపాలిటీ, కొడంగల్ రోడ్, తాండూర్, వార్డు నెం. 2 వద్ద సర్వే నెంలు. 148/3/1, 148/3/2 మరియు 148/3/3లోని భూమి నందు 626.55 చ॥గ॥ల నుండి భాగంగా 310.55 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 14 భాగము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** 60' వెడల్పు రోడ్డు, **పడమర వైపు:** ప్లాట్ నెం. 13, **ఉత్తరం వైపు:** ప్లాట్ నెం. 14లో మిగిలిన భాగము, **దక్షిణంవైపు :** 25' వెడల్పు రోడ్డు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఇతర వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: తాండూర్
తేది: 26.06.2024
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# పుస్తకాల పేరిట అడ్డగోలు దోపిడీ..?

- ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల దందా
- ఒక్కో విద్యార్థి నుంచి వేలల్లో వసూలు
- గగ్గోలు పెడుతున్న యాజమాన్యాలు
- ఆందోళన బాట పట్టిన విద్యార్థి సంఘాలు











**కోదాడ,జూన్ 27 (నినాదం న్యూస్):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్యతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువు కోసం ఎంతైనా వెచ్చించి నాణ్యమైన విద్యను అందించేందుకు పోటీ పడుతున్నారు. ఈ పోటీనే ప్రైవేటు పాఠశాలల పాలిట కల్పతరవుగా మారుతోంది. ఓ వైపు ఫీజులు మోత మోగిస్తుండగా మరో వైపు పుస్తకాల కొనుగోలు పేరుతో అదనపు భారం మోపుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో రూ.500 నుంచి రూ.1000 ఉండే పుస్తకాలకు రూ. 5000 వసూలు చేస్తున్నారు. పుస్తకాల పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పాఠశాలల యాజమాన్యాలు వేలకు వేలు దోపిడీ చేస్తున్నారు. దీంతో విద్యార్థుల తల్లి దండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పుస్తకాల ధరలపై విద్యార్థుల తల్లిదండ్రుల ప్రశ్నించినా మా రేటింతే ఇకపై మీ ఇష్టం అని చెబుతున్నారని వారు వాపోతున్నారు.

**వసతులు పూర్తిగా నిల్... పైసలు మాత్రం భారీగా గుంజుడు...** సూర్యాపేట జిల్లాలో 248 ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలున్నాయి. వీటిలో పూర్తిస్థాయి వసతులున్న పాఠశాలలను వేళ్లమీదే లెక్కపెట్టవచ్చు. మౌలిక వసతుల లేమి, విద్యార్థులకు సరిపడా ఆటస్థలాల కొరత, తరగతి గదుల కొరత ఉంది.. అయినప్పటికీ, అధికారులు మాత్రం ఆ వైపు కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదు. ఇలా అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరి వసూలు చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు పుస్తకాల దోపిడీ అదనంగా ఉంటోంది. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో కూడా ప్రభుత్వ పాఠ్యపుస్తకాలలోని పాఠ్యాంశాలనేబోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్యను బట్టి స్థానిక మండల విద్యాధికారుల, జిల్లా విద్యాధికారుల కార్యాల యం ద్వారా వీరు పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఇక నోటు పుస్త కాలు విద్యార్థుల అవసరాన్ని బట్టీ తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ పాఠ్యపుస్తకాలకు, నోటు పుస్తకాలకు గంపగుత్తగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల విద్యార్థు ల తల్లిదండ్రులను నగదు వసూ లు చేస్తున్నాయి. పుస్త కాల కొనుగోలు ధరల కంటే రెట్టింపు ధరలను వసూలు చేయడం గమనార్హం. ప్రైవేటు పాఠశాలలు ఇష్టాను సారంగా పుస్తకాల ధరల మోత మోగిస్తున్నాయి. చిన్న తరగతులకే రూ.3 వేలు వసూలు చేస్తుండగా, పెద్ద తరగతులకు రూ.8 నుంచి 10000వేలు వరకు వసూలు చేస్తున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కోదాడలో పుస్తకాల పేరిట నిలువు దోపిడీ...** అనంతగిరి మండలానికి చెందిన ఓ రైతు తన కుమారుడిని పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదివిస్తున్నారు. ఏడో తరగతి చదువుతున్న ఆ విద్యార్థికి పుస్తకాల పేరిట రూ.10 వేలు వసూలు చేశారు. బయట మార్కెట్లో ఆ పుస్తకాలకు రూ.3 వేలకు మించి కావని సదరు విద్యార్థి తండ్రి వాపోయాడు. పుస్తకాలకు సంబంధించిన బిల్లును కూడా పాఠశాల యాజమాన్యం ఇవ్వడం కొసమెరుపు. ఇదే పాఠశాలలో 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు ఐఐటీ పేరు మీద రూ.20 వేల వరకు కేవలం పుస్తకాల మీదే వసూలు చేస్తున్నారంటే దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.కోదాడ పట్టణంలో ఎల్కేజీ చదువుతున్న ఓ విద్యార్థికి రూ.2,500 పుస్తకాల పేరిట డబ్బులు వసూలు చేయడం గమనార్హం. పుస్తకాలకు ఇంత ధర ఏంటనీ సదరు విద్యార్థి తండ్రి పాఠశాల నిర్వాహకులను ప్రశ్నించగా వేరే పాఠశాలలో రూ. 5 వేల వరకు వసూలు చేస్తున్నారని, వారితో పోల్చుకుంటే తక్కువేనని బదులిచ్చారు.

**ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాలు..** అత్యధిక ఫీజుల దోపిడీతో పాటు ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు యూనిఫామ్ విక్రయిస్తూ ప్రజలను అడ్డంగా దోచుకుంటున్న కోదాడ ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకుల కోరుతున్నారు. ఈ క్రమంలో గురువారం పట్టణంలోని న్యూ విజన్ ది నెక్స్ట్ జనరేషన్ స్కూలు అనుమతులు లేకుండా బుక్స్ యూనిఫామ్ అమ్ముతున్నారని టీఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఆదేశాల మేరకు టి ఎస్ ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా ఇన్చార్జి మురళీకృష్ణ అధ్యక్షతన పాఠశాల ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఎట్టకేలకు విషయం తెలుసుకున్న ఎంఈఓ షలీమ్ షరీఫ్ పాఠశాలకు చేరుకొని బుక్స్, యూనిఫామ్ ను అమ్ముతున్న రూమ్ ను సీజ్ చేశారు. ఇలా ఒక్క పాఠశాల కాదు కోదాడ పట్టణంలోని ప్రతి ప్రైవేట్ పాఠశాల పరిస్థితి ఇదేనని, అన్ని పాఠశాలలపై అధికారులు తనిఖీలు చేపట్టాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు విద్యార్థి సంఘం నాయకులు కోరుతున్నారు.

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
SBI
అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (20945)
ఇం.నెం. 1-8-563/1, 1వ అంతస్తు, సంధ్యా థియేటర్ ఎదురుగా, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్-500020, ఫోన్: 040-23461610, ఇ-మెయిల్: sbi.20945@sbi.co.in

**సంక్షిప్త డిమాండ్ నోటీసు**

ఈ నోటీసు ద్వారా క్రింద తెలిపిన **రుణగ్రహీత & హామీదారు: శ్రీమతి జొన్నాడ శ్రావణి,** ఫ్లాట్ నెం. 302, ప్లాట్ నెం. 61, 62, తులిప్ కాజిల్ అపార్ట్‌మెంట్, పిల్లర్ నెం. 179, ఉప్పరపల్లి గ్రా॥, రాజేంద్రనగర్, హైదరాబాద్-500048 మరియు 16-6-438/ఎ/36, 1వ అంతస్తు, సత్యనారాయణ నగర్ కాలనీ, క్యాజిల్ గార్డెన్ దగ్గర, హైదరాబాద్-500028 మరియు ఇం.నెం. 1-64/4, నక్కలపల్లి, కేతిరెడ్డిపల్లి, మొయినాబాద్, హైదరాబాద్-501504, ఖాతా నెంలు. టర్మ్ రుణము-39002120806 మరియు జిఇసిఎల్-40771157252 నుండి మీరు బ్యాంక్ ద్వారా పొందిన రుణ సదుపాయముల యొక్క అసలు మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఎస్ఎంఇ దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ (16443) నుండి సదరు రుణములు నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడింది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద మీరు చివరిగా తెలిపిన చిరునామాలకు నోటీసులు పంపబడినవి. అయితే అవి బట్వాడకాకుండా తిరిగి వచ్చినవి కావున ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు | వాహనముల యొక్క వివరణ | నోటీసు తేది | ఎన్‌పిఎ తేది | రావలసిన బకాయి మొత్తం (నోటీసు తేది నాటికి) |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీమతి జొన్నాడ శ్రావణి | తాకట్టు పెట్టబడిన బస్సులు: (1) రిజిస్ట్రేషన్ నెం. TS07UJ4068, చాసిస్ నెం. MC2R3NRT0KL065988, ఇంజన్ నెం. E624CDKL307850, (2) రిజిస్ట్రేషన్ నెం. TS07UJ3438, చాసిస్ నెం. MC2R3NRT0KL065899, ఇంజన్ నెం. E624CDKL307614, (3) రిజిస్ట్రేషన్ నెం. TS07UJ3408, చాసిస్ నెం. MC2R3NRT0KL065898, ఇంజన్ నెం. E624CDKL307634. | 01.01.2024 | 30.12.2023 | 03.12.2023 నాటికి రూ. 56,35,928.32 (రూపాయలు యాభై ఆరు లక్షల ముప్పై ఐదు వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది మరియు పైసలు ముప్పై రెండు మాత్రమే) |

ప్రత్యామ్నాయముగా నోటీసు అందజేయుటకు చర్యలు తీసుకోబడినవి. కావున పైన తెలిపిన రుణగ్రహీతలను ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తమును చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద తదుపరి చర్యలు చేపట్టబడును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీత/లు & హామీదారు/లను కోరడమైనది.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 27.06.2024, సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SMFG IndiaCredit
**SMFG INDIA CREDIT COMPANY LIMITED**
**(formerly Fullerton India Credit Company Limited)**
కార్పొరేట్ కార్యాలయం: 10వ అంతస్తు, ఆఫీస్ నెం. 101, 102 & 103, 2 నార్త్ అవెన్యూ, మేకర్ మాక్సిటీ, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి- 400051.
**స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్-8(1) క్రింద)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్),** రిజిస్టర్డ్ కార్యాలయము: మేఫ్ టవర్స్, 3వ అంతస్తు, పాత నెం. 307, కొత్త నెం. 165, పూనమల్లె హై రోడ్, మధురవోయల్, చెన్నై, తమిళనాడు-600095 మరియు కార్పొరేట్ ఆఫీస్: 2వ నార్త్ అవెన్యూ, మేకర్ మాక్సిటీ, 10వ అంతస్తు, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఈస్ట్), ముంబయి-400051 యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని రుణగ్రహీతలను కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద తనకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనము చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

| 1. | రుణగ్రహీత(లు)/తనఖాదారులు/హామీదారు(లు) పేరు & రుణ ఖాతా నం. | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| | 1. అక్యురేట్ ఇంటీరియర్స్, 2. ఒబ్బు సురేష్, 3. ఒబ్బు సుధారాణి రుణ ఖాతా నెంలు. 17332091067010 7 & 17332091075616 8 | 16.04.2024 రూ. 24,37,971.84 (రూపాయలు ఇరవై నాలుగు లక్షల ముప్పై ఏడు వేల తొమ్మిది వందల డెబ్బై ఒక్కటి మరియు పైసలు ఎనభై నాలుగు మాత్రమే) | 25 జూన్, 2024 |

స్థిరాస్తి/తనఖా ఆస్తుల వివరణ

యజమాని పేరు-ఒబ్బు సురేష్
ఆస్తి-1: తెలంగాణ రాష్ట్రం (ఇంతకుముందు మెదక్ జిల్లా, పటాన్‌చెరు మం॥), సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ మం॥ అమీన్‌పూర్ గ్రా॥ పంచాయతీ క్రింద, అమీన్‌పూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 177లో 100.00 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ నివాస స్థలము ప్లాట్ నెం. 39/2 భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 39/1, దక్షిణం: ప్లాట్ నెం. 39/3, తూర్పు: ప్లాట్ నెం. 39/9, పడమర: ప్లాట్ నెం. 392 భాగము.
ఆస్తి-2: తెలంగాణ రాష్ట్రం (ఇంతకుముందు మెదక్ జిల్లా, పటాన్‌చెరు మం॥), సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ మం॥ అమీన్‌పూర్ గ్రా॥ పంచాయతీ క్రింద, అమీన్‌పూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 177లో 100.00 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ నివాస స్థలము ప్లాట్ నెం. 39/2 భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 214 మరియు 231, తూర్పు: 30'-0" వెడల్పు రోడ్డు, పడమర: 30'-0" వెడల్పు రోడ్డు.

| 2. | రుణగ్రహీత(లు)/తనఖాదారులు/హామీదారు(లు) పేరు & రుణ ఖాతా నం. | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| | 1. ప్రకృతి ఎంటర్‌ప్రైజెస్, 2. మజ్జి శరత్ బాబు, 3. మజ్జి స్వప్న రుణ ఖాతా నెం. 214320911126593 | 15.04.2024 రూ. 30,41,579/- (రూపాయలు ముప్పై లక్షల నలభై ఒక్క వేల ఐదు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) | 25 జూన్, 2024 |

స్థిరాస్తి/తనఖా ఆస్తుల వివరణ

యజమాని పేరు: శ్రీ మజ్జి శరత్ బాబు, తండ్రి: లేట్ ఎం. నాగేశ్వర రావ్
తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, గండిమైసమ్మ మం॥, దుండిగల్ గ్రామ పంచాయతీ మరియు బహదూర్‌పల్లి గ్రా॥ వద్ద సర్వే నెంలు. 77 & 78లో 300 చ॥గ॥లు లేదా 250.8 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 157 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 148, దక్షిణం: 25' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 158, పడమర: 25' వెడల్పు రోడ్డు.

కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే **SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్** వారికి చెందవలసిన క్రింద తెలియజేసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

తేది: 28.06.2024, ప్రదేశం: హైదరాబాద్, సం/- అధీకృత అధికారి,
SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)

## సంపాదకీయం

# నాడు ప్రకటిత ఎమర్జెన్సీ.. నేడు అప్రకటిత ఎమర్జెన్సీ !

భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ నిస్సందేహంగా ఒక చీకటి అధ్యాయం. అయితే ఆనాటి రాజకీయ పరిస్థితులు నాడు ఇందిరాగాంధీని అలా ప్రేరేపించి వుంటాయి. అయినా దేశమంతా వ్యతి రేకించారు కనుక తప్పే. దాదాపు 40 ఏళ్ల క్రితం నాటి విషయాన్ని ఎంచుకుని ఇప్పుడు రాజకీయం చేయాలని చూడడమే సరికాదు. అలా అయితే అనేక విషయాలను ముందేసుకుని తిడుతూ కూర్చోవాలి. బ్రిటిషర్లు రావడమే తప్పు. అంతకుముందు మొగలులు పాలించడం కూడా తప్పే. మనదేశ సంస్కృతి సంప్రదాయాలను దెబ్బతీయడం మరీ తప్పు. ఇవన్నీ కూడా మననం చేసుకుని మంచి చేయడం కోసం ముందుకు సాగాలి. గొంగట్లో కూర్చుని తింటూ..వెంట్రుకలు వస్తున్నాయని చెప్పడం సరికాదు. విపక్షంగా కాంగ్రెస్ బలంగా లోక్‌సభలో అడుగు పెట్టడంతో మోడీకి చెమటలు పడుతున్నాయా అన్న సందేహం కలుగుతుంది. గిల్లి కజ్జాలు పెట్టుకోవాలన్న మనస్తత్వంతోనే దీని గురించి పదేపదే ప్రస్తావిస్తూ..అసలు సమస్యలను పక్కదారి పట్టించే కుట్రలు చేస్తున్నారని భావించాలి. మోడీ, స్పీకర్ ఓం బిర్లా, చివరకు రాష్ట్రపతి ప్రసంగంలోనూ ఇప్పుడు ఎమర్జెన్సీ గురించి ప్రస్తావించడం అసవరమా అన్న అనుమానం వస్తోంది. జూన్ 25న ఇందిరా గాంధీ హయాంలో ఎమర్జెన్సీ ప్రకటన వెలువడిన రోజు... మొన్నటి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం రోజయిన జూన్ 24వ తేదీన..ప్రధాని మోడీ ఎమర్జెన్సీ గురించి ప్రస్తావించారు. లోక్‌సభలో స్పీకర్ ఓంబిర్లా 26వ తేదీన ప్రస్తావన చేశారు. ఇప్పుడీ అంశం అవసరమా అన్నదే ముఖ్యం. నిజానికి ఎమర్జెన్సీ లేకుండానే రైతులు ఢల్లీ వీధుల్లో తిర గకుండా చేశారు. వారు ఆందోళన విరమించేలా చయడంలో మోడీ ప్రభుత్వం విఫలం అయ్యింది. కనీసం వారితో చర్చించడానికి కూడా మోడీ ముందుకు రాలేదు. అనధికారికంగా వందమందిక పైగానే మరణించారు. ఇంతకన్నా దారుణం ఉంటుందా....కరోనాతో వేలాదిమంది మరణిస్తే లెక్కలు దాచేయడం ఎక్కడి ప్రజాస్వామ్యం. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా విషయాలు ఉన్నాయి. దాదాపు అర్థ శతాబ్దం క్రితం, 1975 జూన్ 25న భారత రాష్ట్రపతి ఫకృద్దీన్ అలీ అహ్మద్ అధికారికంగా ఎమర్జెన్సీని ప్రకటించారు. అందుకు కారణం అలహాబాద్ హైకోర్టు తీర్పు. దీని ప్రకారం 1971లో ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లదు. అధికార భీతితో ప్రభుత్వం హడావుడిగా రాజ్యాంగంలోని 352వ అధికరణను వర్తిం పజేసి అత్యవసర పరిస్థితిని విధించింది. ఇది 1977 మార్చి 21 వరకు కొనసాగింది. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఇది చీకటి కాలం.త్యవసర పరిస్థితి ప్రకటించిన వెంటనే పత్రికా స్వేచ్ఛను హరించేలా ప్రభుత్వం ఒక చట్టం చేసింది. ప్రభుత్వ నియంత్రణలో ఉన్న వార్తాపత్రికలు, ఆకాశవాణి, దూరదర్శన్ మాత్రం ప్రభుత్వ వైభవాన్ని ప్రసారం చేస్తూనే ఉన్నాయి. వార్తాపత్రికలు, మ్యాగజైన్ల నుండి తమకు అభ్యంతరకరమైన విషయాలను తొలగించేం దుకు బ్యూరో ఆఫ్ ప్రెస్ సెన్సార్‌షిప్ పని చేసింది. అయి నప్పటికీ, కొన్ని వార్తాపత్రికలు, అనేక మంది జర్నలిస్టులు ప్రధానంగా నిజాన్ని పేర్కొనేందుకు ప్రయ త్నించారు. ఫలితంగా ఎందరో ఎడిటర్లు, జర్నలిస్టులు అరెస్ట్ కావాల్సి వచ్చింది. పార్లమెంటరీ వ్యవస్థను నిర్లక్ష్యం చేశారు. ప్రతిపక్ష రాజకీయ పార్టీలపై దాడులు, దేశవ్యాప్తంగా మూకుమ్మడి అరెస్టులు జరిగాయి. సమావేశాలు, ప్రదర్శనలు, ఊరేగింపులు, సమావేశాలు నిషేధించబడ్డాయి. జ్యోతిబసు, జయప్రకాష్ నారాయణ్, మొరార్జీ దేశాయ్, అద్వానీ, జార్జి ఫెర్నాండెజ్ సహా దేశంలోని ప్రముఖ రాజకీయ నాయకులు జైళ్ల పాలయ్యారు. మీసా తదితర చట్టాల కింద వేలాది మంది రాజకీయ కార్య కర్తలు, నాయకులను అరెస్టు చేశారు. అంతేగాక, సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులు కూడా ప్రమాదంలో పడ్డాయి. భావ ప్రకటనా స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు, పౌరహక్కులు హరించబడ్డాయి. సాంస్కృతిక ప్రపంచంలో ఆంక్షలు, అరెస్టులు కూడా జరిగాయి. నాటక ప్రదర్శనల నిషేధం, సినిమా ప్రదర్శనల నిలిపివేత జరిగాయి. కానీ ఎమర్జెన్సీ లేకుండానే ఇప్పుడు ఆనాడు ఇందిర అమలు చేసిన అన్ని విధానాలు అమలవుతున్నాయి. ఇడి, ఐటి,ఐబిలను ఉపయోగించి విపక్ష నేతలను, సిఎంలను అరెస్ట్ చేసి జైళ్లలో వేసేస్తున్నారు. ధర్నాలు లేవు. పార్లమెంటులో మాట్లాడే హక్కులు లేకుండా చేశారు. మూకుమ్మడిగా సభ్యులను సభనుంచి పంపించేశారు. నరేంద్ర మోడీ హయాంలో అన్నిటినీ పీఎంఓ కార్యాలయం కేంద్రంగా మారింది. మోడీ ఎప్పుడూ ప్రజాస్వామ్య బాటలో నడవలేదు. విలేకరుల సమా వేశంలో జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఎన్నడూ సమాధానం ఇవ్వరు. మీడియా సమావేశాలకు దూరంగా ఉంటారు. పార్లమెంటులో విపక్షాల చర్చను ఆయన వినరు. ఎవరి మాట వినకుండా, పార్లమెంట్‌లో చర్చ లేకుండానే డీమోనిటైజేషన్ చేశారు. కోవిడ్ కాలంలో అహేతుక, అశాస్త్రీయ చర్యలను చేపట్టారు. పి.ఎం కేర్స్ ఫండ్‌ను ప్రైవేట్ ఫండ్‌గా మార్చారు. ఎటువంటి చర్చ లేకుండా ఎల క్టోరల్ బాండ్లని ప్రవేశపెట్టారు. క్రమంగా రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలు తగ్గతున్నాయి. వారికి విలువ లేకుండా చేస్తున్నారు. పార్లమెంటులో చర్చకు అవకాశం రావడం లేదు. పార్లమెంటరీ వ్యవస్థలో చట్టాలు చేసే హక్కును తీసివేసి ఆర్డినెన్స్ రాజ్‌ని స్థాపించారు. వ్యవసాయ చట్టం, విద్యుత్ చట్టం ఆర్డినెన్స్‌లు చేసి అమలుకు దిగింది. పార్లమెంటులో మెజారిటీ వుండడంతో బిల్లులను దాదాపు బల వంతంగా ఆమోదించడం ఆనవాయితీగా మారింది. భారత రాజ్యాంగం ముఖ్య లక్షణాలలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమాఖ్య నిర్మాణం ప్రధానమైనవి. కానీ మోడీ ప్రభుత్వం రాజ్యాంగ సారాంశం పైనే క్రమపద్ధతిలో దాడికి దిగింది. ప్రతిపక్ష పార్టీలను విచ్ఛిన్నం చేయడానికి, ప్రభుత్వాలను స్వాధీనం చేసుకోవడానికి, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా ఆర్థిక ప్రయోజనం పొందడానికి ఇ.డి, సిబిఐ వంటి కేంద్ర సంస్థలను వినియోగించుతున్నది. కార్పొరేట్లకు అనుకూలంగా ప్రభుత్వం నల్ల వ్యవసాయ చట్టాలను ఆమోదించబోయి భంగపడిరది. దేశానికి అన్నం పెట్టే రైతాంగం పైనే యుద్ధానికి దిగి వారిని క్రూర హింసలకు గురి చేసింది. స్వతంత్ర జర్నలిస్టులు, పోర్టళ్లు, సోషల్ మీడియాను నియంత్రిం చేందుకు ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేసింది. ఇవన్నీ ఎమర్జెన్సీలో ఇందిర చేయగా, ఇప్పుడు ఎమర్జెన్సీ అన్న పదం మాత్రం లేకుండా మోడీ అన్నీ చేస్తున్నారు. పార్టీలో చర్చలు లేవు. ప్రభుత్వంలో చర్చలు లేవు. విపక్షాలను పిలిచి చర్చించే సంప్రదాయం లేకుండా చేశారు. ప్రజల్లో చర్చ ఉన్నా విలువ లేదు. ఇలాంటి తీరును అవలంబిస్తున్న ప్రధాని మోడీ తన విధానాలు మర్చుకుంటే మంచిది. అది తగదన్నట్లు దానికి పరాకాష్టగా ఇప్పుడు ఎమర్జెన్సీ చీకటి రోజులు అంటూ మాట్లాడుతున్నారు. ఇలాంటి గిల్లి కజ్జాల కన్నా దేశం బాగుపడే విధంగా నిర్ణయాలు తీసుకుంటే మంచిది. ప్రజలు కూడా హర్షిస్తారు.

# ఉద్యోగ,ఉపాధి రంగాల నిర్వీర్యం

### ప్రజల ఆర్థికస్థితిపై ధరలపోటు

**న్యూఢిల్లీ:** ఇప్పటికే రెండుకోట్ల మందికి ఉపాధి గల్లంత య్యిందన్న వార్తలు వస్తున్నా అది అంతకు మించి ఉంటుందని అంటున్నారు. దేశంలో నిరుద్యోగానికి తోడు, ఉపాధి అవకాశాలు మందగిస్తున్నాయి. మరోవైపు వస్తూత్పత్తి పెరిగినా..ధరల పోటు తప్పడంలేదు. ఉపాధి దొరక్క నేటికీ వేలాదిమంది విదేశాల బాటు పడుతున్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధి రేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థికసంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటు రంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని అప్పట్లో పదేపదే రాజన్ గుర్తు చేశారు. దేశంలో ఆటోమొబైల్ రంగ క్షీణత అన్నది నిరుద్యోగాన్ని పెంచే చర్యగా చూడాల్సి ఉంది. కంపెనీలు అమ్మకాలు లేకుండా మూతపడితే నష్టమని గుర్తుంచుకోవాలన్నారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్వ గవర్నర్ రఘురామ్ రాజన్ అప్పట్లో చేసిన హెచ్చరికలు పట్టించు కోలేదు. మొత్తం మీద ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని అన్నారు. వివిధ రంగాలు ఇబ్బంది పడుతున్నా, వాహన రంగం మాత్రం రెండు దశాబ్దాల్లోనే ఎన్నడూ లేనంత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సంగతి విదితమే. వాహన, అనుబంధ రంగాల్లో వేల సంఖ్యలో ఉద్యోగాలు తొలగి స్తున్నారని, స్థిరాస్తి రంగంలో అమ్ముడు కాకుండా నిర్మాణాలు భారీగా మిగిలిపోతున్నాయని, ఎఫ్‌ఎంసీజీ రంగంలో విక్రయాలు తగ్గుతున్నాయనే ఆందోళనలు పెరుగుతున్నాయి. ఆయా రంగాల నుంచి ఉద్దీపనల కోసం విజ్ఞప్తులు అధికమవుతున్నాయని రాజన్ గుర్తు చేశారు. ప్రస్తుతం కంటే వృద్ధిరేటును మరో 2`3 శాతం పెంచాలంటే, ఏ విధంగా దేశాన్ని ముందుకు నడిపించాలనే విషయంపై అవగాహన ఉండాలి. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. జీడీపీని మనం ఎలా గణిస్తున్నామో, స్వతంత్ర నిపుణుల పర్యవేక్షణ ఉండాలని రాజన్ విశదీకరించారు. గత ఆర్థిక సంక్షోభంతో పోలిస్తే, ప్రస్తుతం అంతర్జాతీయంగా బ్యాంకుల స్థితి బాగానే ఉందని రాజన్ తెలిపారు.2008లో పరపతి విధానం కీలకమైంది. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి. మరో భారీ ఆర్థిక సంక్షోభం వస్తుందని భావించడం లేదని అయితే మన జాగ్రత్తలో మనం ఉండాలన్నారు. కరోనా నేపథ్యంలో అన్ని అంచనాలు తలకిందులు అయ్యాయి. వాటిని గమనంలోకి తీసుకుని ముందుకు సాగాల్సిన సమయమిదని ఆర్థిక వేత్తలు సూచిస్తున్నారు. బ్యాంకింగ్ రంగాన్ని పట్టాలకెక్కించేందుకు అన్ని బ్యాంకులు యత్నిస్తున్నాయి. గృహ,వాహన రుణాలపై వడ్డీలు తడిసి మోపెడు కావడంతో మందగమనం కనిపిస్తోంది. అలాగే కస్టమర్లపై ఎడాపెడా వడ్డింపులకు దూరంగా ఉండాలని నిపుణులు చూస్తున్నారు.. ఇప్పటికే బ్యాంకుల తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది.ఆన్‌లైన్ లావాదేవీలను ప్రోత్సహించాలని చూస్తోంది. యోనో వంటి యాప్‌ల ద్వారా, దేశీయంగా డెబిట్ కార్డుల వినియోగాన్ని తగ్గించగలమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దేశం మొత్తంమీద దాదాపు 93 కోట్ల డెబిట్, క్రెడిట్‌కార్డులు వినియోగంలో ఉన్నాయని వెల్లడిరచారు. యోనో యాప్ సాయంతో ఏటీఎంల నుంచి నగదు ఉపసంహరించవచ్చని, కార్డు లేకుండా దుకాణాల్లో చెల్లింపులు పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ నిందితులకు మరోసారి చుక్కెదురు

### బెయిల్ పిటిషన్‌ను కొట్టేసిన నాంపల్లి కోర్టు

**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులకు మరోసారి చుక్కెదురైంది. నిందితులైన భుజంగరావు, తిరుపతన్న, ప్రణీత్ రావుల బెయిల్ పిటిషన్లను నాంపల్లి కోర్టు కొట్టివేసింది. తమను రాజకీయ దురుద్దేశంతో అరెస్ట్ చేశారని, తమపై ఎలాంటి సాక్ష్యాలు లేవని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. కేసులో అరెస్టయిన 90 రోజుల్లో ఛార్జిషీట్ వేయకపోతే డిఫాల్ట్ బెయిల్ ఇవ్వొచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులు చెబుతున్నాయని కోర్టులో ప్రస్తావించారు. 90 రోజుల్లోనే తాము ఛార్జిషీట్‌వేశామని, వివరాలు సరిగా లేవని తిప్పి పంపడంతో తిరిగి మళ్లీ వేసినట్టు పోలీసుల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. చివరగా పోలీసుల వాదనలతో ఏకీభవించిన నాంపల్లి కోర్టు నిందితుల బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. ఈ క్రమంలో ఫోన్ టాపింగ్ కేసులో మరొకసారి అరెస్ట్ అయిన నిందితులకు మరోసారి చుక్కెదురు అయింది. అడిషనల్ ఎస్పీ భుజంగరావు, తిరుపతన్న, ఏసీపీ ప్రణీత్ రావు బెయిల్ పిటీషన్ నాంపల్లి కోర్టు కొట్టి వేసింది. 90 రోజుల్లో చార్జిషీటు దాఖలు చేయనందున బెయిల్ కావాలని నిందితులు కోరారు. తాము బెయిల్ పిటిషన్ వేసినప్పుడు కోర్టులో ఛార్జిషీట్ లేదని నిందితుల తరపు న్యాయవాది బెయిల్ పై వాదనల సమయంలో కోర్టుకు తెలిపారు. అరెస్టయిన 90 రోజుల్లో ఛార్జిషీట్ వేయకపోతే బెయిల్ ఇవ్వవచ్చునని వాదనలు వినిపించారు. బెయిల్ ఇవ్వవచ్చునని పలు తీర్పులు చెబుతున్నాయన్నారు. అయితే, తాము 90 రోజుల లోపే ఛార్జిషీట్ దాఖలు చేశామని పోలీసుల తరఫు న్యాయవాదులు తెలిపారు. ఛార్జిషీట్‌ను కోర్టు తిప్పి పంపించిందని... ఇలా పంపినంత మాత్రాన ఛార్జిషీట్ వేయనట్లు కాదని పోలీసులు తెలిపారు. పోలీసుల వాదనతో ఏకీభవించిన కోర్టు బెయిల్ పిటిషన్లను కొట్టి వేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రధాన నిందితుడు తెలంగాణ ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా నుంచి రావాల్సి ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దల ఆదేశాలపై ప్రతిపక్ష నేతలతో పాటు పలువురు ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేయించారనే అభియోగాలు ప్రభాకర్‌రావుపై నమోదు అయ్యాయి. ప్రభాకర్‌రావును ప్రశ్నిస్తేనే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని సిట్ అంటోంది. ఈ లెక్కన.. ఆయన దేశంలో అడుగుపెట్టిన వెంటనే అరెస్ట్ అయ్యే ఛాన్స్ కనిపిస్తోంది. ఇప్పటికే ప్రభాకర్‌రావు పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యింది.. ఆయన వీసా గడువు ముగిసిందని ఎప్పుడైనా ఇండియాకు రావొచ్చని భావిస్తున్నారు. అనారోగ్య సమస్యల వల్ల చికిత్స కోసం వచ్చానని పోలీసులకు అందుబాటులో ఉంటానని జూన్26న భారత్? కు వస్తానని అడ్వకేట్ ద్వారా ప్రభాకర్ రావు కోర్టులో మెమో దాఖలు చేశారు. అయితే ఆయన రాలేదు. వీసా గడువు పొడిగించుకుని ఉండవచ్చని చెబుతున్నారు. మరో నిందితుడు శ్రవణ్ రావుకు కూడా కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. కేసుకు సంబంధించి ఎవిడెన్స్ మెటీరియల్ మొత్తాన్ని పోలీసు ఉన్నతాధికారులు కోర్టుకు సమర్పించారు. మూడు బాక్సులలో న్యాయస్థానంలో ఆధారాలు సమర్పించారు. ఇందులో హార్డ్ డిస్కులు, సిడీ, పెన్ డ్రైవ్‌లు ఉన్నాయి. ఈ మెటీరియల్ ఎవిడెన్స్‌లు లేని కారణంగా రెండు సార్లు చార్జిషీటును కోర్టు వెనక్కి పంపింది. అన్నిటినీ జత పరుస్తూ పోలీసులు మూడోసారి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కాగా.. ఈ ఆధారాలను నిందితులకు తెలీకుండా రహస్యంగా ఉంచాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనధికారికంగా ప్రైవేటు వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేశారన్న ఆరోపణలు వచ్చాయి. బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ పార్టీ గెలిచిన రోజునే ఆధారాలన్నీ శ్రవణ్ రావు ధ్వంసం చేసినట్లుగా తెలియడంతో కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అప్పట్నుంచి అనేక సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

# రాజీకి వచ్చిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

### సిఎం రేవంత్‌తో ఉదయం చర్చలు
### కాంగ్రెస్ సీనియర్లకు ప్రధాన్యం తగ్గదని హామీ

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్‌లో జీవన్ రెడ్డి వివాదం సద్దుమణిగింది. సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి గురువారం ఉదయం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెళ్లారు. ఢల్లీలో ముఖ్యమంత్రి నివాసంలో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ జరిగింది. ఈ భేటీకి మంత్రి శ్రీధర్ బాబు కూడా హాజరయ్యారు. బుధవారం ఢల్లీలో ఏఐసీసీ ప్రధానకార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను జీవన్ రెడ్డి కలిసారు. అధిష్టానం జోక్యంతో జీవన్ రెడ్డి తన రాజీనామా విషయంలో వెనక్కి తగ్గారు. సిఎం రేవంత్‌తో చర్చించిన తరవాత చల్లబడ్డారు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్‌లు ఢల్లీ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు. కాగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వీడడం ఖాయమన్న వార్తలకు ఫుల్‌స్టాప్ పడిరది. తనకు సమాచారం ఇవ్వకుండానే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారని తీవ్ర మనస్తాపం చెందిన జీవన్‌రెడ్డి ఎట్టకేలకు మెట్టు దిగారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్నవాళ్ల అభిప్రాయాల ఆధారంగానే చేరికలు, ఇతర విషయాలలో ముందుకెళతామని అధిష్ఠానం హామీ ఇవ్వడంతో ఆయన శాంతించారు. రంగంలోకి దిగిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పరిస్థితిని చక్కబెట్టారు. మూడ్రోజులుగా అసంతృప్తితో రగిలిపోతూ పార్టీని వీడేందుకు సిద్ధపడిన జీవన్‌రెడ్డికి పార్టీ అధిష్టానం నుంచి పిలుపు వచ్చింది. కేసీ వేణుగోపాల్ ఫోన్ చేసి ఢల్లీ రావాలని కోరడంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి బుధవారం సాయంత్రం జీవన్ రెడ్డి ఢల్లీకి చేరుకున్నారు. తెలంగాణ భవన్‌లోని శబరి బ్లాక్‌లో జీవన్‌రెడ్డితో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అరగంటపాటు చర్చలు జరిపారు. అయినా జీవన్‌రెడ్డి వెనక్కి తగ్గలేదు. తర్వాత ముగ్గురూ కలిసి కేసీ వేణు గోపాల్ ఇంటికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోకి వెళ్లినా తాను పార్టీని నమ్ముకుని ఉన్నానని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి చెప్పినట్లు తెలిసింది. కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే సంజయ్ చేరికపై అసంతృప్తి వ్యక్తం చేశారని సమాచారం. జీవన్‌రెడ్డిని బుజ్జగించిన పెద్దలు.. పార్టీ అండగా ఉంటుందని, దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పు?ుంజుకుంటున్న సమయంలో పార్టీని వీడవద్దని కోరినట్లు తెలిసింది. దీంతో చల్లబడిన జీవన్‌రెడ్డి సమ్మతించారు. భేటీ అనంతరం బయటికి వచ్చాక జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తనకు కాంగ్రెస్సే ముఖ్యమంటూ వెల్లడిరచారు. కార్యకర్తలను కాపాడుకోవడం ఏ పార్టీకైనా ముఖ్యమని అన్నారు. కార్యకర్తల ఆత్మగౌరవాన్ని దృష్టిలో పెట్టుకుని, వారి ఆలోచనలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకోవాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రె?సకు మెరుగైన ఫలితాలు వచ్చాయని, లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, జాతి ఐక్యతను కాంగ్రెస్ కాపాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలను కాంగ్రెస్ నెరవేరుస్తుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో అమలుకాని పథకాలను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఏకకాలంలో రూ.31 వేల కోట్లతో రుణమాఫీకి కాంగ్రెస్ సంకల్పించదని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# పిసిసి చీఫ్ కోసం కాంగ్రెస్ కసరత్తు

**ఎవిరిని నియమించినా కలిసి పనిచేస్తానని వెల్లడి**
**రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చానన్న తృప్తి**
**తన పదవీకాలం ముగిసిందన్న సిఎం రేవంత్ రెడ్డి**
**సోనియాతో మధుయాష్కీ,మహేశ్ కుమార్ గౌడ్‌ల భేటీ**
**పిసిసి కోసం పోటీ పడుతున్న పలువురు సినయర్ నేతలు**



**న్యూఢిల్లీ:** టీపీసీసీ అధ్యక్షుడిగా కొత్తవారిని నియమించేందుకు ఏఐసీసీ కసరత్తు చేస్తోందనే ప్రచారం నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పీసీసీ అధ్యక్ష పదవీకాలం ముగిసిందని అన్నారు. పీసీసీ కొత్త అధ్యక్షుడిగా ఎవరిని నియమించినా వారితో కలిసి పని చేస్తానని, అధ్యక్షుడి నియామకంపై తనకంటూ ప్రత్యేక ఛాయిస్ ఏదీ లేదని ఆయన స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎవర్ని నియమించినా వారితో కలిసి పనిచేయడమే తన బాధ్యత అని అన్నారు. తాను టీపీసీసీగా ఉన్న కాలంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో మంచి పనితీరు కనబరిచామని ఆయన అన్నారు. ఢల్లీలో మీడియాతో మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికలకు మించి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటింగ్ శాతం పెరిగిందని పేర్కొన్నారు. ఇక కేసీఆర్ పూర్తిగా చేతులెత్తేయడం వల్లే బీజేపీకి లాభం జరిగిందని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్‌కు డిపాజిట్లు వచ్చిన చోట తాము గెలిచామని, బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిన చోట బీజేపీ గెలిచిందని అన్నారు. తాను కక్షపూరిత రాజకీయాలకు పాల్పడబోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేసీఆర్‌కు గద్దె దింపాలన్న తన జీవిత లక్ష్యం నెరవేరిందని అన్నారు. ముఖ్యమంత్రిగా నా రెండో కల నెరవేరింది. బీఆర్ఎస్‌ను లోక్‌సభభలో జీరో చేశాను. ఆ పార్టీని సున్నా చేయాలన్న కోరిక కూడా నెరవేరింది. తెలంగాణను పునర్నిర్మించడమే ఇప్పుడు నా ముందున్న ఏకైక లక్ష్యం. కేసీఆర్ పాలనలో తెలంగాణ పూర్తిగా ధ్వంసం అయిందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మరోవైపు తెలంగాణ పీసీసీ చీఫ్ ఎన్నికపై అధిష్టానం కసరత్తు పూర్తి చేసిందని తెలుస్తోంది. ముఖ్య నాయకులను అందుబాటులో ఉండాలని ఏఐసీసీ ఆదేశించింది. రాత్రి 8 గంటలకు ముఖ్య నాయకులతో సీఎం రేవంత్.. ఇంఛార్జి దీపా దాస్ మున్షి సమావేశం అవుతారు. ఆ తర్వాత ప్రకటన ఉంటుంది. ఇప్పటికే ఆశావహులు తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. పార్లమెంట్ హాల్‌లో సోనియాగాంధీని వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ కలిసి చర్చించారు. తమ పేర్లను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ పార్టీని గెలిపించారు. ఆయనకు సీఎం పదవి వచ్చింది. ఇక పార్టీ బాధ్యతల నుంచి ఆయనను తప్పించి వేరే వారికి ఇస్తారని చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. కానీ అది ప్రచారంగానే ఉంది. లోక్ సభ ఎన్నికలు అయిపోయాయి. ఈ నెల 27వ తేదీతో అంటే గురువారంతోనే రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడై 3 సంవత్సరాలు పూర్తి అవుతోంది. కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనల ప్రకారం పీసీసీ చీఫ్ పదవికాలం 3 సంవత్సరాలు. ఆ తర్వాత కొత్త వారిని నియమించాల్సి ఉంటుంది. లేదా పొడిగించవచ్చు. అయితే, సీఎంగా, పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ పోస్టును మరొక నేతకు కేటాయించాలని అధిష్టానాన్ని కోరారు. నిజానికి అసెంబ్లీ ఎన్నికలు పూర్తవ్వగానే తెలంగాణ కాంగ్రెస్ కు కొత్త బాస్ వస్తారని అంతా ఊహించారు. కానీ లోక్ సభ ఎన్నికలు వెంటనే ఉండటంతో రేవంత్ రెడ్డినే అధిష్టానం కొనసాగించేసింది. దీంతో ఇప్పుడు మార్పు అనివార్యం కాగా, రేవంత్ రెడ్డి కూడా సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని, కొత్త పీసీసీ చీఫ్ నిర్ణయంపై నిర్ణయం తీసుకోవాలని రేవంత్ కోరారు. బీసీ లేదా ఎస్సీ సామాజిక వర్గ నేతకు పీసీసీ దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, సంపత్ కుమార్ తదితరులు పీసీసీ చీఫ్ ఆశావహుల్లో ఉన్నారు. ఎస్సీ సామాజిక వర్గం నుంచి సంపత్ కుమార్, ఎస్టీ సామాజిక వర్గం నుంచి సీతక్క, బలరాం నాయక్ పేర్లు వినిపిస్తున్నాయి. రేవంత్ ఛాయిస్ గా మంత్రి సీతక్క పేరు తెర మీదకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. గిరిజన మహిళకు పీసీసీ పగ్గాలు అప్పగించటం ద్వారా సానుకూలత పెరిగే అవకాశం ఉందని ఆయన అంచనా వేస్తున్నారు. మరోవైపు పార్టీ జాతీయ స్థాయి పోస్టులుసైతం తెలంగాణ నేతలకు దక్కే అవకాశం ఉంది. సిడబ్ల్యూసీ, జనరల్ సెక్రటరీ, సెక్రటరీ పోస్టులకోసం నేతలు ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

## జిహెచ్ఎంసి చీఫ్ ఇంజనీర్‌ని కలిసిన కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి, జూన్ 27(నినాదం న్యూస్)**
జి.హెచ్.ఎం.సి చీఫ్ ఇంజనీర్ దేవానంద్ ని గురువారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కలిసి సఫిలగూడ రైల్వే గేట్ వద్ద లో ఎల్.హెచ్. ఎస్ (కార్లు, ఆటోలు, అంబు లెన్సులు పోవడానికి దారి లేక టన్నెల్) సంబందించిన ఫైల్ తీయించి చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ దీనికి సంబందించిన అన్ విల్లింగ్నెస్ సర్టిఫికెట్ జారీ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉండగా, సచివాలయం లో ఎం.ఏ.యూ.డి ప్రిన్సిపాల్ సెక్రటరీ దానకుషోర్ ని కలిసి త్వరగా ఫైల్ క్లియర్ చెయ్యాలని కోరడం జరిగిందని తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ ఆవిష్కరణ



**కోడంగల్, జూన్ 27 (నినాదం న్యూస్)**
ఈనెల 30 ఆదివారం రోజు దోమ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో డా"బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కు సంబంధించిన గోడపత్రికను గురువారం కోడంగల్ పట్టణకేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా అంబెద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు యు.రమేష్ బాబు మాట్లాడుతూ ఆదివారం బ్రాహ్మణ పల్లి గ్రామంలో జరిగే అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని అంబేద్కర్ సంఘం నాయకులు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మందారం వెంకటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, తెలంగాణ ఉద్యకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎర్రన్ పల్లి శ్రీనివాస్, న్యాయవాది వెంకటయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దర్శనం రసీదు వేలం

**- కైవాసం చేసుకున్న రవి నాయక్**

**మహేశ్వరం, జూన్ 27 ( నినాదం న్యూస్)**
కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రపంచ దేశాన్ని ప్రఖ్యాతిగాంచిన మైసిగండి మైసమ్మ శివాలయం దేవాలయం దర్శనాన్ని రసీదుకు టెండర్‌లో శాక్తేయ మొక్కుబడుల రశీదు రుసుములు వసూలు చేసుకునే హక్కు, పూలు పూజసామాగ్రి అమ్ముకొను హక్కుల బహిరంగ వేలం నిర్వహించారు. శాక్తేయ మొక్కుబడుల రశీదు రుసుములు వసూలు చేసుకునే హక్కు వేలంలో మైసిగండి గ్రామానికి చెందిన దేపావత్ రవి నాయక్ పాల్గొని రూ. 25 లక్షల 15 వేలు, పూలు పూజసామాగ్రి అమ్ముకొను హక్కును దక్కించుకున్నారు. ఎం. రాజేశ్ రూ. 15 లక్షల 41 వేలు దక్కించుకన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రణిత్ కుమార్, పౌండర్ ట్రస్టీ లక్ష్మి శిరోళి, ఈ ఓ స్నేహలత, రామావత్ పంతు భాస్కర్, ఉప ప్రధాన అర్చక మాదారం యాదగిరి, సిబ్బంది బొడియనాయక్, సీనియర్లు క్రిష్ణ, చంద్రయ్య, రాములు, ,దేవేందర్, జూనియర్ లు రమాదేవి, శ్రీనివాసులు, అము నాయక్, పాండు నాయక్,గణేష్ గౌడ్,సుమన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

**మల్కాజిగిరి, జూన్ 27(నినాదం న్యూస్)**
మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచనల మేరకు వినాయక్ నగర్ డివిజన్ వాజ్పాయ్ నగర్‌లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ లోని ప్రజా సమస్యలను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ వినాయక్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు తులసి సురేష్, బాలకృష్ణ గుప్తా, గణేష్, కాలనీవాసులు మంజుల, ఉమా, చంద్రకళ, ధర్మేందర్, చంద్రమ్మ, ఇస్మాయిల్ తహిర్ పాషా, నయుం నిషా, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేరేల్లి సత్యసాయి సేవా కేంద్రంలో ఉచిత క్యాన్సర్ పరీక్షలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 27 (నినాదం న్యూస్):**
ధారూర్ మండల పరిధిలోని కేరెల్లి గ్రామంలో ఉన్న శ్రీ సత్యసాయి సేవా కేంద్రం వారు ఉచిత క్యాన్సర్ పరీక్షలు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తోందని సాయిరాం ట్రస్ట్ నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మన ఇంట్లో మన చుట్టుపక్కల ఉన్న ప్రజలందరికీ ఈ సమాచారాన్ని తప్పకుండా చేరవేయాలన్నారు. ని, శుక్రవారం నాడు ఉదయం 9 గంటలకు మొదలవుతుందని మధ్యాహ్నం ఒకటి గంటల వరకు మాత్రమే రిజిస్ట్రేషన్ ఉంటుందని తెలిపారు. ఈ మధ్యకాలంలోనే కేరేల్లి గ్రామంలోని చివరి స్టేజి వచ్చేవరకు క్యాన్సర్ ఉన్నట్లు తెలియక ఈ మధ్యకాలంలోనే ఇద్దరు ముగ్గురు చనిపోయరని తెలిపారు. కావున తెలిసిన వారందరికీ ఈ సమాచారాన్ని తెలపాలనితెలియజేశారు, ఏదైనా సలహా సూచనలు కావాలంటే ప్రేమ్ కుమార్ 9177399855 నంబర్ కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

## హెలెన్ కెల్లర్ ఆదర్శం : ఉమర్ ఖాన్



**మల్కాజిగిరి, జూన్ 27(నినాదం న్యూస్)**
హెలెన్ కెల్లర్ లిపి ద్వారా ఎంతోమంది అంద, మూగ వికలాంగులకు ఆదర్శమని హెలెన్ కెల్లర్స్ ఫౌండర్, చైర్మన్ ఉమర్ ఖాన్ అన్నారు. హెలెన్ కెల్లర్ 144 పుట్టినరోజు సందర్భంగా గురువారం హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థల ఫౌండర్, చైర్మన్ పి ఉమర్ ఖాన్ ఆధ్వర్యంలో హెలెన్ కెల్లర్ చిత్ర పటానికి పూల మాల వేసి, పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం 2024లో 10 వ తరగతి12వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన, వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు అవార్డులను అందజేశారు.

## అభివృద్ధి పనులపై మేయర్ సమీక్ష



**కుత్బుల్లాపూర్, జూన్ 27 (నినాదం న్యూస్)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ రామకృష్ణారావు తో కలిసి వివిధ శాఖల అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పెండింగ్, అభివృద్ధి పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షా కాలం దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి యూనిఫామ్స్ ను మేయర్,కమిషనర్ చేతుల మీదుగా అధికారులతో కలిసి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ ఇన్స్ పైర్ అవార్డును అందుకున్న ఎన్ వినయ్



**మల్కాజిగిరి, జూన్ 27(నినాదం న్యూస్)**
వికలాంగుల సంక్షేమం, వికలాంగుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తున్న వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎన్ వినయ్ గ్లోబల్ ఇన్స్ పైర్ అవార్డును అందుకున్నారు. గురువారం రవీంద్రభారతిలో మక్ష గ్లోబల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన అవార్డు కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమం, వికలాంగుల హక్కులు, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు వినయ్ తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ మధుసూదనా చారి, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజీ, ఫిలిం ఆర్టిస్ట్ హర్షిత, మాక్ష గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ దినేష్ ల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇక ముందు కూడా వికలాంగులకు కావలసిన పరికరాలు ఇప్పించడం, రాయితీ బస్సు పాస్, రైల్వే పాస్ ఇప్పించడం, పలు సమస్యలపై కృషి చేస్తానని తెలిపారు.

# నియోజకవర్గ సమస్యలను పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**మల్కాజిగిరి, జూన్ 27(నినాదం న్యూస్)**
మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గౌతమ్‌ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం కలిసి వినతి పత్రంను అందజేశారు. నియోజకవర్గంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలైన అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ల కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని, నూతన లైబ్రరీ కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని, అల్వాల్ లోని పాత లైబ్రరీ భవనాన్ని పునర్నిర్మాణం చేయాలని, అల్వాల్ ముదిరాజ్ సంఘం కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించినా ఆ స్థలం వాళ్లకు అందజేయలేదని, మల్కాజిగిరి డివిజన్లోని ఎంఎంటీఎస్ రెండో ఫేస్ లో ఇండ్లు కోల్పోయిన వాళ్లకి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటివరకు ఇయ్యలేదని, మల్కాజిగిరి నియోజకవర్గం లో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అల్వాల్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ బేగంపేట్ నుండి అల్వాల్ లోనే పెట్టేలా చర్యలు తీసుకోవాలని, వాజ్పేయి నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ ఇంటర్ కాలేజీల సమస్యలు పరిష్కరించాలని, స్మశాన వాటికల సమస్యలు పరిష్కరించాలని, నూతనంగా నిర్మించ బోయే తుర్కపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి సంబంధించి భూ సేకరణ సమస్యను పరిష్కరించాలన్నారు. నియోజకవర్గంలోని చెరువులు కబ్జాలు కాకుండా చర్యలు తీసుకోవాలని, ఇలా అనేకమైన అంశాలు కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ సమస్యలకు స్పందిస్తూ కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించి వీలైన తొందరలోనే సమస్యలన్నీ పరిష్కారం కోసం కృషి చేస్తానని తమకు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, కే ఉపేందర్ రెడ్డి, అనిల్ కిషోర్, బద్దం పరుశురాం, జీకే హనుమంతరావు, జేఏసీ వెంకన్న, అరుణ్ రావు, కరమ్ చంద్, డొల్లి రమేష్, ఢిల్లీ పరమేష్, మధు సుధన్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, తులసి సురేష్, బాలకృష్ణ, సతీష్, తుపాకుల జనార్దన్, బైరి అనిల్, మోసిన్, ప్రభాకర్, మల్లేష్ గౌడ, తినకరన్, మల్కాజిగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, నియోజకవర్గంలోని వివిధ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్‌ని కలిసిన ఉపేందర్ రెడ్డి

**మల్కాజిగిరి, జూన్ 27(నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ను బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తో కలిసి మల్కాజిగిరి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లో జరుగుతున్న రాజకీయ సమీకరణాల గురించి టిఆర్ఎస్ పార్టీ భవిష్యత్ కార్యచరణ పై చర్చించినట్లు తెలిపారు.

## ఘనంగా హెలెన్ కెల్లర్ జయంతి

**మల్కాజిగిరి, జూన్ 27(నినాదం న్యూస్)**
ప్రపంచ ప్రఖ్యాత హెలెన్ కెల్లర్ 144వ జయంతి పురస్కరించుకొని వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్ పిఎస్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎన్.వినయ్ ఆధ్వర్యంలో గురువారం మల్కాజిగిరి చౌరస్తా లోని గాంధీ పార్క్ లో హెలెన్ కెల్లర్ చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ వినయ్ మాట్లాడుతూ హెలెన్ కిల్లర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎరుపాలి మంగమ్మ, గుడ్ వే ఫౌండేషన్ చైర్మెన్ షణ్ముఖ రావు, ఎన్ శాంతా బాయి, బి లక్ష్మి, ఆర్ కృష్ణ నాయక్, ఆర్ మల్లేష్ రజిత, శోభ, జ్యోతి, విజయ, లక్ష్మి, రాము, తదితరులు పాల్గొన్నారు.



# సంకల్పానికి విరమణ లేదు : ఎమ్మెల్యే కెపి

**కుత్బుల్లాపూర్, జూన్ 7 (నినాదం న్యూస్)**
ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ అనేది కేవలం వయసుకు మాత్రమే ఏర్పడుతుందని, తమ సంకల్పానికి విరమణ ఉండదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లి మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామి నేషన్స్ శ్రీ హరి రవీంద్రనాథ్ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ హరి రవీంద్రనాథ్ దంపతులను ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రవీంద్రనాథ్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ రాష్ట్ర ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయ పురస్కారం లభించడమే కాకుండా గణితశాస్త్రంలోనూ ప్రత్యేక గుర్తింపు పొందారని ఆయన సేవలను కొనియా డారు. ఘట్కేసర్ బాలికల పాఠశాలలో మంచి అభ్యున్నతిని కల్పించి బాలికల విద్యాభివృద్ధిలో తోడ్పటు కల్పించారని నియోజకవర్గంలోని బహదూర్ పల్లి పాఠశాలలో 10 సంవత్సరాలు సేవలందించి పదవి విరమణ పొందుతున్నందుకు ఎంతగానో ఆనందంగా ఉన్నదని తెలిపారు. పదవి విరమణ అనేది వయసుకు మాత్రమేనని బాలికల విద్యా అభ్యున్నతి కోసం కృషిచేయాలనే మీ సంకల్పానికి కాదన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, కౌన్సిలర్లు మైసికారి సునీత వెంకటేష్, సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేటర్ మేకల వెంకటేష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పేరిట భూములు లాక్కోవద్దు



**కోడంగల్, జూన్ 27, (నినాదం న్యూస్)**
కోడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పేరిట పట్టణ సమీపంలోని అప్పాయి పల్లి గ్రామంలో సర్వే నెంబర్ 19లో ఉన్న వ్యవసాయ సాగుభూమి ని తీసుకోరాదని రైతులు సిపిఎం, సిపిఐ, ఉద్యమ కారుల ఐక్యవేదిక, తదితర నాయకులు వాపో యారు. గురువారం రైతుల చెంతకు చేరిన సిపిఎం, సిపిఐ, ఉద్యమకారుల ఐక్యవేదిక, అంబే ద్కర్ యువజన సంఘం నాయకులతో రైతులు మాట్లాడారు. ప్రభుత్వ అధికారులు కొంతమంది రైతులను కార్యాలయానికి పిలిపించుకుని నియోజ కవర్గ అభివృద్ధికి భూములు ఇవ్వాలని, భూములు ఇస్తే ఉద్యోగాలు ఇస్తామని, డబ్బులు ఇస్తామని మాయమాటలు చెబుతూ భూములు లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న కొద్దిపాటి భూములతోనే వ్యవసాయం చేసుకుంటూ జీవనాధారం కొనసాగిస్తున్నామనీ,మమ్మల్ని బల వంతపెట్టి మా భూములు లాక్కోడానికి ప్రయత్నిస్తే ఆపోలంలోనే చావడానికి సిద్ధపడతామని అన్నారు. రైతుల ఆవేదన విన్న ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ, ప్రాంత అభివృద్ధి కోసం పేదల భూములు లాక్కోవడం సరికాదని, ప్రభుత్వ భూములు చాలా ఉన్నాయి వాటిని ఉపయోగిం చుకొని ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వా నికి సూచించారు. 19 సర్వెనెంబర్ రైతులైన ఎర్రన్ పల్లి శ్రీనివాస్, అమృతప్ప లపై రాజకీయ కుట్రలతో పెట్టిన కేసులను ఎత్తివేయాలని, పేదల భూములు లాక్కోడానికి ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎంతటి పోరాటానికైన సిద్ధమన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మందారం వెంకటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎర్రన్ పల్లి శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు యు.రమేష్ బాబు, మరియు రైతులు నరసమ్మ, బుగ్గమ్మ, మోతీబాయి, పుష్పమ్మ, అమృతప్ప, దుబ్బ బుగ్గయ్య, శ్రీజంగం అంజయ్య, శానప్ప గౌడ్, పకిరప్ప, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

**బిజెపి జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి**

**కుత్బుల్లాపూర్, జూన్ 27 (నినాదం న్యూస్)**
ప్రతి వ్యక్తి బాధ్యతగా మొక్కలను నాటి దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని అప్పుడే పర్యావరణం కాపాడిన వారమవుతామని బిజెపి జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి అన్నారు. గురువారం ఆయన జగద్గిరిగుట్ట 126 డివిజన్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ముందు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ నియోజకవర్గ కన్వీన ర్లు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, జెకె శేఖర్ యాదవ్, కార్పొరేటర్ రావుల శేషగిరిలు మాట్లాడారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మొదలు జయంతి వరకు నిర్విరామంగా లక్షలాది గా మొక్కలు నాటాలని కేంద్ర భారతీయ జనతా పార్టీ పిలుపునిచ్చింద న్నారు. కార్యక్రమం లో ప్రకాష్ గుప్తా, విట్టల్, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుధా, కెప్టెన్ భీమయ్య, జిల్లా స్పోక్ పర్సన్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయి నేత, పర్శ వేణు, బలరాం, బీజేపీ సీనియర్స్ నాయకులు పరశురాం, శ్రీహరి, వేణు, తెరాల శీను గుప్తా, డివిజన్ జనరల్ సెక్రెటరీ వసుంధర, సిద్ధారెడ్డి, అరుణ రెడ్డి, కృష్ణవేణి, మురళి గౌడ్, నాగరాజు యాదవ్, నాగరాజు ముదిరాజ్, ఆంజనేయులు యాదవ్, బీరప్ప, దశరథ్, పారిశ్రామికవేత్తలు, నాయకులు పాల్గొన్నారు.



# గ్యాంగ్ రేప్ దుండగులను కఠినంగా శిక్షించాలి

**ప్రజా సంఘాలు నాయకులు డిమాండ్**

**మల్కాజిగిరి, జూన్ 27(నినాదం న్యూస్)**
గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, తెలంగాణ రజక వృత్తి దారుల సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ పోలీసు స్టేషనులో సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం పదిహేను సంవత్సరాల మైనర్ బాలికను కాచిగూడ నుండి మల్కాజిగిరి వినాయక నగర్ లోని ఓరూములో అమ్మాయిని బంధించి, గంజాయి తాగిపించి నలుగురు యువకులు గ్యాంగ్ రేపుకు పాల్పడిన విషయం మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన నాలుగయిదు రోజులు గడచినా దుండగులను అరెస్టు చేయలేదన్నారు. బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించడంలో, ఆలస్యం ఎందుకు? దీనిలో రాజకీయ జోక్యం ఉన్నదా అని ప్రజా సంఘాల నాయకులు సిఐని అడిగారు. సిఐ స్పందించి తప్పకుండా దోషులను అరెస్టు చేసి రిమాండ్ చేస్తామని హామీ ఇచ్చారు. మాదకద్రవ్యాలు, మత్తు పానియల వల్ల యువత పూర్తిగా చెడిపోతున్నారని మాదక ద్రవ్యాల విక్రయాలను ఖచ్చితంగా అరికట్టాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. వీటి పట్ల అటు ప్రభుత్వం ఇటు పోలీసు యంత్రాంగం నిర్లక్ష్యం ప్రదర్శించి నట్లైతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు ఆశయ్య,ఉపేందర్, మహిళా సంఘం నాయకురాలు వినోద, మంగ, కెవిపిఎస్ నాయకులు బాలు, గుంటి లక్ష్మణ్, సీఐటీయూ నాయకులు నర్సింగ్ రావు, సుమిత్ర, మహిళా సంఘం నాయకులు నాగమణి, సఫియా, కేవీపీఎస్ నాయకులు రాజలక్ష్మి, పెన్షనర్స్ అసోసియేషన్ మండల కార్యదర్శి విజయ్ కుమార్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.






## దైవచింతనతో మానసిక ప్రశాంతత

**- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**

**కుత్బుల్లాపూర్, జూన్ 27 (నినాదం న్యూస్)**
దైవచింతలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ సారెగూడెంలోని శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆలయ 5వ వార్షికోత్సవ బోనాల పండుగ జాతరలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో ఉండేలా చూడాలని వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్,బౌరంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దుల బాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డ్ సభ్యులు శ్రీశైలం, వీరాస్వామి, నాగార్జున, రామ్ బాబు,పాక్స్ డైరెక్టర్లు వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మచ్చేందర్, అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగులసమస్యలు పరిష్కరించండి

**- సీడీఎంఏకు సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు ప్రభాకర్ యాదవ్ వినతి**



**కాప్రా / జవహర్ నగర్, జూన్ 27(నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి, సమస్యలు పరిష్కరించాలని సీడీఎంఏకు తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు ప్రభాకర్ యాదవ్ కోరారు. గురువారం తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో సీడీఎంఏ వీపీ గౌతంను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీడీఎంఏ వీపీ గౌతం సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. ఈ మేరకు ప్రభాకర్ యాదవ్,సీడీఎంఏను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వరంగల్ ఆర్డీఎం సయ్యద్ మసూద్, హైదరాబాద్ ఆర్డీ శ్రీనివాస్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటగోపాల్, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

**కోడంగల్ జూన్ 27 (నినాదం న్యూస్)**



రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భీమరాజు ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కమిటీని గురువారం కోడంగల్ పట్టణ కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా చంద్ర కిరణ్, ఉపాధ్యక్షులుగా బుట్ట అశోక్ లను ఎన్నికయ్యారు. అనంతరం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన చంద్రకిరణ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తామని, విద్యార్థులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ముందుండి విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో తమ వంతు పాత్ర నిర్వహిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్, శివ, కృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా : తోటకూర వజ్రప్రయాదవ్



**కాప్రా / జవహర్ నగర్, జూన్ 27, (నినాదం న్యూస్) :** జవహర్ నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ తోటకూర వజ్రష్ యాదవ్ అన్నారు. గురువారం జవహర్ నగర్ మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ హాయంలో చేసిన అభివృద్దే జవహర్ నగర్ లోని కనిపిస్తుందని, కార్పొరేషన్ ను ప్రగతిపథంలో నడిపేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. పేద ప్రజలు అత్యధికంగా నివసించే జవహర్ నగర్ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం అయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిశారు. కార్పొరేటర్లు పల్లపు రవి, లావణ్యసతీష్ గౌడ్, శారదామనోధర్ రెడ్డి ,కూతడి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఫోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 27 (నినాదం న్యూస్):** వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగులపల్లి మంజుల రమేష్ రిక్షా కాలనీలోని కేజీబివి బాలికల పాఠశాలలోని విద్యార్థులకు ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్‌ను అందించారు. ఈ సందర్భంగా మంజుల రమేష్ మాట్లాడుతూ ప్రతి గురువారం ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్ ను వేసి, వారిలో ఉన్న రక్తహీనతను సమూలంగా తగ్గించే దిశగా ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చేసిన సర్వేలో జిల్లాలో 75 శాతం మంది పిల్లలలో రక్తహీనత సమస్య ఉందని తెలిసిందని కాబట్టి పిల్లలకు ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్ ను తప్పకుండా వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ జీవరాజ్, డిఐఒ బుచ్చిబాబు, మెడికల్ అధికారులు డాక్టర్ నిఖిల్, డాక్టర్ సృజన, శ్రీదేవి, స్కూల్ ప్రిన్సిపల్ స్వరూప, విద్యార్థులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.





## సీతారాం ప్రాజెక్టు కాలువలో ట్రైల్ రన్

- విజయవంతంగా పరుగులు పెట్టిన గోదావరి వరద

**మణుగూరు, జూన్ 27 ( నినాదం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో తలమానికంగా ఉన్న గోదావరి నదిపై నిర్మించిన సీతారామ ప్రాజెక్టు కాలువ లాకులను మంత్రి తుమ్మల నాగేశ్వరావు బుధవారం అర్ధరాత్రి ట్రైలర్ నిర్వహించారు. ప్రాజెక్టుకు ప్రధాన ముఖద్ దూరంగా ఉన్న బిజీ కొత్తూరు వద్ద పనులు పూరి చేసుకుని సిద్ధంగా ఉన్న మెయిన్ లాకులను మంత్రి చేతుల మీదుగా ఇరిగేషన్ శాఖ అధికా రులు ప్రారంభించారు. దీంతో అనుకున్న స్థాయి కంటే నీరు ఎక్కువగా కాలువలోకి రావడం మంత్రి అక్కడున్న అధికారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఎంతో చిరకాలంగా ఉన్న సీతారామ ప్రాజెక్ట అనేక దశలుగా పనులు ఆగుతూ వస్తూ నేటికీ హెడ్ లాకులు పూర్తవ్వడం సంతోష్ గానం గా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. లాకులు ఓపెన్ చేయడంతో 1500 టీఎంసీల నీరు తీసుకుని రావడం పొగలు కక్కుకుంటూ కాలంలోకి పరుగులు పెట్టడం మంత్రి ఆనందం వ్యక్తం చేస్తూ కాలువకు హెడ్ లాకులకు పాదాభివందనం చేశారు. 17వేల కోట్ల రూపాయల అంచనా తో ప్రారంభించిన సీతారామ ప్రాజెక్టు అదనంగా మరో 90 కోట్లు వెచ్చించి కాలువ పనులు పూజ చేసే హెడ్ లాకులను ద్వారా మీరు అందించడం జరుగుతు ందని అన్నారు. ఈ నీటి ద్వారా సుమారు పది లక్షల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉందని ఆయన అన్నారు. అనేక కారణాలతో ఆగిపోయిన కాలువ పనులు ఏనుకూరు నుండి వైరా వరకు కాలువ పనులకి మరో 90 కోట్లు అదనంగా మంజూరు చేయడం జరిగిందని తద్వారా ఎన్ఎస్పినాల్లో ఈ గోదారి వాటరు కల్పడంతో సత్తుపల్లి వరకు భూములు సస్యశ్యామల అయ్యే అవకాశం ఉందని అది నా చిరకాలం వాంఛని మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రాజెక్టు కోసం భూమి ఇచ్చిన రైతులు కష్టించి పనిచేసిన ఇరిగే షన్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు పెంటారెడ్డి ఆధ్వర్యంలో ఇంజనీర్ శాఖ స్థానిక అధికారులు పాల్గొన్నారు.

### జీఎం శ్రీధర్ రెడ్డి సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే కేపీ

**కుత్బుల్లాపూర్, జూన్ 27 (నినాదం న్యూస్)**



కుత్బుల్లాపూర్ నియోజక ప్రజలకు తాగు నీటి సరఫరాలో జనరల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి అందించిన సేవలు మరువలేనివని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కెపి వివేకానందు తెలిపారు. ఐడిపిఎల్ వాటర్ వర్క్స్ కార్యాలయంలో నిర్వహించిన జిఎం శ్రీధర్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది తప్పదని నిత్యం ప్రజలకు సేవ చేయాలనే మీలాంటి ఉద్యోగి పదవీ విరమణ పొందడం కొంత బాధాకరమైన కుత్బుల్లాపూర్ లో మంచినీటి సమస్య పరిష్కారానికి మీరు చేసిన సేవలు మరువలేవన్నారు. 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎర్ర శంకరయ్య, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మెడిసిన్ విద్యార్థి చదువుకి బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అండ

- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేత



**కాప్రా, జూన్ 27(నినాదం న్యూస్)**

ఉప్పల్ నియోజకవర్గంలో మెడిసిన్ సీటు సాధించిన పేద విద్యార్థులకు బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలవడంతో మెడిసిన్ ఫీజు కడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ అభినందించారు. ఉప్పల్ నియోజకవర్గం చిలుక నగర్కి చెందిన గోపి శెట్టి చెన్న కేశవుల కుమారుడు శశి కుమార్ సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీట్ సాధించాడు. మెడిసిన్ చదువు చదివే స్తోమత లేక ఇబ్బంది పెడుతున్న విషయం తెలుసుకున్న బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ చేతుల మీదుగా ఎర్ర వెల్లి ఫాం హౌస్ లో 60 వేల రూపాయల ఆర్థిక సహాయంను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కేసిఆర్ మాట్లాడుతూ బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మెడిసిన్ సీటు సాధించిన వారికి 5 సంవత్సరాలకు అయ్యే ఫీజు మొత్తం చెల్లిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### జలమండలి జిఎంను కలిసిన కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

**మల్కాజిగిరి, జూన్ 27(నినాదం న్యూస్)**



సైనిక్ పురి జలమండలి జిఎంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వి అశోక్ను వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి గురువారం మర్యాదపూర్వ కంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫైల్స్ ను సాంక్షన్ చేయాలని, సర్కిల్ పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించడం జరిగిందని తెలిపారు. బిజెపి పార్టీ వినాయక నగర్ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, గోపాల్, శ్రీకాంత్ యాదవ్, జగదీష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

### కాసాని కృష్ణ ఎంక్లేవ్ రెసిడెన్షియల్లో సమస్యలు పరిష్కరించండి

- కార్పొరేటర్లు బాలాజీ నాయక్, సుధాకర్ ముదిరాజ్తో కలిసి మేయర్ ను కలిసిన స్థానికులు

**కుత్బుల్లాపూర్, జూన్ 27 (నినాదం న్యూస్)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని 19వ డివిజన్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్,20వ డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్,సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్తో కాసాని కృష్ణ ఎంక్లేవ్ రెసిడెన్షియల్లో సమస్యలు పరిష్కరించాలని గురువారం కలిశారు. 19వ డివిజన్ శ్రీ కాసాని కృష్ణ ఎంక్లేవ్ రెసిడెన్షియల్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఈ సందర్భంగా వారి గృహ నివాసాల సమీపంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయగలరని వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు మేయర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మేయర్ భరోసా ఇచ్చారు.ం



# కనిపిస్తే.. కబ్జానే

- కారేపల్లిలో ప్రభుత్వ స్థలాలు.. కబ్జా
- ఇష్టా రాజ్యాంగ నిర్మాణాలు
- ఆర్అండ్ బి రోడ్లు కిరాయిలకు
- వాహన రాకపోకలకు ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

**కారేపల్లి, జూన్ 26 (నినాదం న్యూస్):** కారేపల్లిలో ప్రభుత్వ స్థలాలు చూస్తుండగానే కబ్జాకి గురవుతున్న పట్టించుకోవాల్సిన రెవెన్యూ, ఆర్ అండ్ బి శాఖలు నిద్రపోతున్నాయి. గజం స్థలం కనిపిస్తే చాలు మేము సంపాదించిన ఆస్తులు అన్నట్లుగా ఎంచక్కా కబ్జా చేస్తూ వెళ్తున్నారు. ఆక్రమణదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకోవడమే కాక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

**రూ. కోట్లు విలువ చేసే భూములు కనుమరుగు**

కారేపల్లి బస్టాండ్ సెంటర్ నుండి మొదలు ప్రభు త్వ కార్యాలయాలు ఉన్న సుమారు ఒక కిలో మీటర్ వరకు భూములు కబ్జాకు గురి అవుతు న్నాయి. అసలే పట్టణాల్లో భూములకు లేని రేట్లు కారేపల్లి లో ఉండడంతో ఇదే అదునుగా భావిస్తూ ఏం చెక్క కబ్జా చేసుకుంటూ వెళ్తున్నారు.



**ప్రభుత్వ భూములు కిరాయిలకు..**

కొంతమంది భూములు ఆక్రమించుకొని శాశ్వత నిర్మాణాలు చేపట్టగా, మరికొంతమంది మాత్రం వ్యాపార కార్యకలాపాలకు నెలకు రూ.5 వేల రూపాయలు నుండి 10 వేలకు అద్దెలకు ఇస్తున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు.

**ఒక్కొక్కరు డెబ్బే గజాలపైనే**

కారేపల్లి ప్రధాన సెంటర్లలో ఒక్కొక్కరు డెబ్బే గజాల పైన స్థలాలను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడం విశేషం. గతంలో అధికారులు తూతూ మంత్రపు సర్వేలు, తూతూ మంత్రపు నిర్మాణాల తొలగింపులు చేపట్టడం వారిపైనే అనుమానాలకు తావిస్తోంది.

**ప్రమాదాలకు నిలయాలుగా**

ఆర్ అండ్ బి రహదారులకు ఆనుకొని ఉన్న భూ ములు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడంతో ఈ నిర్మాణాలు రోడ్డు ప్రమాదాలకు నిల యాలుగా మారుతున్నాయి. వ్యాపార కార్యకలా పాల నిమిత్తం ఆక్రమణలు రోజురోజుకు పెరుగు తుండడంతో పరిస్థితులు ప్రమాదకరంగా మారుతున్నాయి.

**కొత్త సారు.. పాత సమస్యలు**

జిల్లాకు కొత్త కలెక్టర్ వచ్చిన కారేపల్లిలో మాత్రం పాత సమస్యలు నిలయాలుగా మారుతు న్నాయి. కొత్త కలెక్టర్ సారు కరుణిస్తే రూ. లక్షల నుండి మొదలుకొని రూ.కోట్ల వరకు కబ్జాకు గురి అయిన ప్రభుత్వ స్థలాలను వెలికి తీసే అవకాశం ఉంది. అంతేకాక కారేపల్లిలో ఆక్రమణలు కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తున్న ఇక్కడ అధికారుల పనితీరుపై కలెక్టర్ సారు కన్నేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయి అనేది విశ్లేషకులు భావన..





## మణుగూరులో మంత్రి పొంగులేటి పర్యటన

ఎమ్మెల్యే మాతృమూర్తి సంస్కరణ సభలో పాల్గొన్న మంత్రి , తీన్మార్ మల్లన్న

**మణుగూరు జూన్ 27( నినాదం న్యూస్)** : మణుగూరు మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గురువారం పర్యటించారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి మరణించిన పాయం రాములమ్మ సంస్కరణ సభలో పాల్గొని ఆమెకు శ్రద్ధాంజలి ఘటించి పూలమాలలు వేశారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఓదార్చి ఆయనకు ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన కార్యక్రమం లో పాల్గొన్న కార్యకర్తలు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ నమస్కరించారు. అనంతరం మణుగూరు మండలం కూనవరం గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిన రామచంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చరు అన్ని విధాలుగా ఆదుకుంటామని దేనికి భయపడాల్సిన అవసరం లేదని అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రామచంద్రయ్య అందించిన ప్రతిభ ఈ రాష్ట్రానికి వన్నెతెచ్చిందని అటువంటి మహనీయుడు మృతి చెందటం నీయం అని ముఖ్యంగా గిరిజన జాతికి చాలా నష్టకరమని ఆయన అన్నారు. గిరిజన సంతతి నైపుణ్యాన్ని మేడారం జాతర ప్రతిమను దేశానికి తెలిపిన మహానుభావుడు సకిని రామచంద్రయ్యని కొనియాడారు. మేడారం జాతరలో అమ్మవారి సమ్మక్క తల్లిని చిలకలగూడ నుంచి గద్దెకు తరలించే క్రమంలో ఈయన పోషించిన పాత్ర అమోఘమని ఈయన ఆలపించిన గిరిజన సాంప్రదాయ గేయాలు డోలు వాయిద్యాలు యావత్తు గిరిజనని ఆశ్చర్యపరిచిం దని అటువంటి మహనీయుడు చనిపోవడం ఈ ప్రాంతానికే నష్టమని మంత్రి అభివర్ణించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, అధికారులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆహ్లాదం.. అధ్వానం!

- పల్లె ప్రకృతి వనాల నిర్వహణను పట్టించుకోని పాలకులు
- ప్రకృతి వనాలు పిచ్చి మొక్కలతో దర్శనం
- విలేజి పార్కులకు కరువైన రక్షణ
- పశువులకు దాపరిస్తున్న మొక్కలు



**ఆళ్లపల్లి, జూన్ 27 (నినాదం న్యూస్)**

గత కేసీఆర్ ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాలకు రూపకల్పన చేసి ప్రతిష్ఠాత్మకంగా పల్లెల్లో పచ్చదనంతో వికసించి ఆహ్లాదం నింపాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామపంచాయతీలో ఒక పల్లె ప్రకృతి వనాలను, విలేజి పార్కులను ఏర్పాటు చేశారు. వీటికోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున లక్షల్లో నిధులు కేటాయించి పార్కులను ఏర్పాటు చేసి వాటి సంరక్షణకు ఖర్చు చేసింది. మండల స్థాయి అధికారులు పంచాయతీ శాఖ నిర్లక్ష్య ధోరణిలో ఉంటూ పార్కులపై పట్టింపే లేదన్నట్టుగా గాలికి వదిలేశారు. ఆళ్లపల్లి మండల పరిధిలోని రామంజిగూడెం, పాతూరు, నడిమిగూడెం, పలు గ్రామపంచాయతీలోని పల్లె ప్రకృతి, విలేజి పార్కులపై పట్టింపే లేకపోవడంతో కొన్నిచోట్ల చెట్లు ఎండిపోయి, పల్లె ప్రకృతి వనాలు పిచ్చి మొక్కలతో ఏపుగా పెరిగి దర్శనమిస్తున్నాయి. బోడాయికుంట డంపింగ్ యార్డులో పచ్చని మొక్కలే కనిపించడం లేదు, విలేజి పార్కులకు రక్షణ కరువై పశువులకు దాపరిస్తున్నాయి. సాయంత్రం సమయంలో సెలవు రోజుల్లో పకృతి వనాల్లో పిల్లలు పెద్దలు చేసే సందడి అంతా ఇంత కాదు. వీటి నిర్వహణ బాధ్యతలను పంచాయతీలకు అప్పగించింది. కానీ... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటి నిర్వహణ గాలికి వదిలేసింది. మండలంలోని పల్లె ప్రకృతి వనాలు చెత్త చెదారంతో దర్శనమిస్తున్నాయి. మొక్కలకు నీరు అందక ఎండిపోతున్నాయి. పిచ్చి మొక్కలకు నిలయంగా మారి విష పురుగులు పాములు అవసాలు ఏర్పరచుకున్నాయి. లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి, విలేజి పార్కులను పట్టించుకోకపోవడంతో నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, గ్రామపంచాయతీ అధికారులు వీటి నిర్వహణను పాటించుకోవాల్సి ఉండగా.. అటువైపు కన్నెత్తి చూసే నాధుడే లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.









# మత్తుకు బానిసై. జీవితాన్ని కోల్పోవద్దు : సిఐ

**కారేపల్లి, జూన్ 27 (నినాదం న్యూస్):**

యువత మత్తుకు బానిసై జీవితాన్ని కోల్పోద్దని కారేపల్లి రూరల్ సిఐ తిరుపతిరెడ్డి అన్నారు. అదేవిధంగా డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభవాలపై విసృతంగా ప్రచారం నిర్వహించాలని సిఐ, తాహసిల్దార్, ఎస్సై, డాక్టర్లు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కారేపల్లి పోలీస్ స్టేషన్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో సిఐ తిరుపతిరెడ్డి, తహసిల్దార్ సంపత్ కుమార్, ఎస్సై రాజారాం, మండల వైద్యులు సురేష్, కళాశాల ప్రిన్సిపాల్ సింహాచలం, కస్తూరి భా యస్ఓ ఝాన్సీ సౌజన్య పాల్గొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ, డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీలో అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిఐ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాలను విసృతంగా ప్రచారం చేయాలన్నారు. డ్రగ్స్ ను అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. ఎవరైనా మాదకద్రవ్యాలు వాడుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.

**మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్సై రాజారాం**

మాదక ద్రవ్యాలతో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎస్సై రాజారాం అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం ఎస్సై రాజారాం మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వాడకం వల్ల ఆరోగ్యం పాడవడంతో పాటు చట్టప్రకారం శిక్షార్హులవుతారని అన్నారు. ఒకసారి మాదకద్రవ్యాలు అలవాటైతే బానిసలుగా మారుతారని తెలిపారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను పోషించాలన్నారు. మండలంలో ఉన్న ప్రతి జూనియర్, డిగ్రీ కళాశాలలో డ్రగ్స్, గంజాయి మొదలగు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను, చట్ట ప్రకారం పడే శిక్షలను వివరిస్తూ అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల లివర్, కిడ్నీ, నరాల వ్యవస్థ పూర్తిగా దెబ్బ తింటుందన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడిన వారు అధికంగా నిరాశ నిస్పృహలకు లోనవుతారని తెలిపారు. అసాధారణమైన ప్రవర్తన కలిగి ఉండటం జరుగుతుందని తెలిపారు.





## ఎరువుల దుకాణాల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**మెదక్ ప్రతినిధి జూన్ 27 ( నినాదం న్యూస్)**

మెదక్ జిల్లా చిలిపిచేడు మండలంలో అగ్రో రైతు సేవా కేంద్రం ఎరువుల దుకాణాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్లు మరియు గోదాంలోని ఎరువుల నిలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నావని ఎలాంటి కొరత లేదని తెలిపారు. జిల్లావ్యాప్తంగా యూరియా 10168 మెట్రిక్ టన్నులు, డి ఏ పి 704 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 4417 మెట్రిక్ టన్నులు, పొటాష్ 373 మెట్రిక్ టన్నులు, సూపర్ ఫాస్పేట్ 285 మెట్రిక్ టన్నులు అన్నీ కలిపి 15947 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు అగ్రో రైతుసేవా కేంద్రాలు డిసిఎంఎస్ కేంద్రాలు మరియు ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అందరు డీలర్లు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలని ఎరువుల నియంత్రణ చట్టం 1985 నియమ నిబంధనలు పాటిస్తూ, పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు. ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు, అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల కొరత లేకుండా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ గోవింద్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### దశదిన కర్మకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



**పెనుబల్లి, జూన్ 27 (నినాదం న్యూస్)**

బానోతు సీతారాములు దశదిన కర్మకు మండలంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రముఖులు హాజరయ్యారు. పెనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామానికి చెందిన శ్రీ చంద్ర చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు బానోతు జగన్ తండ్రి భానోతు సీతారాములు 17వ తేదీన మృతి చెందారు. వారి దశదినకర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సోమరాజు సీతారామారావు ,పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు మేకతొట్టి కాంతయ్య, బొర్రా కోటేశ్వరరావు, కుక్క శ్రీను, గోగినేని రమేష్, గోదా రామారావు, మల్లెల రాజా, చిలక బత్తుల చెన్నారావు, పాల్గొని బానోతు సీతారాములుకి నివాళ్లు అర్పించారు.

### 6న మెగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం : సిపిఎం

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్ 27 ( నినాదం న్యూస్)**

పేద, మధ్యతరగతి ప్రజలు హైదరాబాదు వెళ్ళకుండా ఖమ్మంలో జూలై 6న ఖమ్మం మంచికంటి హాల్ లో మెగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ , బివికె నాయకులు వై శ్రీనివాసురావు తెలిపారు. గురువారం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్లో మహిళా వాకర్స్ కు కరపత్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాష్ ప్రాజెక్ట్స్ వారి సౌజన్యంతో హైదరాబాద్ నుంచి భారీ వాహనం (బస్సు) ద్వారా క్యాన్సర్ నిర్ధారణ చేయబోతున్నట్లు పేర్కొన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్ టెస్ట్ లు నిర్వహిస్తున్నట్లు , కేవలం 40 సంవత్సరా లు దాటిన మహిళలు మాత్రమే కేన్సర్ టెస్ట్ లు జరుగుతాయి అని తెలిపారు. జూలై 6 శనివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత మెడికల్ క్యాంపు జరుగుతుంది అని తెలిపారు. మరిన్ని వివరాలకు 9866232511, 95736 91669 సెల్ నెంబర్ లను సంప్రది ంచాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు జె వెంకన్న బాబు, నాగేశ్వరరావు, గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్ను కలిసిన మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

**మల్కాజిగిరి, జూన్ 27(నినాదం న్యూస్)**



తెలంగాణలోని పలు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులతో ఎర్రబెల్లిలోని కేసీఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తో కలిసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో బిఆర్ఎస్ పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుందని, బిఆర్ఎస్ పార్టీ భవిష్యత్తులో తీసుకునేటువంటి నిర్ణయాలు, పలు విషయాలపై చర్చించినట్లు తెలిపారు.



### నేడు వరంగల్, హనుమకొండ జిల్లాలో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన

- మంత్రి కొండా సురేఖ మంత్రి సీతక్కతో కలిసి సన్నాహక సమావేశం

**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 27 (నినాదం న్యూస్)**

వరంగల్, హనుమకొండ జిల్లాల్లో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ మంత్రి సీతక్కతో కలిసి హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి సీఎంకు నివేదించనున్న పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు, భూగర్భ డ్రైనేజీ, రింగ్ రోడ్డు, కాళోజీ కళాక్షేత్రం, మామునూరు ఎయిర్ పోర్ట్, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, హనుమకొండ ఐడీఓసీ కార్యాలయంలో చేపట్టనున్న వనమహోత్సవం, మహిళాశక్తి కార్యక్రమం తదితర అంశాల పై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమాలోచనలు చేశారు. సీఎం పర్యటన నేపథ్యంలో ప్రోటోకాల్‌ను జాగ్రత్తగా పర్యవేక్షించడంతో పాటు, ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా పకడ్బందీగా వ్యవహరించాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు సత్య శారదా దేవి, పి ప్రావీణ్య, జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, పలువురు అధాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ నిర్మించాలి

- కేటీపిపి సీఈ వినతిపత్రం అందజేసిన విద్యుత్ ఉద్యోగులు
- టిజిపిఈ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల నిరసన



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 27 (నినాదం న్యూస్)**

తెలంగాణ జెన్కో ఆధ్వర్యంలోనే రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ నిర్మించాలని మండలంలోని చెల్పూర్ శివారులోని కేటిపిపి విద్యుత్ ఉద్యోగులు గురువారం చీఫ్ ఇంజనీర్ సిద్దయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. కేటిపిపి టిజిపీఈ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులంతా ఏకమై పెద్ద ఎత్తున ప్లాంట్ లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం రామగుండం ఆర్టిఎస్ బీ టీఎస్ జెన్కో కి చెందిన స్థలంలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ సింగరేణి ఆధ్వర్యంలో నిర్మించడానికి సన్నాహాలు చేస్తుందని.. దీన్ని టీఎస్ పిఈ జెఏసి ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఆర్టిఎస్ బి స్థానంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ టీఎస్ జెన్కో తరఫున నిర్మాణం చేపట్టినచో నిరుద్యోగ యువకులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీ పిఈ జెఏసి నాయకులు, ఇంజనీర్లు, కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తికి తోడ్పడాలి

- కేటీకే 18 ఇంక్లైన్ లో గైర్హాజరైన ఉద్యోగులకు కౌన్సిలింగ్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 27 (నినాదం న్యూస్)**

సింగరేణి ఉద్యోగులు విధులకు గైర్హాజరు కాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తికి తోడ్పడాలని కోరారు. మండలంలోని బస్వరాజుపల్లిలోని సింగరేణి 18 ఇంక్లైన్‌లో గురువారం విధులకు గైర్హాజర్ అయినటువంటి ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. ఉద్యోగులు తమ విధులను సక్రమంగా హాజరైతే కుటుంబానికి ఆర్థికంగా దోహద పడుతుందని, అదేవిధంగా సంస్థ లాభాల బాటలో ముందుకు వెళుతుందని తెలిపారు. విధులకు గైర్హాజరు కావడం వల్ల ఉద్యోగం నుండి డిస్మిస్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగులు గైర్హాజరు కాకుండా విధులకు హాజరైతే సంస్థ రక్షణతో కూడిన ఉత్పత్తితో ముందుకెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమములో మేనేజర్ లు భానుప్రసాద్, రాంబాబు, సంక్షేమ అధికారి సాయికృష్ణ, పిట్ సెకరెటరీలు శంకర్, రాజేష్, పిఎ కిరణ్ తదితరు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అది అధినేత కేసీఆర్ ను కలిసిన రాము యాదవ్

**మల్కాజిగిరి, జూన్ 27(నినాదం న్యూస్)**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఎర్రవెల్లి లోని వారి నివాసంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తో కలిసి మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాము యాదవ్ మాట్లాడుతూ పలు నియోజకవర్గాలలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకుల తో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొనడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భవిష్యత్ కార్యాచరణ, పార్టీ రానున్న కాలంలో చేయనున్న భవిష్యత్తు కర్తవ్యాలపై చర్చించారని, భవిష్యత్ లో బిఆర్ఎస్ కు మంచి రోజులు వస్తాయని, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధైర్య పడవద్దని, కష్ట కాలంలో పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని, పలు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.

## కరెంట్ షాక్ తో రైతు మృతి

**కేసముద్రము, జూన్ 27, (నినాదం న్యూస్)**



విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన కేసముద్రం మండలంలో చోటుచేసుకుంది. తాళ్ళపూసపల్లి గ్రామానికి చెందిన రైతు వాలేరు ప్రకాష్ (40) గురువారం నాడు వ్యవసాయ బావి దగ్గర పొలంనారు మడికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. ఈక్రమంలో మోటర్ నడవనందున విద్యుత్ ట్రాన్స్ఫారం నుంచి వచ్చిన సర్వీస్ వైర్‌ను సరి చేసే క్రమంలో కరెంట్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య సరోజన,కుమారులు నాగేష్,బిష్మంత్ లు ఉన్నారు. ఈ సంఘటనతో తాళ్లపూసపల్లి గ్రామంలో విషాదం ఛాయలు నెలకొన్నాయి.

## ప్రభుత్వ స్కూల్‌కు ప్రింటర్ బహుకరణ

**చేవెళ్ల జూన్ 27(నినాదం న్యూస్):** విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ముఖ్యమని ప్రముఖ న్యాయవాది గౌండ్ల కృష్ణ గౌడ్ అన్నారు. గురువారం చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలో ని జిల్లా జిల్లా పరిషత్ ప్రభుత్వ స్కూల్ లో తన వంతు సాయంగా ప్రింటర్ ను ప్రముఖ న్యాయవాది బీజేపీ మండల ఉపాధ్యక్షుడు గౌండ్ల కృష్ణ గౌడ్ బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల కొరకు విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని అదేవిధంగా విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి మన స్కూలుకు మన గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు లోవ లక్ష్మీ గారు మాట్లాడుతూ మా స్కూల్ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించి మమ్ములను ప్రోత్సహిస్తున్న న్యాయవాది కృష్ణ గౌడ్‌కి స్కూల్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో ప్రధా ప్రధానోపాధ్యాయులు లోవ లక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోగం నరేందర్, దర్శన్ గౌడ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం

### - ఎక్కడి చెత్త అక్కడే

### - కంపు కొడుతున్న డ్రైనేజీలు

**పొంచి ఉన్న సీజనల్ వ్యాధులు**





**కాటారం, జూన్ 26 (నినాదం న్యూస్) :** కాటారం మండలంలో పారిశుధ్య సేవలు నామ మాత్రంగా మారాయి. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో కార్యదర్శులు తమ బాధ్యతను విస్మరిస్తున్నారు. దీంతో ఎక్కడ చెత్త అక్కడే అన్నట్లుగా మారింది. అసలే వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు పొంచి ఉన్నాయి. అస్తవ్యస్తంగా మారిన పారిశుధ్యం ఇలాగే కొనసాగితే సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉందని పలు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాటారం మండలంలో 24 పంచాయతీలున్నాయి. వీటి పరిధిలో 54 గ్రామాలున్నాయి. పారిశుధ్య సేవలకు గానూ 116 మంది కార్మికులున్నారు. కాగా కాటారం మండల కేంద్రంలోని పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచి కంపు కొడుతున్నాయి. మరోవైపు నివాసాల మధ్య నీటిమడుగులు దోమలకు నిలయంగా మారాయి. పందులు, పశువులు వాటిలో దొర్లుతూ అశుభ్రతను పెంచుతున్నాయి. మరోవైపు వీధుల్లో చెత్తాచెదారం పేరుకు పోతోంది. దాదాపు అన్ని వార్డుల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. స్థానిక పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడంతో మండల కేంద్రంలోనే సమస్య నెలకొంది. పారిశుద్ధ్య కార్మికులు 44 మంది ఉన్న కాటారంలోనే పారిశుధ్య సేవలు గాడి తప్పగా ఇక గ్రామాల్లో పరిస్థితి చెప్పనక్కర్లేదు.

**మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఇంతకంటే అధ్వాన పరిస్థితి**

గ్రామాల్లోని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. మొత్తం పారిశుద్ధ్య సమస్య మాత్రం అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి. మండల కేంద్రంలోనైతే పరిస్థితి దారుణంగా ఉంది. రోజూ చెత్త సేకరిస్తున్నామని చెబుతున్న ఎక్కడి గొంగడి అక్కడే అన్నట్టు ఉంది. కాటారంలోని దుకాణాల సముదాయాలతోపాటు కాలనీల్లోనూ చెత్తాచెదారం కుప్పలుతెప్పలుగా పేరుకుపోతోంది. గతంలో వేలాది రూపాయలు ఖర్చు చేసి పంచాయతీ అధికారులు చెత్త కుండీలు ఏర్పాటు చేసిన వీటి నిర్వహణ సరిగ్గా లేక నిరుపయోగంగా మారాయి. కాటారంలోని అయ్యప్ప ఆలయ వీధి, హమాలీ వీధిలో జనావాసాల మధ్య నీరు నిల్వ ఉండడంతో కాలనీవాసులు రోగాలభారిన పడుతున్నారు. గతేడాది ఈ కాలనీవాసులు మలేరియా, డెంగీ జ్వరాలు భారిన పడ్డాడు. అయితే మళ్లీ అదే పరిస్థితి పున రావృతమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రధాన వీధుల్లో డ్రెయినేజీ నీరు రోడ్లపైనే పారుతోంది. ఫాగింగ్, డ్రెయినేజీల్లో దోమల స్ప్రేలు, క్లోరినేషన్ చర్యలు చేపట్టాల్సి ఉండగా ఇంత వరకు ఆ దిశగా ప్రయత్నాలు జరుగలేదు.

**పారిశుధ్య సమస్య పరిష్కరిస్తాం : ఎంపిఒ**

గ్రామాల్లోని పారిశుధ్య సమస్య పరిష్కరిస్తాం. జనావాసాల మధ్య నిల్వ ఉన్న మురుగు నీటిని త్వరలోనే తొలగిస్తాం. సీజనల్ వ్యాధులు సోకకుండా తగు చర్యలు తీసుకుంటాం.

## మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన

- వ్యసనాలకు దూరంగా ఉండండి : ఎస్సై అభినవ్

**కాటారం జూన్ 27 (నినాదం న్యూస్)**



యువత వ్యసనాలను దూరంగా ఉండాలని ఎస్ఐ అభినవ్ సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారంలో జూనియర్ కళాశాల ఐటిఐ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి మాట్లాడుతూ విద్యార్థులు దుర్వ్యసనాలకు దూరంగా ఉండి బాగా చదువుకుని భవిష్యత్తులో మంచి ఉన్నతంగా ఎదగాలని అన్నారు. ప్రభుత్వ వైద్యశాల హెల్త్ సూపర్ వైసర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా మానసికంగా తీవ్ర ప్రభావం చూపుతోంది అని అన్నారు. ఎస్సై అభినవ్ మాట్లాడుతూ పల్లెలకు కూడా మత్తు పదార్థాలు విస్తరించాయని, కళాశాల విద్యార్థులే కాకుండా పాఠశాల విద్యార్థులు కూడా గంజాయి లాంటి మాదక ద్రవ్యాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మాదక ద్రవ్యాలను ఎవరైనా వాడిన, సరఫరా చేసిన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యార్థి దశలోనే చట్ట పరమైన కేసులలో ఇరుక్కునట్లయితే భవిష్యత్తులో చాలా కష్టాలు ఉంటాయని,కాబట్టి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు సమ్మయ్య, సతీష్, షకీల్ ఖాన్, శ్రీధర్, రజిత, సుజాత వైద్య సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### జేఏసీ ఆధ్వర్యంలో

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఘనంగా సన్మానం



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 27 (నినాదం న్యూస్)**

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు గ్రేటర్ వరంగల్ బాలసముద్రం హనుమకొండ లోని హరిత హోటల్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర నాయకుడు తెలంగాణ కొమురయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు అరెస్టులు కేసులు, జైలుకు పోయి నష్టపోయి, అనారోగ్యాలకు గురై ఉద్యమకారుల కుటుంబాలు బిచ్చం ఎత్తుకుంటున్నా రని, 69 మంది బతికున్న ఉద్యమకారులు, ఉద్యమకారులు కానీ మల్లి దశ ఉద్యమకారులు గాని, ఇప్పుడు బతికున్న ఉద్యమకారులకు స్వతంత్ర సమరయోధుల పెన్షన్ , గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఎమ్మెల్సీ మల్లన్నకు వినతి పత్రము ఇచ్చినారు. ఉద్యమకారుల కుటుంబాలు బాధలు విన్నపించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యమ నాయకుడు పాలకుర్తి నియోజకవర్గం నాయకుడు సోమన్న, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ ఉద్యమ నాయకుడు డాక్టర్ పెరుమళ్ళ రామకృష్ణ,, రౌతు శ్రీను, జగన్, సతీష్, యాకేందర్ గౌడ్, వంగ అయిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క ఉద్యోగి అప్రమత్తంగా ఉండాలి

- జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

**శేరిలింగంపల్లి, (నినాదం న్యూస్):**

ఈ వర్షాకాలం పూర్తయ్యే వరకు సంబంధిత విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల రాకపోకలకు ఏమాత్రం ఆటంకం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, వర్షాకాలం నేపథ్యంలో జోన్ వ్యాప్తంగా ఎక్కడా ముంపు సమస్యలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని శేరిలింగంపల్లి జడ్సీ ఉపేందర్‌రెడ్డి క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయటం ద్వారా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఇటీవల శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్‌రెడ్డి గురువారం ఇంజనీరింగ్, బయోడైవర్సిటీ, సానిటేషన్, విద్యుత్ విభాగాల అధికారులతో కలిసి శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని నెక్టార్ గార్డెన్, త్రిషూల్ గ్రాండ్, బయో డైవర్సిటీ, నెక్టార్ గార్డెన్, లింగంపల్లి ఆర్‌యూబీ , బయో డైవర్సిటీ కూడలి ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వర్షాలకు నీరు నిలిచే ప్రాంతాలను , అక్కడ చేపడుతున్న బాక్స్ డైన్లు సహా ఇతర నిర్మాణాలను జడ్సీ పరిశీలించారు. అనంతరం జడ్సీ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. నాలాల్లో డీసిల్టింగ్ చేపట్టడంతో పాటు మ్యాన్ హోళ్లు నాలా వంతెనల వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. వరద నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న ఆక్రమణలను తొలగించాలని, విద్యుత్ స్తంబాలను షిఫ్ట్? చేయాలని అధికారులను ఆదేశించారు. వరద మళ్లింపు నిర్మాణ బాక్స్ డైన్లు , ఇతర నిర్మాణ పనులను పూర్తి చేయటంలో జాప్యం చేయవద్దని జడ్సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈదురు గాలులు సహా ఇరత కారణాలతో రహదారులపై పడే చెట్లను, ఇతర గ్రీన్ వేస్ట్?ను వెంటనే తొలగించాలని స్పష్టం చేసారు. జడ్సీ వెంట డీసీ రజనీకాంత్‌రెడ్డి, ఎస్ఈ శంకర్ , ఈఈ శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక ఏసీపీ మెహ్రా, వైద్యాధికారి డాక్టర్ నగేష్ నాయక్ , డీఈ, ఏఈ , ఇతర అధికారులు ఉన్నారు.




## హెల్పింగ్ హాండ్స్ వారి హెల్ప్

- మృతుడి కుటుంబానికి 100 కి లోల బియ్యం అందజేత

**కేసముద్రము, జూన్ 27, (నినాదం న్యూస్)**

కొన్ని రోజుల క్రితం మరణించిన కాటి వీరయ్య కుటుంబానికి ఇంటికన్నె హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 కేజీల బియ్యాన్ని గురువారం అందజేశారు. గ్రామంలో ఎలాంటి కార్యక్రమాలు అయినా ముందుండి సొంత కుటుంబం లెక్క ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు నలమాస సందీప్ ఉపాధ్యక్షుడు షరీఫ్ ప్రధాన కార్యదర్శి బొల్ల హరీష్ సహాయక కార్యదర్శి గందసిరి మల్లేష్ డైరెక్టర్స్ మధురకోల నరేష్ గడ్డి సంతోష్ కోతి సాయిరాం దొమ్మటి శ్రీకాంత్ గంధసిరి రామ్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్మికులకు కిట్స్‌ను అందజేత



**కుత్బుల్లాపూర్, జూన్ 27 (నినాదం న్యూస్)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ రామకృష్ణారావు, ప్రజాప్రతినిధులతో కలిసి మున్సిపల్ కార్మికులకు వర్షా కాలం దృష్ట్యా వారి భద్రతకు రెయిన్ కోర్ట్స్,బూట్లు, సబ్బులు,యూనిఫామ్స్,కొబ్బరి నూనె,టార్చ్ లైట్,టవల్,వంటి సామగ్రితో కూడిన కిట్స్‌ను కార్మికులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,కాసాని సుధాకర్ ముదిరాజ్,గంగెయ్యల శ్రీనివాస్ యాదవ్,లక్ష్మీ కుమారి,సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్,సురేందర్ యాదవ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళి అర్పించిన : అల్లం నాగేశ్వరరావు

**కేసముద్రం జూన్ 27 (నినాదం న్యూస్)**

కేసముద్రం పట్టణం బ్రహ్మగారి తండాకి చెందిన గుగులోత్ వీరు అనారోగ్యంతో మృతి మృతిచెందగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రగాఢ సానుభూతి తెలిపిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావువారితోపాటు అల్లం గణేష్, తరాల సుధాకర్, బాదవత్ శంకర్, బదవత్ సుమన్, శ్రీను,సేవల్,సుమన్, మహేష్, అరుణ్, రాకేష్, తదితరులు ఉన్నారు.

# జీవకోటికి హాని కలిగించే మైనింగ్ మాకొద్దు

- ముక్తకంఠంతో వ్యతిరేకించిన అంతరం గ్రామస్తులు - ప్రజాభిప్రాయం మేరకే మైనింగ్ కు అనుమతులు నిలిపివేయాలి
- రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి

**చేవెళ్ల, జూన్27 (నినాదం న్యూస్):లి**

పర్యావరణానికి ప్రజలకు జీవకోటికి హాని కలిగించే మైనింగ్ తవ్వకాలను అనుమతులు ఇవ్వద్దని అంతారం గ్రామస్తులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని, ప్రజల అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకుని మైనింగ్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వకూడదని, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చూపుల సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 185లో 26 ఎకరాల 36 గుంటలలో యస్ఆర్ మినరల్స్ సంస్థ వారు మైనింగ్ కోసం దరఖాస్తు చేశారు. దీనిపై మైనింగ్ ప్రాంతంలో గురువారం బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. చేవెళ్ల ఆర్డీవో సాయిరాం అధ్యక్షతన ఎన్విరాన్మెంటల్ ఈఈ శ్రీవాస్తవ, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల తహశీల్దార్ కృష్ణయ్య, చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రజాభిప్రాయ సేకరణలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు మైనింగ్ తవ్వకాలను తీవ్రంగా వ్యతిరేకించారు. 'మాకొద్దు ఈ మైనింగ్' అంటూ గ్రామ ప్రజలు నినాదాలు చేస్తూ ప్లకార్డులు పట్టుకొని ఆందోళన చేపట్టారు. ఇప్పటికే అనుమతించిన మైనింగ్ లీజులు కూడా రద్దు చేయాలని అధికారులను కోరారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మైనింగ్ అనుమతులు ఇవ్వడం వల్ల ఇక్కడి ప్రాంతమంతా కలుషితమవుతుందని, అటవీ సంపదకు, పశువులు, గొర్రెలు, మేకల మేతకు ఇబ్బంది కలుగుతుందని, మైనింగ్ ఏర్పాటు చేస్తే పర్యావరణానికి పంటపొలాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. మైనింగ్ తవ్వకాలతో భవిష్యత్తులో గ్రామం ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. కావున మైనింగ్ అనుమతులు ఇవ్వవద్దని హెచ్చరించారు. అనంతరం అధికారులకు గ్రామ సభ ద్వారా తీర్మాణాలు చేసిన పత్రాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఆర్డీవో సాయిరాం మాట్లాడుతూ.. యస్ఆర్ మినరల్స్ మైనింగ్ కోసం ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామ ప్రజలు తెలిపిన నివేదికలను పర్యావరణ అనుమతుల కోసం ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. మైనింగ్ చేస్తే గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, గ్రామ ప్రజలు మైనింగ్ వద్దని తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు, దాని ప్రకారమే మైనింగ్ కు అనుమతులు ఇవ్వదని, అనుమతులిస్తే ఒప్పుకోనేది లేదని, గ్రామ ప్రజల అభిప్రాయాలను లెక్కచేయకుండా కాదని అనుమతులు ఇస్తే హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. సీపీఎం నాయకుడు దేవేందర్ మాట్లాడుతూ.. అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ నామవ ాత్రంగా నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే కొనసా గుతున్న మైనింగ్ లో లాటరైట్ తర్వాత బసల్ట్ తవ్వకాల కోసం పర్యావరణ అనుమతుల నిమిత్తం రెండేళ్ల క్రితం ఇదే మాదిరిగా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. గ్రామ ప్రజలంతా ముక్తకంఠంతో బసల్ట్ తవ్వకాలకు ఏలాంటి అనుమతులు ఇవ్వవద్దని తెలిపారు. కానీ ప్రజల అభిప్రాయాలను లెక్కచేయకుండా మైనింగ్ నిర్వహకులు బసల్ట్ తవ్వకాలు ఎలా జరుపుతున్నారో అధికారులు చెప్పాలని ప్రశ్నించారు. మళ్లీ కొత్తగా మైనింగ్ ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. గ్రామ ప్రజల అభిప్రాయాలను కాదని అనుమతులు ఇస్తే ఊరుకునేది లేదని, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనూష, గ్రామ మాజీ సర్పంచ్ సులోచన అంజన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ బాబు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# దేశ వ్యాప్తంగా జూలై 1 నుంచి నూతన చట్టాలు అమలు

- చట్టాలను అమలు పరుచుటకు సంసిద్ధంగా ఉండాలి
- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్






**కరీంనగర్, జూన్ 27(నినాదం న్యూస్ )**
కరీంనగర్ పోలీస్ కమీషనరేట్లోని కాన్ఫరెన్స్ హాలునందు గురువారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా డీజీపీ రవిగుప్తా ఐపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన చట్టాల అమలుకై ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ నందు పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తో సహా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన చట్టాల అమలు పై పలు కీలక అంశాలను చర్చించారు.ఐపీసీ1860 కి బదులుగా భారతీయ న్యాయ సంహిత 2023. సి.ఆర్.పి.సి. 1973 బదులుగా భారతీయ నాగరిక్ సురక్షసంహిత 2023. ఇండియన్ ఎవిడన్స్ యాక్ట్ 1872 బదులుగా భారతీయ సాక్ష్య అధినియం 2023. లు అమల్లోకి రానున్నాయని రాష్ట్ర డీజీపీ రవి గుప్తా ఐపీఎస్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమ అనంతరం పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి కమిషనరేట్ పోలీసు అధికారులతో పలు అంశాలపై చర్చించారు. జులై నెలనుండి జరగబోయే నేరాలకు మారిన చట్టాలకు అనుగుణంగా కేసులు నమోదు చేయాలన్నారు. అన్నీ పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓ. లు బాధ్యతతో విధిగా నూతన చట్టాలను అమలు చేయాలన్నారు. అమలు చేయబోవు నూతన చట్టాలపై ఏర్పడే సందేహాలను నివృత్తి చేసుకుంటూ సరైన సెక్షన్లను ప్రయోగించాలన్నారు. నేరస్థులు తప్పించుకొనుటకు వీలులేకుండా, భాదితులకు న్యాయం జరిగేలా పకడ్బందీగా నూతన చట్టాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎ. లక్ష్మీనారాయణ, ఏసీపీలు శ్రీనివాస్, నరేందర్, శ్రీనివాస్ జి , విజయకుమార్, కాశయ్య లతో పాటు జిల్లాలోని అన్ని విభాగాల ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ వెల్ఫేర్ శ్రీధర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**-హాజరైన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 27 (నినాదం న్యూస్) :** నగరంలోని కోటగల్లి శంకర్ భవన్ ప్రభుత్వ పాఠశాల, దుబ్బ హై స్కూల్ లలో ధన్ పాల్ లక్ష్మీ భాయ్ విఠల్ గుప్తా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొని ఒకటో తరగతి నుండి ఐదో తరగతి తదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతు నగరంలో ఉన్న అన్ని ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలకు తన ట్రస్ట్ ద్వారా ఉచితంగా పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని, గత 20 ఏళ్లుగా తన ట్రస్ట్ అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అర్బన్ లో నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నదే తన లక్ష్యం అని, ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ స్కూల్స్ తో పోటీ పడుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత శిఖిరాలు సాధించిన వారు ఎంతో మంది ఉన్నారని భారత దేశ ప్రధాని నరేంద్రమోదీ ,సత్య నాదెండ్ల , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇలా ఎందరో ఉన్నత శిఖిరాలు సాధించిన మహానుభావులను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అవరోదించాలని అన్నారు. విద్య ఒక్కటే మనిషి తలరాతను మారుస్తుందని చిన్నప్పటినుండే ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని పెట్టుకొని గొప్ప స్థాయికి వెళ్లి కన్న తల్లితండ్రులకు, ఇందూర్ గడ్డకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. నగరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, విద్యరంగా సమస్యలను తప్పకుండ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ , ఎంఈఓ రామారావు ,స్థానిక కార్పొరేటర్ బంటు వైష్ణవి, రాము , ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టార్ రాంచందర్ గైక్వాడ్ గారు , హై స్కూల్ హెచ్ ఎం వసుదేవరావు , బిజెపి సీనియర్ నాయకులు బద్దంకిషన్ , ఎడ్ల బాలక%-%ష్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మెసెంజర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 27 (నినాదం న్యూస్) :** విద్యాశాఖలోని సమగ్ర శిక్ష అభియాన్లు మండల విద్యా వనరుల కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఇరవై రెండు సంవత్సరాల నుంచి చాలీచాలని జీతంతో కాలం వెల్లదీస్తున్నారని వెంటనే వీరి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త కు వినతి పత్రం అందజేశారు. గురువారం కోట గల్లి పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే ధన్ పాల్ కు తెలంగాణ రాష్ట్ర మండల విద్యా వనరుల కేంద్రం మెసెంజర్ యూనియన్ గంగాధర్, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అప్సర్ లు వినతిపత్రం సమర్పించారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. 22 సంవత్సరాల నుంచి 11, 050 రూపాయలు వేతనం పొందుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మినిమం టైమ్స్ స్కేల్ అమలు చేయాలని, నైట్ వాచ్మెన్, స్వీపర్ పోస్టులను మంజూరు చేయాలని వారు కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రామచందర్ గైక్వాడ్. మెసెంజర్ యూనియన్ ల సభ్యులు ఉన్నారు.

## గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని వినతి



**మంథని టౌన్ జూన్ 27 (నినాదం న్యూస్) :**
మంథని పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థులకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా మరొక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థి నాయకుడు బెజ్జంకి దిగంబర్ గురువారం మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రి రమా సురేష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.గ్రంథాలయంలో పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపాదన తోపాటు మానసిక అభివృద్ధి జరుగుతుందని పుస్తకాలు జ్ఞానబండాగారాలై ఉన్నప్పటికీ అన్ని పుస్తకాలను సేకరించడం అధిక ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కాబట్టి ఇందుకు చక్కటి పరిష్కారమే గ్రంథాలయం ఇంతటి విశిష్టత ఉన్న గ్రంథాలయాలు మంథనిలో ఒకటి మాత్రమే ఉందని మరొకటి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేయాలని ఆమెను కోరారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రం అందజేత**



**అల్వాల్, జూన్ 27( నినాదం న్యూస్) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ గారిని మర్యాద కపూర్వకంగా కలిసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గం లోని సమస్యలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలైన అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ల కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని, నూతన లైబ్రరీ కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని, అల్వాల్ లోని పాత లైబ్రరీ భవనాన్ని పునర్నిర్మాణం చేయాలని, అల్వాల్ ముదిరాజ్ సంఘం కొరకు ప్రభుత్వ స్థలం కేటాయించినా ఆ స్థలం వాళ్లకు అందజేయలేదని, మల్కాజిగిరి డివిజన్లోని ఎంఎంటీఎస్ రెండో ఫేస్ లో ఇండ్లు కోల్పోయిన వాళ్లకి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటివరకు ఇయ్యలేదని, మల్కాజిగిరి నియోజకవర్గం లో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, అల్వాల్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ బేగంపేట్ నుండి అల్వాల్ లోనే పెట్టేలా చర్యలు తీసుకోవాలని, వాజ్పేయి నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ ఇంటర్ కాలేజీల సమస్యలు పరిష్కరించాలని, స్మశాన వాటికల సమస్యలు పరిష్కరించాలని, నూతనంగా నిర్మించబోయే తుర్కపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి సంబంధించి భూ సేకరణ సమస్యను పరిష్కరించాలని, మల్కాజ్గిరి నియోజకవర్గంలోని చెరువులు కబ్జాలు కాకుండా చర్యలు తీసుకోవాలని ఇలా అనేకమైన అంశాలు కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వెళ్లారని, కలెక్టర్ గౌతమ్ గారు కూడా సానుకూలంగా స్పందించి వీలైన తొందర్లోనే సమస్యలన్నీ పరిష్కారం కోసం కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారికి కలెక్టర్ తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ కిషోర్, మేకల రాము యాదవ్, ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్దం పరుశురాం, జీ కే హనుమంతరావు, జేఏసీ వెంకన్న, అరుణ్ రావు, కరమ్ చంద్, డొల్లి రమేష్, ఢిల్లీ పరమేష్, మధు సుధన్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, తులసి సురేష్, బాలకృష్ణ, సతీష్, తుపాకుల జనార్దన్, బైరి అనిల్, మోసిన్, ప్రభాకర్, మల్లేష్ గౌడ, తినకరన్ మరియు మల్కాజిగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గంలోని వివిధ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మారంలో ధరణి మహిళా క్లబ్ ఏర్పాటుకు వినతి



**ధర్మారం జూన్ 27 ( నినాదం న్యూస్):**
లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలోని డాక్టర్ భాస్కర్ మదేకర్ రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండ వేణుమూర్తి ని ఈరోజు జోన్ చైర్మన్ డాక్టర్ కామని శ్రీనివాస్ ,రీజినల్ సెక్రటరీ పుచ్చకాయల మునీందర్ రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి. ధరణి మహిళ క్లబ్ ఆధ్వర్యంలో ధర్మారంలో విజన్ సెంటర్ ఏర్పాటుకు అనుమతి కోరుతూ విజ్ఞాపన పత్రం అందజేశారు. గౌరవ చైర్మన్ సానుకూలంగా స్పందించి విజన్ సెంటర్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జరిగింది.. జులై 1న ధర్మారం లోని సూర్య ఆదిత్య నర్సింగ్ హోమ్ నందు విజన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ధర్మారం, వెలగటూర్, ఎండపల్లి, పాలకుర్తి, జూలపల్లి, గొల్లపల్లి, పెగడపల్లి మండలాల ప్రజలకు ఈ విజన్ సెంటర్ అందుబాటులోకి రాబోతుంది. ఇక్కడే కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు అవసరమైనచో ఉచితంగా రేకుర్తి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ,ధర్మారం ధరణి మహిళ క్లబ్ పక్షాన, రీజియన్ తరుపున రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి కి ధన్యవాదాలు తెలిపారు.

## సూపరింటెండెంట్‌గా గైని గంగారాం బాధ్యతల స్వీకరణ



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 27 (నినాదం న్యూస్) :**
నీటిపారుదల శాఖ నిజామా బాద్ సర్కిల్ ఎస్ఈ కార్యాలయ సూపరింటెండెంట్ గా గైని గంగారాం గురువారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు డిఈఈ ఖీమ్యా నాయక్ ను కలిసి ఆయన జాయినింగ్ లెటర్ అందించారు. ఇరిగేషన్ ఎస్ఈ కార్యాలయ నూతన సూపరింటెండెంట్ గా నియమితులైన గైని గంగారంను వివిధ సంఘాల పక్షాన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉద్యమంలో రాజకీయ జెఎసి జిల్లా కన్వీనర్ గా, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడిగా గైని గంగారాం చేసిన కృషిని గుర్తు చేసి, ప్రశంశలు కురిపించారు. ప్రస్తుతం టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సేవలందిస్తున్న గైని గంగారాం రానున్న రోజుల్లో మరింతగా ఎదగాలని, ఉద్యోగ ధర్మంలో మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. తనపై అభిమానంతో తనను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి గైని గంగారాం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ వెంకట్ రెడ్డి



**తుంగతుర్తి,జూన్ 27(నినాదం న్యూస్):**
సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగారం ఎస్ఐ పి.వెంకటరెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామంలో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ మోసగాళ్లు అనేక రకాల కంపెనీల పేరుతో మోసపూరిత మెసేజ్ లు పంపించి ప్రలోభాలకు గురి చేసి మీ అకౌంట్ లో ఉన్న డబ్బులు మొత్తం ఖాళీ చేస్తారని అన్నారు.అనుమానస్పద వ్యక్తులు ఫోన్ చేసినప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని ఎవరికీ ఓటిపి చెప్పకూడదని సూచించారు.ఫోన్ నెంబర్ల పైన లాటరీ తగిలిందని చెప్పి మోసం చేయడానికి చూస్తారని వారిని గుర్తించి వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట రాములు,కానిస్టేబుల్ నారాయణరెడ్డి,హోంగార్డు వీరన్న ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**కోదాడ,జూన్ 27(నినాదం న్యూస్):**



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన అనంతగిరి మండలం వసంతాపురం ఆవాస గ్రామమైన తెల్లబండ తండాలో గురువారం చోటు చేసుకుంది ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. తెల్ల బండ తండాకు చెందిన భానోత్ సోమ్లు (50) వసంతపురం గ్రామంలో ఆములూరి రామయ్య మామిడి తోటలో ఉన్నటువంటి ఫెన్సింగ్ వైర్ కు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు మృతుడి పెద్ద కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## విద్యారంగంలో విశేష కృషి చేసిన సాన్వి డిఫెన్స్ అకాడమీ కళాశాల

- వివిధ రంగాల్లో ఉన్నతి సాధించిన వ్యక్తులకు స్ఫూర్తి పురస్కారాలు అందజేత
- డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకులు వైద్యుల మధుకర్ రెడ్డి



**కరీంనగర్, జూన్ 27(నినాదం న్యూస్ ):**
తెలంగాణ బాషా సంస్కృతిక శాఖ సౌజన్యం తో వసుంధర విజ్ఞాన వికాస మండలి - సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం హైదరాబాదులోని రవీంద్ర భారతి లో జరిగిన ఆ సంస్థ 31 వ వార్షికోత్సవం పురస్కరించుకొని సంస్థ వ్యవస్థాపకులు వైద్యుల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ఉన్నతి సాధించిన వ్యక్తులకు స్ఫూర్తి పురస్కారాలు అందజేశారు. అందులో భాగంగా విద్యారంగంలో విశేష కృషి చేస్తూ ఉమ్మడి జిల్లాలో విద్యాసంస్థలు నెలకొల్పి ప్రముఖ సాన్వి జూనియర్ కళాశాల డిఫెన్స్ అకాడమీ ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందిస్తూ, డిఫెన్స్ రంగంలో విద్యార్థులు ఉద్యోగాలు సాధించే విధంగా శిక్షణ ఇస్తున్న విద్యావేత్త ఎర్రం శెట్టి మునిందర్ కు స్ఫూర్తి పురస్కారం ప్రముఖ విద్యావేత్తలు సాహితీ,సామజిక వేత్తలు శ్రీ వేద కుమార్ ఏనుగు నరసింహారెడ్డి మామిడి హరికృష్ణ,చదువు వెంకటరెడ్డి, కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.కార్యక్రమం లో కళాకారులు, రచయితలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ జీవితంలో ఆత్మ సంతృప్తినిచ్చేది పదోన్నతే

**కోదాడ,జూన్ 27(నినాదం న్యూస్):**



ఉద్యోగ జీవితంలో పదోన్నతి ఆత్మ సంతృప్తిని కలిగిస్తుందని ఎల్ఎఫ్ ఎల్ హెచ్ఎం నందిపాటి సుధాకర్ అన్నారు. గురువారం అనంతగిరి మండలం గొండ్రియాల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఎం.డి హమీద్ స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి పై మోతి మండలం తుమ్మగూడెంకు వెళుతున్న సందర్భంగా నిర్వహించిన వీడ్కోలులో ఆయన మాట్లాడారు. చిన్నారులు ఉపాధ్యాయుడు పాఠశాలను వీడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావెల శ్రీనివాసరావు మల్లికార్జునరావు ఐ ఆర్ టి ఓంకారం విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో ప్రభాస్ ఫ్యాన్స్ హంగామా



**మంథని టౌన్ జూన్ 17 (నినాదం న్యూస్) :**
ప్రముఖ హీరో, రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన కల్కి సినిమా విడుదల సందర్భంగా మంథనిలో ప్రభాస్ ఫ్యాన్స్ గురువారం హంగామా చేశారు. అంకరి శివ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఫ్యాన్స్ కేక్ కట్ చేసి తమ అభిమాన హీరో ప్రభాస్ కటౌట్ కి పాలాభిషేకం చేసి తమ అభిమానం చాటుకున్నారు. ప్రభాస్ కు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్వాల్ సీఐకి బిజెపి నేతల సత్కారం

**అల్వాల్ జూన్ 27 ( నినాదం న్యూస్):**



ఉత్తమ పోలీస్ సేవ పథకం పొందిన అల్వాల్ సీఐ రాహుల్ దేవ్ భారతీయ జనతా పార్టీ నాయకులు అల్వాల్ పోలీస్ స్టేషన్లో ఘనంగా సత్కరించి స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ గౌడ్, తూప్రామ్ లక్ష్మణ్, మాచర్ల శ్రీనివాస్, అనిల్ కుమార్, శేఖర్, కృష్ణారెడ్డి, దండుగుల వెంకటేష్, గోపి, రవి కిరణ్ ,దేవయ్య మురళి ఆనంద్ మల్లికార్జున యాదవ్ అజిత్ సాయి ప్రదీప్ సుదర్శ నీ పద్మిని తదితరులు పాల్గొన్నారు

## అండర్ టెన్ జిల్లాస్థాయి చెస్ టోర్నమెంట్ విజేతగా జిల్లేపల్లి శర్వాన్

**మునగాల,జూన్ 27 (నినాదం న్యూస్):**



కోదాడలో జరిగిన మేకల అభినవ్ స్మారక అండర్ టెన్ జిల్లాస్థాయి చెస్ టోర్నమెంట్లో మునగాల మండలం తాడ్వాయి గ్రామానికి చెందిన జిల్లేపల్లి శర్వాన్ జిల్లాస్థాయి చెస్ టోర్నమెంటులో ద్వితీయ బహుమతి విజేతగా నిలిచారు జిల్లేపల్లి శర్వాన్ కోదాడలోని తేజ టాలెంట్ స్కూల్లో 4వ తరగతి జిల్లా స్థాయి చెస్ పోటీలో విజయం సాధించడం వలన వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్సీ వసతి గృహాలకు టెండర్లు ఖరారు

**-అదనపు కలెక్టర్ అరుణ శ్రీ**

**పెద్దపల్లి ప్రతినిధి ,జూన్ -27( నినాదం న్యూస్):**
ఎస్సీ వసతిగృహాలకు సంబంధించి టెండర్లు ఖరారు చేశామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తెలిపారు గురువారం జిల్లా కలెక్టరేట్ లో వసతి గృహాలకు సంబంధించి దాఖలైన టెండర్లను ఓపెన్ చేశారు. పెద్దపల్లి జిల్లాకు సంబంధించి ఎస్సీ వసతి గృహాలకు ఫుడ్ ప్రోవిజన్స్, కోడి గుడ్లు, చికెన్, పండ్లు, కూరగాయలు, స్వీపింగ్ శానిటేషన్, క్యాటరింగ్, డే అండ్ నైట్ వాచ్ మెన్ కు సంబంధించిన టెండర్లను అదనపు కలెక్టర్ టెండర్ దారుల సమక్షంలో ఓపెన్ చేసి ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీవో నాగైలేశ్వర్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మధుసూదన శర్మ పాల్గొన్నారు

## 30 కోట్ల నిధులతో పెద్దపల్లి పట్టణాభివృద్ధి

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 27 ( నినాదం):**



పెద్దపల్లి పట్టణాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి పట్టణం లోని 6,7 వార్డుల్లో గురువారం ఆయన అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో త్రాగు నీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. వానాకాలం మొదలు కావడంతో పట్టణంలో డ్రైనేజీ, త్రాగు నీటి సమస్యలపై అధికారులను, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. 7వ వార్డు ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్యను వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికీ తీసుకువెళ్ళారు. వార్డులో ఉన్న సమస్యలను తొందరలోనే పరిష్కరించాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్, ఏఈ, విద్యుత్ అధికారులు కలిసి కట్టుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డుల్లో ఉన్న సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు. దాదాపు రూ. 30 కోట్ల గా నిధులు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణల కోసం జూన్ నుండి జులై మొదటి వారంలో టెండర్లను పిలిచి ఆగస్టు మొదటి వారంలోనే పనులు మొదలు చేసేలా కృషి చేస్తామని అన్నారు. అమృత్ పథకంలో రూ. 22 కోట్లతో చేపట్టే పనులకు టెండర్లు నిర్వహిం చినట్లు తెలిపారు పట్టణంలో తాగు నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## కల్కి సినిమా విజయంతో అభిమానుల సంబరాలు

### -టపాసులు పేల్చి సంబరాలు చేసిన ప్రభాస్ అభిమానులు




**జమ్మికుంట, జూన్ 27 (నినాదం న్యూస్):**
ప్రభాస్ అభిమానుల ఎన్నో రోజుల నిరీక్షణకు తెర తీస్తూ గురువారం రోజున విడుదలైన కల్కి సినిమా విజయం సాధించడంతో అభిమానులు సంబరాలు చేసుకున్నారు.కల్కి సినిమా విడుదల సందర్భంగా సినిమా థియేటర్ వద్ద కేక్ కటింగ్ చేసి ప్రభాస్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం టపాసులు పేల్చి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ సినిమా అభిమానుల ఆలోచనలకు మించి సినిమా పెద్ద విజయం సాధించిందని అన్నారు.ఇలాంటి అధ్బుతమైన చిత్రాన్ని ప్రభాస్ కి అందించిన దర్శకుడు నాగ్ అశ్విన్ కి ప్రభాస్ అభిమానుల తరుపున ప్రత్యేక ధాన్యావధాలు తెలిపారు. అదేవిధంగా ఈ సినిమా కుటుంబం వచ్చి ప్రతి ఒక్కరు చూడదగ్గ సినిమా అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివాజీ, మండల ఉపాధ్యక్షులు రాంప్రసాద్ రెడ్డి, ఇల్లంతకుంట అధ్యక్షులు అనిల్, రమేష్,సంపత్, లక్ష్మణ్, హరీష్,రవి, వంశీ,కిషోర్, వరుణ్,సుమన్, అజయ్ మరియు అభిమానులు పాల్గొన్నారు.

## ముగిసిన తెలంగాణ క్రీడా పాఠశాలల ప్రవేశాల ఎంపిక పోటీలు



**కరీంనగర్, జూన్ 27(నినాదం న్యూస్):**
ఈ రోజు 4 వ తరగతి ప్రవేశాల కొరకు నిర్వహించి నటువంటి జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స్ కి ముఖ్య అతిది గా డిఈఓ జనార్ధన్, డీపీవో రవీందర్ హాజరు అయి జెండా ఊపి ప్రారంబించారు.జిల్లా స్థాయి సెలెక్షన్స్ కి వివిద మండలాల నుండి సెలెక్ట్ అయిన విద్యార్థిని, విద్యార్థులు సుమారు 80 మంది పాల్గొన్నారు. వీరికి జిల్లా స్థాయిలో 7 ఈవెంట్ ల లో పోటీలు నిర్వహించడం జరిగినది.ఇందులో మొదటగా వచ్చిన 20 మంది బాలురు ని 20 మంది బాలికలని మినిమమ్ మార్క్స్ 10 ని ఎంపిక చేసి జులై లో 8,12 వరకు హకీంపేట లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుంది మరియు కరీంనగర్ జిల్లా విద్యార్థిని, విద్యార్థులు జులై 8 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు రిపోర్ట్ చేయాలి రిపోర్ట్ చేసిన వారికి జులై 9 వ తేదీన ఉదయమ 8 గంటలకి పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బి. శ్రీకాంత్ రెడ్డి తెలియజేశారు.ఈ జిల్లా స్థాయి పోటీలలో సెక్రెటరీ వేణు గోపాల్ సీనియర్ కోచ్ ఇందిరా వ్యాయామ లు స్పోర్ట్స్ స్కూల్ ఉపాధ్యాయులు, కోచ్ లు, డిఎస్ఎ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓవైసీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలి..

### -బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్



**కరీంనగర్, జూన్ 27(నినాదం న్యూస్):**
హైదరాబాద్ పార్లమెంట్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఓవైసీ తన ఎంపీ ప్రమాణ స్వీకార సందర్భంగా పార్లమెంటు సాక్షిగా దేశ గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యవహరించి, జై పాలస్తీనా అనే నినాదాన్ని చేసి, విదేశాన్ని కీర్తించినందుకు ఆయన లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ డిమాండ్ చేశారు. గురువారం కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో ఉంటూ దశాబ్దాలుగా రాజ్యాధికారాన్ని ఏలుతున్న ఓవైసీ నిజస్వరూపం ఏంటో దేశ ప్రజలందరూ గ్రహించాలన్నారు. జై భారత్ అని ఏనాడు అని ఓవైసీ మతంతో మాత్రమే ముడిపడి ఉన్న ఫలస్తీన్ కు పార్లమెంటు సాక్షిగా జై కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఓవైసీ ఎంపీ అవ్వడానికి ఓటు వేసింది భారతీయుల ఫలస్తీనీయులా. అని ప్రశ్నించారు. ఫలస్తీనా మీద ఓవైసీకి ఎన్నెలేని ప్రేమ ఉన్నట్టు స్పష్టంగా అర్థమవుతుందని, అందుకే ఆయన పార్లమెంటు సభ్యత్వానికి తక్షణం రాజీనామా చేసి పాలస్తీన కు వెళ్లి అక్కడ పోటీ చేయాలన్నారు. జై పాలస్తీనా అన్నా ఓవైసీ దేశద్రోహి అని, దేశ రాజ్యాంగానికి నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నందున తక్షణం ఆయన పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ నిషేధిత గుట్కా అమ్మకాలపై జిల్లా పోలీసుల దాడులు!

### -2,56,850/- విలువచేసే సామగ్రి స్వాధీనం!



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిది జూన్ 27(నినాదం న్యూస్):**
జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు, గంజాయి అక్రమ రావాణాపై ఉక్కు పాదం మోపుతూ వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. అదేవిధంగా జిల్లాలో అసాంఘిక, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ గారు ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసు బృందాలు.. జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించడం జరుగుతుంది. ఈ దాడులలో భాగంగా ఈ రోజు తేది: 26.06.2024 నాడు జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు, కాగజ్నగర్ టౌన్ పోలీసుల కలిసి కాగజ్నగర్ పట్టణంలో 2,56,850 విలువచేసే గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. కాగజ్ నగర్ పట్టణంలో దుర్గ నగర్ లోని ఒక గోదాంలో ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను అమ్ముతున్నారన్న పక్క సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా అసవ గోడౌన్ లో ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు దొరికాయి. సంజయ్ కుమార్ అసవా గోవింద లాల్, 46 సంవత్సరాలు, కులం మార్వాడి, వృత్తి వ్యాపారం, కాగజ్నగర్ రెండు లక్షల 56 వేల విలువ గల తెలంగాణ ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్రొడక్ట్స్ స్వాధీనపరుచుకొని విచారణకై కాగజ్నగర్ టౌన్ పోలీసు స్టేషన్ కు తరలించనైనది.జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన 8712670505 నెంబర్కు కాల్ చేసి సమాచారం తెలుపవలసిందిగా టాస్క్ ఫోర్స్ సిఐ రానా ప్రతాప్ గారు తెలియజేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు.ఈ టాస్క్ లో టాస్క్ ఫోర్స్ సీఐ రానా ప్రతాప్,కాగజ్ నగర్ టౌన్ సిఐ శంకరయ్య, ఎస్సై మహేందర్, అంజన్న, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అండతోనే అతని అనుచరుల అవినీతి భూకబ్జాలు

- అవినీతికి కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి
- కాంగ్రెస్ నాయకులను విమర్శించే హక్కు కౌశిక్ రెడ్డికి లేదు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పై విరుచుకుపడ్డ కాంగ్రెస్ నేతలు



**జమ్మికుంట, జూన్ 27 (నినాదం న్యూస్):**
హుజురాబాద్ నియోజకవర్గం లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దుర్మార్గాలు, అవినీతి కొనసాగించాడని ఆయన అండతోనే నియోజకవర్గంలోని ఆయన అనుచరులు భూ కబ్జాలు అవినీతి చేస్తూ కోట్లాది రూపాయల ప్రభుత్వ స్థలాలను ఆక్రమించారని కాంగ్రెస్ నేతలు విరుచుకుపడ్డారు. గురువారం జమ్మికుంట మాజీ సర్పంచ్ ప్రస్తుత కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి సాయిని రవి మాట్లాడారు. ముందుగా పొన్నగంటి మల్లయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గం లో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని మొదటి నుంచి వివాదాస్పదుడిగా తన ప్రవర్తన ఉందని ఆయన ప్రవర్తన వల్ల ప్రజలు అధికారులకు తలనొప్పిగా మారారని ఆయన అన్నారు. అనవసరమైన విషయాల్లో తల దూర్చుతూ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కావడానికి ఏదో ఒక విషయాన్ని పదే పదే ప్రస్తావిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడమే తన లక్ష్యంగా కౌశిక్ రెడ్డి పని చేస్తారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెల్సీ గా ఉన్నప్పుడే ఆయన అనుచరులు నియోజకవర్గ పరిధిలోని కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములను అమ్ముకున్నారని ఇంకా కొన్ని భూములను అతని అనుచరులు బినామీల పేరుతో ఉంచు%ఎ%కున్నారని ఆయన అన్నారు. జమ్మికుంట పట్టణంలోని సర్వే నెంబర్ 629 లో సుమారు ఎకర భూమిని ఎమ్మెల్యే అనుచరులు పట్టా చేసుకున్నారని అంతేకాకుండా మహిళా సంఘానికి కేటాయించిన స్థలాన్ని సైతం ఎమ్మెల్యే అనుచరులు ఆక్రమించుకొని అమ్ముకున్నారని ఆయన దుయ్య బట్టారు. కోట్ల రూపాయల మున్సిపాలిటీ నిధులను సైతం ఎమ్మెల్యే అండదండలతో అతని అనుకూల పాలకవర్గం దోచు కున్నారని వీటిపై విచారణ జరి పేందుకు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తిన్న ప్రతి పైసను కక్కిస్తామని ఆయన తెలిపారు. అనంతరం సాయిని రవి మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హుజురాబాద్ లోనే కాకుండా హైదరాబాదులో సైతం తన రౌడీ యిజాన్ని చూపించాడని ప్రముఖ సినీ నటుడు రాజశేఖర్ కుటుంబాన్ని సైతం బెదిరించాడని ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ పేల్చివేస్తానని మాట్లాడడమే కాకుండా ఆయనకు అడ్డుగా ఉన్నాడని ఒక జర్నలిస్టు ను కూడా బంధించి కొట్టిన చరిత్ర కౌశిక్ రెడ్డిది అని ఆయన అన్నారు. అప్పటి తెలంగాణ గవర్నర్ తమిళి సాయి పట్ల అసభ్యకరంగా మాట్లాడి ఢిల్లీలోని మహిళా కమిషన్ వద్ద క్షమాపణ చెప్పిన ఘనత కూడా కౌశిక్ రెడ్డి కే దక్కిందని ఆయన అన్నారు. అనంతరం కాంగ్రెస్ నేత దేశిని కోటి మాట్లాడుతూ, సభ్య సమాజం తలదించుకునే విధంగా ఎమ్మెల్యే ప్రవర్తన ఉందని దొంగ అన్న చందంగా కౌశిక్ రెడ్డి పనితీరు ఉన్నదని ఆయన అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఏదోరకంగా ప్రజల్లో నేను ఉన్నాను అంటూ నిరూపించుకోవడానికి చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని అభివృద్ధిని మరిచి అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నాడని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గురించి మాట్లాడాలంటే సిగ్గు అనిపిస్తుందని కౌశిక్ రెడ్డి విషయంలో మేము ఎవరో కూడా మాట్లాడదలచుకోలేమని మా అధిష్టానం కూడా అదే చెప్పిందని ఆయన అన్నారు. ఆయన వెంట తిరుగుతున్న ఒక తొట్టి గ్యాంగ్ చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా బయట పెడతామని తుపాకులను చూపెట్టి సెటిల్మెంట్లు చేసిన చరిత్ర కౌశిక్ రెడ్డి అనుచరులది అని ఆయన అన్నారు. ఇకపైన మా కాంగ్రెస్ నాయకుల గురించి తప్పుడు మాటలు మాట్లాడితే క్షమించేది లేదని మా మంచితనాన్ని అలుసుగా తీసుకుంటే సహించేది లేదని ఇకపై ఆయన యాక్షన్ కు మా రియాక్షన్ వేరే విధంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు బొంగోని వీరన్న గౌడ్ కుతాడి రాజయ్య దేశిని సదానందం రావికంటి రాజు మారేపల్లి బిక్షపతి పిట్టల శ్వేతా రమేష్ పొనగంటి సారంగం ఎలగందుల శ్రీహరి గుల్లి మొగిలయ్య పొన్నగంటి రాము తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు రెండో విడత నిధుల కోసం రోడ్డెక్కిన దళిత కుటుంబాలు

### -రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలని నిరసన.

### -ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బాధితులు



**జమ్మికుంట, జూన్ 27 (నినాదం న్యూస్) :** దళిత బంధు రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ దళిత బంధు రెండో విడత సాధన సమితి ఆధ్వర్యంలో హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పాడి కౌశిక్ రెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా దళిత బంధు సాధన సమితి నాయకులు మాట్లాడుతూ... దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేయడంలో ప్రస్తుత ఎమ్మెల్యే ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో తాత్సారం చేయడం వల్లే రెండో విడత నిధులు రాలేదని ఆరోపించారు. దళితుల ఓట్ల కోసమే అప్పటి అధికారులతో బలవంతంగా లాంగ్ లీవ్ పెట్టించి దళిత బంధు ను నిలిపివేశాడని అన్నారు. కౌశిక్ రెడ్డి దళిత ద్రోహి అని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డిని నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా దళిత బంధు రెండో విడత నిధులను మంజూరు చేయాలని వారు కోరారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా వెళ్లి కేసీ క్యాంప్ లోని ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం సభ్యులు కోలుగూరి సురేష్, మంద రాజేష్, కోలుగూరి నరేష్, రామంచ రాకేష్, అకినపెల్లి ఆకాష్, దసరాపు నాగరాజు, రక్షిత్, బిక్షపతి, అరుణా, సరిత, రీటా తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి

### -టిడబ్ల్యూజేఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గ కమిటీ

### -ఎంఈఓకు వినతి పత్రం అందజేత



**జమ్మికుంట, జూన్ 27 (నినాదం న్యూస్):**
హుజురాబాద్ నియోజకవర్గంలో వర్కింగ్ జర్నలిస్టులు గా పనిచేస్తున్న జర్నలిస్ట్ పిల్లలందరికీ ఫీజులో 100% రాయితీ కల్పించాలని నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహన్ అన్నారు. జమ్మికుంట, ఇల్లందకుంట, మండల విద్యాధికారి కార్యాలయంలో డివోఓ జారీ చేసిన కాపీని ఎంఈఓ ఆఫీస్ లో అందజేశారు. ఈ సందర్భంగా యోహన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వగా జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు 100% మానవతా దృక్పథంతో ఫీజు రాయితీ కల్పించాలని డి ఈ ఓ సర్కులర్ జారీ చేశారు.ప్రైవేటు విద్యాసంస్థలలో చదువుతున్న జర్నలిస్టు పిల్లలను మానవత దృక్పథంతో ఫీజు తీసుకోకుండా విద్యానందించాలని జిల్లా విద్యాధికారి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటు వివిధ డివిజన్ మండల కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల విషయంపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పలు మండలాల ఎంఈఓ లకు ఆర్డర్ కాపీలను అందజేశారు. ఎటువంటి జీతభత్యాలు లేకుండా సమాజంలోని సమస్యలను అనునిత్యం ప్రభుత్వం చేరవేసే క్రమంలో జర్నలిస్టు ముందుంటారని, సమాజంలోని సమస్యలను అనునిత్యం ప్రభుత్వం చేరవేసే క్రమంలో జర్నలిస్టు ముందుంటారని, జర్నలిస్టులో పిల్లలపై సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యాధికారి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షుడు సౌడమల్ల యోహాన్ తో పాటు ఉపాధ్యక్షుడు ఏబుషి సంపత్ సహాయ కార్యదర్శి ఖాజా ఖాన్, దొడ్డ రాజేంద్రప్రసాద్, రచ్చ రవికృష్ణ , పెద్ది సంతోష్ పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఎన్నికలతోనే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయగలుగుతాం



**కరీంనగర్, జూన్ 27(నినాదం న్యూస్):**
భారతదేశం లాంటి ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు చాలా కీలకంగా వ్యవహరిస్తాయని, ఎన్నికల ద్వారానే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు పర్చగలుతామని ప్రజలకు కావల్సిన అభివృద్ధి ఫలాలను చాలా సులభంగా అందజేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో పాఠశాల హౌజ్ ఎన్నికల నియమవళిని పాటిస్తూ ఏర్పాటు చేసినటువంటి హౌజ్ ఎలక్షన్స్ ప్రక్రియ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికలు ఓట్లు ప్రజాస్వామ్య దేశంలో కీలకంగా వ్యవహరిస్తుందని మరియు ప్రజల మనోభావాలకు దర్పణం అని చెప్పారు. ఎన్నికల వాతావరణం తలపించే విధంగా పాఠశాలలో పోలింగ్ స్టేషన్, పోలింగ్ కేంద్రం, పోలింగ్ ఆఫీసర్, ఓటింగ్ యంత్రం, రిటర్నింగ్ అధికారి మరియు తదితర అంశాలను తెలియపర్చారు.విద్యార్థులకు ప్రాథమిక దశనుండే ఎన్నికల పట్ల అవగాహన కల్పించడానికై విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికై ప్రతి సంవత్సరం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఈ సంవత్సరం సైతం రెట్టింపు ఉత్సాహంతో పాఠశాలలోని వివిధ విభాగాల కెప్టెన్స్ వైస్ కెప్టెన్లకు ఎన్నికల వాతావరణం కల్పించే విధంగా ఎన్నికలు నిర్వహించడం జరిగినదని చెప్పారు. పాఠశాలలోని తేజస్,సరస్,ధృవ లక్ష్య విభాగాలకు విద్యార్థులకు వేరువేరుగా ఎన్నికల పోటీలను నిర్వహించడం జరిగినదని తెలుపుతూ విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపడానికై మరియు శక్తి సామర్థ్యాలను పెంపొందించడానికై ప్రత్యేకంగా సామాజిక స్పృహను కల్పించడానికై ఎన్నికలను అట్టహాసంగా నిర్వహించడం జరిగినదని చెప్పారు.ప్రారంభానికి ముందు డా వి. నరేందర్ రెడ్డి విద్యార్థులకు ఎన్నికల విశిష్టత మరియు ఓటు హక్కు వినియోగించే తీరు స్పష్టంగా తెలియజేశారు. పాఠశాలలోని తేజస్,సరస్ ధృవ లక్ష్య విద్యార్థులు నాయకత్వ లక్షణాలను బలపర్చడానికై ప్రత్యేక నాటికను రూపొందించి ప్రదర్శించి సభికులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది ఔత్సాహికులు వారి ఉత్సాహాన్ని ప్రదర్శించి పోటీలో పాల్గని కేటాయించిన గుర్తులను ప్రచారం చేసుకొని ఓట్లను అభ్యర్తించారు. ప్రత్యేకంగా వారు ప్రదర్శించిన ఓటు విలువైన హక్కు ఓటు వేయకపోతే కోల్పోతాం మన హక్కు నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఓట్లను లెక్కించడం జరుగుతుందని మరియు గెలుపొందినవారికి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రమాణ స్వీకారం చేయించడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మేకల శ్రీనివాస్ మృతి



**కరీంనగర్, జూన్ 27(నినాదం న్యూస్ ):**
విధుల్లో ఉండగా గుండె పోటుకు గురైన హెడ్ కానిస్టేబుల్ మేకల శ్రీనివాస్, వెంటనే ఆసుపత్రికి తరలించిన తోటి సిబ్బంది చికిత్స పొందుతూ మృతి చెందిన మేకల శ్రీనివాస్.హెడ్ కానిస్టేబుల్ మేకల శ్రీనివాస్ అంత్యక్రియల్లో పాల్గొన్న అడిషనల్ డిసిపి ఏఆర్ అనోక్ జైన్.కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వు నందు విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మేకల శ్రీనివాస్ గురువారంనాడు గుండెపోటుతో మృతిచెందారు.1995 వ సంవత్సరం లో పోలీస్ కానిస్టేబుల్ గా విధుల్లో చేరిన శ్రీనివాస్. అంత్యక్రియల నిమిత్తం వారి స్వగ్రామమైనకరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి భౌతికకాయాన్ని తరలించి పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఒక కూతురు వున్నారు. ఈ అంత్యక్రియల్లో అడిషనల్ డీసీపీ ఏఆర్ అనోక్ జైన్ పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అంత్యక్రియలకు గాను ఇరవై వేల రూపాయలను వారి కుటుంబానికి అందజేశారు. వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ అడ్మిన్ మోడెం సురేష్ , ఆర్ఎస్సై సురేష్ తో పాటు ఇతర అధికారులు ఫ్యునెరల్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై ప్రతి ఒక్క పోలీస్ అధికారి అవగాహన కలిగి ఉండాలి!




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 27 (నినాదం న్యూస్ )**
జులై 1 నుండి అమలు కానున్న నూతన చట్టాలపై తెలంగాణ రాష్ట్ర డీజీపీ రవి గుప్త ఐపీఎస్ గారు ప్రతి జిల్లాలోని పోలీసు ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు ఉన్నతాధికారులు కూడా పాల్గొనడం జరిగింది . డిజిపి గారు మాట్లాడుతూ... నూతన చట్టాల పట్ల ప్రతి ఒక్క పోలీస్ అధికారి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జులై 1 తరువాత కొత్తగా నమోదయ్యే కేసులను కొత్త చట్టాల ప్రకారం రిజిస్టర్ చేయాలని తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలో 100% సిబ్బందికి కొత్త చట్టాల పట్ల అవగాహన శిక్షణ తరగతులు పూర్తి చేయాలని తెలియజేశారు. ఎస్పీ మాట్లాడుతూ....జులై 1వ తేది నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,అందుకు అనుగుణంగా కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు.కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత,,భారతీయ నాగరిక్ సురక్ష సంహిత,భారతీయ సాక్ష్యా అధినియం-2023 పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్థవంతంగా విధులు నిర్వహించగలమని,కొత్త చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన రావాలంటే ప్రతి ఒక్కరిలో నేర్చుకోవాలనే తపన ఉన్నప్పుడే సాధ్యం అవుతుందన్నారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు.అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చాన్నారు. అరెస్ట్, వాంగ్మూలం నమోదు నందు పాటించవలసిన జాగ్రత్తలు పాటిస్తూ నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించవలసిన తీరు,తదితర అంశాలపై కొత్త చట్టాలలో మార్పుల గురించి వివరించారు.భారతన్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ,అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాలను రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు.నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు,విధి విధానాలు,విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని,ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు,సిబ్బంది ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఈ నూతన చట్టాలపై పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో సమన్వయాధికారిగా వ్యవహరించిన డీసీఆర్బీ సిఐ రమేష్, ఎస్ బి ఎస్సై రామకృష్ణ గారిని అభినందించారు.అసిఫాబాద్ డిఎస్పీ సదయ్య, కాగజ్నగర్ డిఎస్పి కరుణాకర్ పాటు జిల్లాలోని సిఐలు పాల్గొనడం జరిగింది .

## జాతీయ విద్యా విధానంపై అంగన్వాడీలకు అవగాహన



**సిర్పూర్, జూన్ 27(నినాదం న్యూస్):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో ని రైతువేదికలో అంగన్వాడి టీచర్లకు నూతన జాతీయ విద్యావిధానంపై శిక్షణ తరగతులను సిర్పూర్ ప్రాజెక్టు సీడీపీవో విజయలక్ష్మి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ మొదటిరోజు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఏరియా చైల్డ్ ఓల్డ్ కేర్ మరియు నూతన జాతీయ విద్యా విధానంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా మెదడు అభివృద్ధి, పాటలు, ఆటలు, కథలు గురించి చెప్పడం జరిగిందన్నారు. నూతన జాతీయ విద్య విధానంలో భాగంగా గతంలో ఉన్న పూర్వ ప్రాథమిక విద్యావిధానాన్ని సరళీకృతం చేస్తూ నూతనంగా పొందుపరిచిన విషయాలపై అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు షకీరా బేగం, కరుణ, పద్మ,శంకరమ్మ, హసీనా బేగం,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం

**మల్లాపూర్, జూన్ 27 (నినాదం న్యూస్):**
మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ మాట్లాడుతూ 24 గంటల విద్యుత్ రావడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో పెట్టిన చెట్లు నరికివేస్తున్నారన్నారు.

అవని

# రాజకీయ దురంధరుడు...
# పాములపర్తి

## పి.వి. జయంతి సందర్భంగా





సమకాలీన రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకొని తదనుగుణంగా సానుకూల వాతావరణం ఏర్పరచుకుని పరిపాలన సాగించిన వాడే సమర్ధుడైన నాయకుడు కాగలడు అనేది అర్థశాస్త్ర రచయిత అయిన కౌటిల్యుడిగా పేరున్న చాణక్యుని అభిప్రాయం. ఆ అభిప్రాయాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకొని, తదనుగుణంగా నడుచుకొని బలం, బలగం లేకున్నా, దేశ రాజకీయాలపై చెరగని ముద్ర వేయ గలిగారు పి.వి. నరసింహారావు. దక్షిణ భారతావని నుండి ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన తొలి నేతగా, ఒకే ఒక తెలుగువానిగా, నరసింహారావు కార్యదీక్షత, దార్శనికత ద్వారా ఖ్యాతి గడించారు. "పి.వి"గా లబ్ద ప్రతిష్టులైన ఆయన బహు భాషావేత్త, రచయిత. స్నాతకోత్తర న్యాయశాస్త్ర కోవిదులు, "అపర చాణక్యుడిగా" పేరొందారు. ఆంధ్ర ప్రదేశ్ లోని వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921 జూన్ 28 న రుక్మాబాయి, సీతారామారావు దంపతులకు పి.వి జన్మించారు. వరంగల్లు జిల్లాలోనే ప్రాథమిక విద్య మొదలు పెట్టారు. తరువాత కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మలు ఆయనను దత్తత తీసుకోవడంతో అప్పటినుండీ పాములపర్తి వెంకట నరసింహారావు అయ్యారు. 1938 లోనే హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు పార్టీలో చేరి నిజాము ప్రభుత్వ నిషేధాన్ని ధిక్కరిస్తూ "వందేమాతరం" గేయాన్ని పాడారు. తాను చదువుకుంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఆయనను బహిష్కరించారు. దాంతో ఓ మిత్రుడి సాయంతో నాగపూరు విశ్వ విద్యాలయంలో చేరి నాగపూరులో ఆ మిత్రుని ఇంట్లోనే ఉంటూ, 1940 నుండి 1944 వరకు ఎల్.ఎల్.బి చదివారు. స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావుల అనుయాయిగా స్వాతంత్ర్యో ద్యమం లోను, హైదరాబాదు విముక్తి పోరాటంలోను పాల్గొన్నారు. 1957లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించిన పివి, రాష్ట్ర మంత్రిగా, ముఖ్య మంత్రిగా కేంద్ర మంత్రిగా, చివరకు ప్రధానిగా తన మేధాశక్తితో, క్రమానుగతంగా ఉన్నత పదవులను, కైవసం చేసుకున్న రాజనీతిజ్ఞులు ఆయన. కాంగ్రెస్ హయాంలో, పూర్తి సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని, తన చాకచక్యంతో చాణక్యనీతితో, పూర్తి కాలం నడిపించిన మేధావి. 1957లో మంథని నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై, వరుసగా నాలుగు సార్లు గెలిచారు. 1962లో మొదటిసారి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం పొంది, 62 నుండి 64 వరకు న్యాయ సమాచార మంత్రిగా, 64 నుండి 67 వరకు దేవాదాయ, న్యాయబీ 67లో వైద్య ఆరోగ్య 68 నుండి 71 వరకు న్యాయ, సమాచార శాఖలను నిర్వహించారు. 77లో లోకసభకు ఎన్నికైనారు. జనవరి 1980 – జూలై 1984 కేంద్ర విదేశ వ్యవహారాల మంత్రి, జూలై 1984 – డిసెంబర్ 1984 కేంద్ర హోం శాఖమంత్రి నవంబరు 1984 – ఫిబ్రవరి 1985 భారత ప్రణాళికా శాఖ మంత్రి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జనవరి 1985 – సెప్టెంబరు 1985 కేంద్ర రక్షణ శాఖమంత్రి, సెప్టెంబరు 1985 – జూన్, 1988 కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిబీ జూలై 1986 – ఫిబ్రవరి 1988 కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖమంత్రిబీ జూన్ 1988 – డిసెంబర్ 1989 విదేశ వ్యవహారాల శాఖ మంత్రి 1991 మే 29 – 1996 కాంగ్రెసు పార్టీ అధ్యక్షునిగా, జూన్ 1991– 1996 మే 10 వరకు ప్రధానమంత్రిగా పని చేశారు. 71 సెప్టెంబర్ నుండి 73 జనవరి వరకు ముఖ్యమంత్రిగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. సీఎం పీఠం అధిష్టించగానే అసమ్మతి. ఈ విషయమై అధిష్టానంతో చర్చించేందుకు ఢిల్లీ – హైదరాబాదుల మధ్య తిరిగేందుకే ఆయనకు సమయం సరిపోయింది. పట్టణ భూ గరిష్ట చట్టాన్ని తెచ్చింది ఆయనే. ఆ తర్వాత ఆయన కార్యక్షేత్రం ఢిల్లీకి మారింది. ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా, మొదటిసారి హనుమకొండ నుండి లోకసభకు ఎన్నికైనారు. నంద్యాల ద్వారా ఉప ఎన్నికలలో, టిడిపి పోటీ లేకుండా ఐదు లక్షల పైచిలుకు మెజారిటీతో గెలుపొంది, గిన్నిస్ రికార్డు సృష్టించి, పదవ లోకసభలో అడుగిడి, పలు శాఖల మంత్రిగా విధులు నిర్వర్తించారు. రాజీవ్ హత్య కారణంగా 1991లో సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేయకుండానే, దేశ 10వ ప్రధాన మంత్రి పదవి చేపట్టారు. భారత ఆర్థిక సంస్కరణలకు బీజం వేసి కుంటుతున్న వ్యవస్థను, తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకుని, "భారత ఆర్థిక సంస్కరణల పితామహుడిగా" పేరొందిన మేధావి. ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం కోసం చేపట్టిన సంస్కరణలు, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, ఆర్థిక శాస్త్రవేత్తగా ఉన్న మన్మోహన్ సింగ్ ను, ప్రత్యేకించి పిలిచి, దేశ ఆర్థిక మంత్రిని చేయడం ఆయనకే చెల్లింది. దేశాన్ని బంగారం తాకట్టు పెట్టాల్సిన స్థితి నుండి, సూపర్ పవర్‌గా తేర్చి దిద్దడానికి పునాది వేశారు. ఆర్థిక సంస్కరణల ద్వారా మార్కెట్ సరళీకరణ ఆర్థిక విధానాన్ని రూపొందించారు. సంస్కరణల 1992 లో నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ కంప్యూటర్ ఆధారిత వ్యాపార పద్ధతిని ప్రారంభించారు. పంజాబ్ తీవ్రవాదాన్ని అణచి వేసింది ఆయన ప్రభుత్వమే. కాశ్మీర్ తీవ్రవాదులు ప్రముఖులను అపహరించినప్పుడు, వారి డిమాండ్లను లెక్క పెట్టక బందీలను విడిపించిన ఘనత ఆయనదే. ఇజ్రాయెల్ తో దౌత్య సంబంధాలు, తీవ్రవాదానికి పాకిస్థాన్ ఇస్తున్న ప్రోత్సాహాన్ని బయటపెట్టి, ఆగ్నేయాసియా దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉండడం, పివి ప్రభుత్వం సాధించిన విజయమే. 1998లో వాజపేయి ప్రభుత్వం జరిపిన అణుపరీక్షల కార్యక్రమాన్ని మొదలు పెట్టింది పీవీ ప్రభుత్వమే. ఆయన కాలంలోనే బాంబు తయారయింది. ఈ విషయాన్ని స్వయంగా వాజపేయే ప్రకటించారు. రాష్ట్ర విద్యా మంత్రిగా రెసిడెన్షియల్ పాఠశాలల వ్యవస్థ, కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా నవోదయ విద్యాలయాలకు రూపకర్త అయినారు. 1973లో సీఎంగా భూస్వామ్య వ్యవస్థ నిర్మూలనకు నడుం బిగించి, భూ గరిష్ట పరిమితి, పట్టణ పరిమితి చట్టాన్ని అమలు చేసిందీ పి.వి.నే. ప్రధానిగా ఆయన హయాంలో 1992 డిసెంబర్ 6న అయోధ్యలో బాబరీ మసీదును కూలగొట్టిన సంఘటనలో పీవి వైఖరి వివాదాస్పదమైంది. ప్రధానిగా ఐదేళ్ళ పదవీకాలంలో అనేక అవినీతి ఆరోపణలను పివి ఎదుర్కొన్నారు. చివరి కేసులన్నీ వీగిపోయాయి. బహుభాషా పండితులు, 17 భాషలలో అలవోకగా మాట్లాడ గలిగిన మేధావి. 1940 లో తన సోదరులతో కలిసి కాకతీయ పత్రికలో ఎన్నో వ్యాసాలు రాశారు. 1948 నుండి 51 వరకు కాకతీయ పత్రిక "సంపాదకునిగా" పని చేశారు. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ విరచిత వేయి పడగలను, "సహస్ర ఫణ్" పేరుతో, హిందీ అనువాదం చేసి జ్ఞానపీఠ అవార్డు పొందారు. 1968–74 మధ్య తెలుగు సాహిత్య అకాడమీ చైర్మన్‌గా ఉన్నారు. ఆయన రచనల్లో ప్రఖ్యాతి చెందినది "ఇన్‌సైడర్" అనే ఆత్మకథ. లోపలి మనిషిగా ఇది తెలుగులోకి అనువాద మయింది. 1983 లో స్పానిష్ భాషలో ప్రసంగించి, అలీన దేశాల శిఖరాగ్ర సమావేశంలో, క్యూబా అధ్యక్షులు ఫిడేల్ ను అబ్బుర పరిచిన గొప్పతనం ఆయనది. నిరాడంబరుడు, తన పిల్లలను సైతం ప్రధాని కార్యాలయానికి దూరంగా ఉంచిన నిజాయతీ పరులు. చివరిదశలో కోర్టుల చుట్టూ తిరగడానికి సొంత ఆస్తులను అమ్ముకున్న వ్యక్తి. నిజాం వ్యతిరేక పోరాట యుద్ధ తంత్ర నిపుణునిగా చివరకు స్వతంత్ర్య సముపార్జన దినం నాడు, 1947 ఆగస్టు 15 న కూడా అటవీ క్షేత్రంలో పోరాట క్రమంలోనే ఉన్న పోరాట యోధుడు. 2004 డిసెంబర్ 23 న తుది శ్వాస వదిలారాయన. పి.వి. స్మృత్యర్థం హైదరాబాదులో భారత దేశంలోనే అతిపెద్ద ఫ్లై ఓవర్ కు పి.వి. నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే అని పేరుపెట్టారు. శంషాబాద్ విమానాశ్రయం ప్రయాణీకులను దృష్టిలో ఉంచుకొని దీనిని నిర్మించి, 19.10. 2009న ప్రారంభించారు. పివికి భారత రత్న అవార్డు ఇవ్వాలని సీఎం కేసిఆర్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తునే ఉన్నారు. శత జయంతి ఉత్సవాలను ఏడాదిపాటు నిర్వహించాలని కేసిఆర్ నిర్ణయించి, సీనియర్ నేత కేశవరావు అధ్యక్షతన కార్యాచరణ ప్రణాళిక సిద్దం చేసి, అనురించడం ద్వారా కేసిఆర్, తెలుగు జాతి మహోన్నత వ్యక్తికి తగిన గౌరవం ఇవ్వడం ముదావహం.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

నినాదం మార్కెట్

## రెండు క్రెడిట్ కార్డుల లావాదేవీలపై
# అదనపు ప్రయోజనాలు



బ్యాంకింగ్ రంగంలో వస్తున్న మార్పులు కారణంగా రోజు రోజుకూ క్రెడిట్ కార్డుల వినియోగదారు లు బాగా పెరుగుతున్నారు. ఈ నేపథ్యంలో చాలా బ్యాంకులు తమ వినియోగదారులకు అర్హతను బట్టి క్రెడిట్ కార్డులను ఇస్తున్నాయి. ఒక్కో వినియోగదారుడికి రెండు నుంచి మూడు బ్యాంకుల క్రెడిట్ కార్డులు ఉంటున్నాయంటే వీటి వినియోగం మనం అర్థం చేసుకోవచ్చు. అయితే బ్యాంకులు మారుతున్న రూల్స్ ప్రకారం ఎప్పటికప్పుడు బ్యాంకింగ్ రూల్స్ కూడా మారుస్తాయి. తాజాగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా నియో ఇన్ఫినిటీ, టాటా నియో ప్లస్ క్రెడిట్ కార్డ్ రూల్స్ తాజాగా మార్చాయి. ఈ నయా రూల్స్ ఆగస్ట్ 1, 2024 నుంచి అమలులోకి వస్తాయి. ముఖ్యంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) చెల్లింపుల కోసం ఈ కార్డ్‌లను ఉపయోగించే కస్టమర్లు క్యాష్‌బ్యాక్ స్ట్రక్చర్‌లో సర్దుబాట్లను చేశారు. ఇదే విషయాన్ని ఈ-మెయిల్ నోటిఫికేషన్‌ల ద్వారా తెలియజేశారు. ఈ నేపథ్యంలో హెచ్‌డీఎఫ్‌సీ, టాటా నియో క్రెడిట్ కార్డుల నూతన నియమాల గురించి ఓ సారి తెలుసుకుందాం. వినియోగదారులు టాటా నియో యూపీఐ ఐడీను ఉపయోగించి చేసిన అర్హత ఉన్న లావాదేవీలపై 1.5 శాతం నియో కాయిన్స్‌ను రివార్డ్‌లుగా అందుకుంటారు. పేటీఎం, ఫోన్ పే, క్రెడ్ వంటి ఇతర అర్హత ఉన్న యూపీఐ ఐడీల %×ణ%ల ద్వారా చేసే లావాదేవీలు 0.50 శాతం నియో కాయిన్స్‌ను పొందవచ్చు. అదేవిధంగా టాటా నియో ప్లస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ హోల్డర్‌లు టాటా నియో యూపీఐ ఐడీను ఉపయోగించి అర్హత ఉన్న యూపీఐ లావాదేవీలపై 1 శాతం నియో కాయిన్స్, ఇతర అర్హత కలిగిన యూపీఐ ఐడీలను ఉపయోగించే లావాదేవీలపై 0.25 శాతం నియో కాయిన్స్‌ను పొందవచ్చు. ఈ మార్పులు కాకుండా టాటా నియో ఇన్ఫినిటీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డు అదనపు ప్రోత్సాహకాలను అందిస్తుంది. వినియోగదారులు టాటా నియో యాప్ ద్వారా ఈఎంఐయేతర ఖర్చుల కోసం 10 శాతం నియో కాయిన్స్‌ను సంపాదించవచ్చు. అయితే భాగస్వామి టాటా బ్రాండ్‌లలో ఖర్చు చేస్తే 5 శాతం నియో కాయిన్స్ లభిస్తాయి. నాన్-టాటా బ్రాండ్ ఖర్చులు లేదా వ్యాపారి ఈఎంఐ ఖర్చులు 1.5 శాతం నియో కాయిన్స్‌తో రివార్డ్ వస్తాయి. అలాగే టాటా నియో ప్లస్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు టాటా న్యూ యాప్ ద్వారా ఈఎంఐ కాని ఖర్చులకు 7 శాతం నియో కాయిన్స్, భాగస్వామి టాటా బ్రాండ్‌లలో ఖర్చు చేసినందుకు 2 శాతం నియో కాయిన్స్‌ను అందిస్తుంది. టాటా నియో యాప్ ద్వారా రీఛార్జ్‌లు, బిల్లు చెల్లింపులు కూడా 2 శాతం నియో కాయిన్స్‌ను పొందుతాయి. రుసుములకు సంబంధించి టాటా న్యూ ఇన్ఫినిటీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌లో చేరడం/పునరుద్ధరణ రుసుము రూ.1,499, వార్షికంగా రూ.3 లక్షలు ఖర్చు చేయడంపై వార్షిక రుసుము మినహాయింపు ఉంటుంది. మరోవైపు టాటా నియో ప్లస్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌లో చేరడం/పునరుద్ధరణ రుసుము రూ.499. అయితే వార్షికంగా రూ. లక్ష ఖర్చు చేస్తే వార్షిక రుసుము మినహాయింపు లభిస్తుంది.

# కొత్త శిఖరాలకు సూచీలు..



### 79వేలు దాటిన సెన్సెక్స్.. 24వేల ఎగువన ముగిసిన నిఫ్టీ

దేశీయ స్టాక్ మార్కెట్లలో ర్యాలీ కొనసాగుతున్నది. వరుస నాలుగు సెషన్లలో లాభాల్లో కొనసాగాయి. ఈ క్రమంలో మార్కెట్లు గురువారం కొత్త శిఖరాలను తాకాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్ ఉదయం స్వల్ప లాభాల్లో మొదలైంది. 78,758.67 పాయింట్ల వద్ద లాభాల్లో ట్రేడింగ్ ప్రారంభం కాగా.. కొద్దిసేపటికి సెన్సెక్స్ ఒక్కసారిగా పడిపోయింది. ఆ తర్వాత పుంజుకొని సరికొత్త గరిష్ఠాన్ని నమోదు చేసింది. తొలిసారిగా సెన్సెక్స్ 79వేల మార్క్‌ను తాకింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 78,467.34 పాయింట్ల కనిష్ఠానికి చేరుకోగా.. కోలుకొని 79,396.03 పాయింట్ల గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 568.93 పాయింట్ల లాభంతో 79,243.18 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం మొదటిసారిగా 24వేల పాయింట్ల మార్క్‌ను దాటడంతో పాటు ఎగువన ముగిసింది. నిఫ్టీ 175.70 పాయింట్ల లాభంతో 24,044.50 వద్ద ముగిసింది. అయితే, బ్లూ చిప్ స్టాక్స్‌లో వచ్చిన ర్యాలీతో సూచీలు సరికొత్త గరిష్ఠాలను నమోదు చేశాయి. రిలయన్స్, ఐటీ షేర్లు బలపడడం మార్కెట్‌కు కలిసి వచ్చింది. మార్కెట్‌లో దాదాపు 1,128 షేర్లు పురోగమించగా.. 2,240 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో అల్ట్రాటెక్ సిమెంట్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, ఎల్‌టీఐఎండ్‌ట్రీ, విప్రో, ఎన్‌టీపీసీ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. శ్రీరామ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టీ, ఐషర్ మోటార్స్, బజాజ్ ఆటో, దివీస్ ల్యాబ్ నష్టపోయాయి. సెక్టార్లలో ఐటీ, పవర్ సూచీలు ఒక్కొక్కటి 1.7 శాతం పెరిగాయి. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ ఒక శాతం పడిపోయింది. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం తగ్గింది.

# రెండింటిలో ఏది బెస్ట్?



**వాహనాల్లోని ప్రతి భాగం అప్ డేట్ అవుతోంది. కొత్త సాంకేతిక ప్రతి పార్ట్‌లోను కనిపిస్తోంది. బయటకు కనిపించే భాగాలలో అయితే ఇవి స్పష్టంగా కనిపిస్తాయి. అలాంటి వాటిల్లో టైర్లు కూడా ఒకటి. వాహనాలకు టైర్లు చాలా ప్రధానమైనవి. ఈ టైర్లలో కొత్త రకాలు మార్కెట్లోకి వచ్చాయి. సాధారణ ఈ టైర్లలో ట్యూబ్‌లు ఉంటాయి. గత కొంతకాలంగా ట్యూబ్‌లెస్ టైర్ల ట్రెండ్ ప్రారంభమైంది. ప్రస్తుతం అన్ని వాహనాలు ట్యూబ్‌లెస్ టైర్లతోనే వస్తున్నాయి. అయితే చాలా మందికి వీటిలో ఏది బెస్ట్ అనే సందేహాలున్నాయి. ట్యూబ్ ఉన్న టైర్లతో మేలా? ట్యూబ్‌లెస్ టైర్లు బెటరా? అన్న ?ప్రశ్న చాలా మందిలో ఉంది. ఈ నేపథ్యంలో ఈ రెండింటి మధ్య తేడా ఏమిటి? ప్రయోజనాలు ఏంటి? ఇబ్బందులు ఏమిటి? తెలుసుకుందాం రండి..**

**ట్యూబ్‌లెస్ టైర్లు..** ఇటీవలి సంవత్సరాలలో ట్యూబ్‌లెస్ టైర్లు విపరీతమైన ప్రజాదరణ పొందాయి. నిజానికి, ట్యూబ్‌లెస్ టైర్ల వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. పంక్చర్ అయినప్పటికీ, ఇది చాలా దూరం ప్రయాణించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ట్యూబ్‌లెస్ టైర్లు, పేరు సూచించినట్లుగా, ట్యూబ్‌లెస్ టైర్లు అంటే ట్యూబ్ లేని టైర్లు. వీటిలో గాలిని ట్రాప్ చేయడానికి అంతర్గత ట్యూబ్ ఏమి ఉండదు. దానికి బదులుగా టైర్, రిమ్ మధ్య గాలి చొరబడని సీల్ ఉంది,. ఇది గాలి లీకేజీని నివారిస్తుంది. టైరుకు చిన్న పంక్చర్ వచ్చినా గాలి లీకేజీ ఉండదు. వీటితో పంక్చర్ అయినా ఎక్కువ దూరం వెళ్లవచ్చు. ట్యూబ్‌లెస్ టైర్లలో మరో ప్రయోజనం ఏమిటంటే అవి మెరుగైన నిర్వహణ, స్థిరత్వాన్ని అందిస్తాయి. లోపలి ట్యూబ్ లేకపోవడం వల్ల, టైర్, సైడ్‌వాల్‌లు గట్టిగా ఉంటాయి. ఇవి మంచి కార్నరింగ్ గ్రిప్, మరింత ప్రతిస్పందించే డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తాయి. ట్యూబ్‌లెస్ టైర్లు సాధారణంగా తక్కువ రోలింగ్ నిరోధకతను కలిగి ఉంటాయి. ఇది మెరుగైన మైలేజీకి దారి తీస్తుంది. ఇక ప్రతికూలతల గురించి మాట్లాడినట్లయితే, వాస్తవానికి ఇవి ట్యూబ్ టైర్ల కంటే ఖరీదైనవి. వీటి కోసం ప్రత్యేకంగా రూపొందించిన రిమ్‌లను మాత్రమే వాడాల్సి ఉంటుంది.

**ట్యూబ్ టైర్లు..** ట్యూబ్ టైర్లు చాలా కాలంగా వాడుకలో ఉన్నాయి. పేరు సూచించినట్లుగా, ఇవి ట్యూబ్ కలిగి ఉన్న టైర్లు. ట్యూబ్ టైర్ల అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే అవి చౌకగా ఉంటాయి. ఇవి సాధారణంగా ట్యూబ్‌లెస్ టైర్ల కంటే మెయింటేన్ చేయడానికి, రీప్లేస్ చేయడానికి తక్కువ ఖర్చు అవుతుంది. అయితే, వారి ప్రతికూలత ఏమిటంటే, పంక్చర్ విషయంలో ఇబ్బందులు తప్పవు. అయితే ట్యూబ్ టైర్ పంక్చర్ అయితే, అది తక్కువ ఖర్చుతో కూడిన లోపలి ట్యూబ్‌ను ప్యాచ్ చేయడం లేదా మార్చడం ద్వారా సులభంగా రిపేర్ చేయవచ్చు. అవి చాలా రిమ్‌లకు అనుకూలంగా ఉంటాయి.

# రెమిటెన్స్‌లో భారత్ దూకుడు..



రెమిటెన్స్‌లు ఆకట్టుకోవడంలో భారత్ దూసుకు పోతున్నది. గడిచిన ఆర్థిక సంవత్స రంలోనూ భారత్ లోకి 107 బిలియన్ డాలర్ల రెమిటెన్స్‌లు వచ్చాయి. వరుసగా 100 బిలియన్ డాలర్ల మార్క్‌ను అధిగమించడం ఇది రెండోసారి. విదేశాల్లో విధులు నిర్వహిస్తున్నవారు తమ సంపదను తమ కుటుంబీలకు పంపడాన్ని రెమిటెన్స్‌గా వ్యవహరిస్తారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, పోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్లు కలుపుకొని వచ్చిన 54 బిలియన్ డాలర్ల కంటే రెమిటెన్స్‌లు రెండు రెట్లు అధికం. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో 119 మిలియన్ డాలర్లు వచ్చాయి. భారత్‌కు వచ్చిన రెమిటెన్స్‌లో 23 శాతంతో అమెరికా తొలిస్థానంలో నిలువగా, ఆ తర్వాతి స్థానాల్లో గల్ఫ్ దేశాలు ఉన్నాయి.

## బోడ కాకర కిలో రూ.400 లు

### -చికెన్ ధర కంటే అధికమే



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 27( నినాదం):**
బోడ కాకర పేరు వినగానే చాలామందికి వాటి రుచి గుర్తొస్తుంది. వర్షాకాలం సీజన్లో దొరికే బోడ కాకర ధర వింటేనే దడ పుడుతోంది. వారం రోజులుగా మార్కెట్లో కనిపిస్తున్న బోడ కాకర కిలో రూ. 400 లు ధర పలుకుతోంది. ఏటా సీజన్ ప్రారంభంలో అధిక ధర ఉండడం, తరువాత క్రమంగా తగ్గడం జరుగుతోంది. బోడ కాకర రుచితో పాటు పోషకాలు ఉండడం వల్ల ఈ కూర తినేందుకు చాలా మంది ఆసక్తి చూపుతారు. కాగా ప్రస్తుతం మార్కెట్లో చికెన్ ధరను మించి బోడకాకర ధర పలుకుతోంది. చికెన్ కిలో రూ.300లు ఉండగా బోడ కాకర ధర అంతకంటే వంద రూపాయలు అధికంగా ఉంది.

## అక్రిడిషన్ సంబంధం లేకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి!

### -డెమోక్రాటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్!




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 27(నినాదం న్యూస్ ):**
డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యం లో గురువారం రోజున కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌక్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా డి. జె. ఎస్ నాయకులు మాట్లాడుతూ, అక్రీడేషన్ కు సంబంధం లేకుండా, జిల్లాలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ లకు, ఇళ్ల స్థలాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి జర్నలిస్ట్ లకు అమలు చేయాలని కోరారు.సంక్షేమ కార్యక్రమం లలో జర్నలిస్ట్ లకు ప్రత్యేకంగా రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో డి. జె. ఎస్. నాయకులు హరీష్ రెడ్డి, రాందాస్, సంపత్ లింగయ్య, వంశీ, సాయిబాబా, రజనీకాంత్, శ్రీనివాస్ బుచ్చయ్య,మహబూబ్,వెంకట్ పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ లో భారీగా గుట్కా స్వాధీనం

**కాగజ్ నగర్ జూన్ 27 (నినాదం న్యూస్ ):**



కొమరం భీం జిల్లా కాగజ్నగర్ పట్టణంలో గురువారం భారీగా నిషేధిత గుట్కా పొట్లాలను పోలీసులు స్వాధీన పరుస్తున్నారు .ముందస్తు సమాచారం కొరకు కాగాజ్న గర్ దుర్గ నగర్ కాలనీలోని సంజయ్ కిరణ దుకాణంలోని గోదాంలో పోలీసులు తనిఖీ చేయగా దాదాపు రూపాయలు 2,60,000/-రెండు లక్షలా ఆర్వై వాలు రూపాయలు విల్వ గల నిషధిత గుట్కాలు పట్టుకున కాగాజ్నగర్ టౌన్ సిఐ శంకరయ్య ,ఎస్ఐలుఅంజయ్య, మహేందర్ పాల్గొన్నారు .

## 8వ వార్డు పరిధిలో గల వివిధ సమస్యలు

**మంచిర్యాల టౌన్ జూన్ 27 (నినాదం న్యూస్ ):**
మంచిర్యాల పట్టణంలో గల పురపాలక పరిధిలో గల 8వ వార్డులో వివిధ సమస్యలు నెలకొని ఉన్నాయి. రామాలయం శివాలయం దేవాలయ సమీప వీధులలో వాహనాలు నడిపే వాహనదారులకు రోడ్డు పగుళ్ల వలన ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేకాకుండా తాగునీటి సౌకర్యం సరిగ్గా లేదు. ఒకరోజు మంచి నీరు వస్తే మరొక రోజు రాదు. అలాగే మంచినీరు సైతం మురికి మురికిగా వస్తున్నాయి. ఇలా మంచినీరు మురికి రావడం వల్ల ప్రజలు మినరల్ వాటర్ కొనుక్కుని ఆగే దుస్థితి ప్రజలు ఎదుర్కొంటున్నారు. దీనివలన ప్రజల ఆరోగ్య పరిస్థితి దెబ్బతింటుంది. మురికి కాలువల సైతం పురపాలక సిబ్బంది సరైన సమయాలలో శుభ్రం చేయడం లేదు. ఇలా మురికి కాలువలు ఉండటం వల్ల దుర్వాసన వెదజల్లడంతో వివిధ వ్యాధులు సంక్రమిస్తున్నాయి. వీధి దీపాలు సైతం సరిగ్గా వెలగడం లేదు. రాత్రి సమయంలో వాహనదారులకు మరియు నడిచి వెళ్లే ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది.ఇప్పటికైనా మంచిర్యాల పురపాలక సంఘం కమిషనర్ మరియు వార్డ్ కౌన్సిలర్ స్పందించి 8 వార్డులో నెలకొన్న సమస్యలు తీర్చడానికి కృషి చేస్తారని ఆశిద్దాం.

## వర్షం కోసం కప్పతల్లి ఆటలు!

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 27(నినాదం న్యూస్ ):**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో గత కొన్ని రోజులుగా వర్షం రాక పోవడం తో వర్షభావ పరిస్థితు ల నేపథ్యంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ గురువారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కప్పతల్లి ఆడారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కప్పతల్లి ఆట నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరువాక ప్రారంభించి పంట చేలల్లో విత్తనాలు విత్తుకొని రైతన్నలు వర్షం కోసం ఎదురుచూస్తున్నరని, జిల్లాలో గత కొద్ది రోజులుగా వర్షాలు కురవకపోవడంతో రైతులంతా ఆందోళన చెందుతున్నారన్నారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ కప్పతల్లి ఆట ఆడడం జరిగిందన్నారు. ఆసిఫాబాద్ జిల్లా అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కవ్వాల మహేందర్, ఉపాధ్యక్షులు కొండ తిరుపతి, నరేష్ నరేందర్ రాజు సురేష్ ప్రణయ్ పాల్గొన్నారు.

## 'పది' విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్-27( నినాదం) :**



జులై నుంచి పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. కలెక్టరేట్లో గురువారం విద్యా శాఖపై సంభందిత అధికారుల తో కలెక్టర్ సమీక్షించారు. సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పాఠశాలల్లోని విద్యార్థులకు జులై మొదటి వారంలో బేస్ లైన్ పరీక్ష నిర్వహించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యా ప్రమాణాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.'తొలి మెట్టు' కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలన్నారు. విద్యార్థులకు చదవడం, రాయడం వంటి అభ్యాసనలు చేయించాలని కలె క్టర్ సూచించారు. విద్యార్థులకు సుల భంగా అర్థమయ్యే బోధనా పద్ధతులను ఉపాధ్యా యులు అనుసరించాలన్నారు.పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సరాచిం చారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి బోధించే ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలన్నారు.

## మంత్రిపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**మంథని టౌన్ జూన్ 27 (నినాదం న్యూస్) :**



మంథని పట్టణంలో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గొటికారి కిషన్ జి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ కార్యదర్శి మంథని సురేష్ గురువారం ప్రెస్ క్లబ్లోఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కమాన్పూర్ జడ్పిటిసి పుట్ట మదూకర్, కాటారం బిజెపి నాయకులు చల్ల నారాయణరెడ్డి , మంత్రి శ్రీధర్ బాబుపై వారి కుటుంబం పై చేస్తున్న అసత్యపు ఆరోపణలు మానుకోవాలని వారుధ్వజమెత్తారు . పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ఎంత అవినీతి జరిగిందో ప్రజలందరికీ తెలుసు అని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం లో మంథనిలో రామ లక్ష్మణుల పాలన కొనసాగుతుందన్నారు 2013లో నీ సంపాదన ఎంత ఎమ్మెల్యేగా గెలిచాక నీ సంపాదన ఎంత అని ప్రశ్నించారు.. ప్రభుత్వ అనుమతులతోనే నిబంధనల మేరకు ఇసుక పుట్టి రవాణా జరుగుతుందని అక్రమాలు ఏమి జరగడం లేదు అని అన్నారు శ్రీధర్ బాబు శీను బాబు డబ్బులతో వ్యవహారం నడిపిస్తే చల్ల నారాయణరెడ్డి పుట్ట మధుల కంటే ఎక్కువ ఆస్తులు సంపాదించుకునే వాళ్లని అన్నారు.పుట్ట మధు ఎమ్మెల్యేగా గెలిచినంక ఎస్సీ, ఎస్టీలపై మైనార్టీలపై దాడులు జరిగాయని సందర్భంగా గుర్తు చేశారు శ్రీధర్ బాబు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు పుట్ట మధు, చల్ల నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అనేక అవినీతికి పాల్పడ్డారని అనేక అక్రమ ఆస్తులు సంపాదించుకున్నారని, ఆనాడు మిమ్మల్ని శ్రీధర్ బాబు ఆదరించకుంటే మీరు రాజకీయంగా మీ స్థానం ఎక్కడుండేదో ప్రశ్నించుకోవాలని సూచించారు. మీ ఉనికిని కాపాడుకోవడానికి శ్రీధర్ బాబు పై లేనిపోని విమర్శలు సోషల్ మీడియా వేదికగా చేస్తున్నారని ఇది మీకు తగదని మీ గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదేనని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవితేజ గౌడ్, పర్ష వేన మోహన్ బండారి ప్రసాద్, టి.రాజు, సాదుల శ్రీకాంత్ సందీప్ గౌడ్ ,కందుకూరి రామ్మూర్తి బాస అశోక్ ,బజారు మల్లేష్, పి రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## వానరానికి ఘనంగా వీడ్కోలు

**మునగాల,జూన్ 27 (నినాదం న్యూస్):** కన్న తల్లిదండ్రులనే పట్టించుకోని ఈ రోజుల్లో గ్రామంలో రిక్షా పై పాడె కట్టి, డప్పు చప్పుళ్లతో శవయాత్ర చేసారు. అందులో కొత్తేముంది అనుకుంటున్నారా? నిజమే కొత్తగా ఏమీ లేదు.. కాకపోతే శవయాత్ర చేస్తున్నది... మానవ శవానికి కాదు. వానరానికి,కన్న తల్లిదండ్రులనే పట్టించుకోని ఈ రోజుల్లో అంత్యక్రియలు చేసి మానవత్వం చాటుకున్నారు... మునగాల మండల కేంద్రంలో మంగళ వారం ఆవిష్కృతమైనది. మునగాల మండల కేంద్రంలో ఒక ఇంట్లో చెట్టు పై నుంచి పొరపాటున క్రిందపడి మృతి చెందింది.

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి





**సుల్తానాబాద్, జూన్ 27 (నినాదం న్యూస్):**
పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషాల తో సుభిక్షంగా ఉండాలి అని మాజీ జెడ్పిటిసి గు ర్రాల మల్లేశం కోరారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాలలో ముదిరాజ్ కులస్తుల ఆ రాధ్య దైవ మైన పెద్దమ్మ తల్లి బోనాలు గురువా రం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్య క్షులు గుర్రాల మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహిం చారు.ముదిరాజ్ మహిళలు భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తుకొని పురవీధుల్లో తిరుగుతూ డప్పు చప్పు ళ్లతో,శివసత్తుల పూనకాలతో అమ్మవారి ఆల యానికి చేరు కొని భోనం చెల్లించి మొక్కులు స మర్పించారు.ఈ సందర్భంగా గుర్రాల మల్లేశం మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలం తా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యే క పూజలు నిర్వహించారు.ప్రతి ఏటా పెద్ద మ్మతల్లికి బోనాల సమర్పించడం ఆనవాయితీ గా వస్తుందని అన్నారు.అలాగే ప్రజలందరూ పాడి పంటలతో సంతోషంగా ఉండాలని బోనం ఎత్తుకొని మొక్కులు చెల్లిం చారు.ఈ కార్యక్ర మంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్,కార్యదర్శి కం కణాల సతీష్,వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, డైరెక్టర్లు సనవేణి లక్ష్మయ్య, కంకణాల కనక య్య,భూత గడ్డ కనకయ్య,ఉస్తేం లక్ష్మీనారాయ ణ,కంకణాల శ్రీనివాస్,పోచవేణి రవి,మాజీ ఎం పీటీసీ కంకణాల ఆశాలు,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ ప్రెసిడెంట్ ఉస్థె%శీ% రవి, సిద్ధ తిరుపతి,పురం రమణ,గుర్రాల కిరణ్, మ హిళలు,ముదిరాజ్ కులస్తులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు!

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 27(నినాదం న్యూస్ ):**



తెలంగాణ రాష్ట్రంలో గల మూడు క్రీడా పాఠశాలల (హకింపేట్, కరీంనగర్, ఆదిలాబాద్,) కోసం ఎంపిక పోటీల్లో భాగంగా కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని 2024-25 సంవత్సరంలో నాలుగో తరగతి చదువుతున్న బాల,బాలికలకు , స్థానిక గిరిజన క్రీడా పాఠశాల మైదానంలో ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో జిల్లాలోని 27 మంది పాల్గొన్నారు ఇందులో అత్యంత ప్రతిభ కనబరిచిన వారిని జులై 8న హకింపేట్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడ పాఠశాల ఎంపిక పోటీలకు పంపిస్తామని డివైఎస్ఓ ఆర్ రమాదేవి తెలిపారు. గత సంవత్సరం నిర్వహించిన క్రీడ పాఠశాలల పోటీలలో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుంచి ముగ్గురు క్రీడాకారులు ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ పి ఉద్ధవ్, నీతి ఆయోగ్ బాధ్యులు రాహుల్, ఓ ఎస్ డి సుధాకర్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి పసాంబశివరావు , గిరిజన క్రీడల అధికారి బండ మీనా రెడ్డి, సీనియర్ వ్యాయమ ఉపాధ్యయులు సట్ల శంకర్, విద్యాసాగర్, మధుసూదన్, వెంకటేష్, ఇందిరా, గుండం లక్ష్మణ్, కోచ్ లు విద్యాసాగర్, అరవింద్, జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నేరాల అదుపుకోసమే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 27 (నినాదం న్యూస్):**



గ్రామాలలో నేరాల అదుపు కోసమే పోలీస్ కమ్యూనిటీ కాంట్రాక్టు కార్యక్రమం నిర్వహిస్తున్నామని బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దిన్ అన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా తాళ్ళగురజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని లంబాడీతండా గ్రామంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ అదేశాల మేరకు,మంచిర్యాల డిసిపి భాస్కర్ పర్యవేక్షణలో బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ ఆధ్వర్యంలో గురువారం పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు ప్రజల రక్షణ,భద్రత పోలీస్ బాధ్యత అని,కాలనీలలో కొత్త వ్యక్తులు,ఎవరైనా నేరస్తులు షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని,యువత చెడు అలవాట్లకు గంజాయి,మద్యం,డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని,లేదా100నంబర్ కి కాల్ చేయాలని సూచించారు.సైబర్ నేరాలు,మోసగాళ్ల ఫోన్ కాల్స్,మెసెజ్,వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు.ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు.కాలనీలలో స్వీయ రక్షణ కొరకు సిసి కెమెరాలను అమర్చుకోవాలని,ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని,భద్రతా పరమైన అంశాలలో సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాల నివారణ,ఆత్మహత్యలు,లైంగిక వేదింపులు,గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలు సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయని అన్నారు.సాంఘిక దురాచారాలపై,వివిధ చట్టాలపై ప్రజలను చైతన్య పరుస్తు షీ టీం, డయల్ 100గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు నరేష్,రమేష్,ప్రసాద్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ పరీక్షలు రద్దు చేయాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 27 (నినాదం న్యూస్):**



నీట్ పేపర్ లీకేజ్ అయినందుకు నిరసనగా పరీక్ష రద్దు చేయాలంటు జాతీయ యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు ఢిల్లీలోని పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో జాతీయ యువజన అధ్యక్షుడు బివి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం జంతర్ మంతర్ ధర్నా చౌక్ లో ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు,ఎంపిటిసి ముడిమడుగుల మహేందర్ మాట్లాడుతు బిజెపి ప్రభుత్వంలో అనేక రకాల పరీక్ష పేపర్ లీకేజ్ అవుతున్నాయని,ముఖ్యంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టాల్సిన నీట్ పరీక్ష పేపర్ లో లీకేజీలు చేసి 28లక్షల50వేల విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు.అయినప్పటికీ ఇప్పటివరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నీట్ పరీక్ష పై స్పందించకపోవడం దారుణమని ఆయన అన్నారు.మరి గతంలో ఇలాంటి పరీక్ష పేపర్లు లీక్ అయినప్పుడు ఆ పరీక్ష లనే రద్దు చేసిన సందర్భాలు ఉన్నాయని,ఇప్పుడు కూడా అలానే నీట్ పరీక్ష పేపర్ ను రద్దు చేసి మళ్లీ నీట్ పరీక్షను విద్యార్థులకు ఎలాంటి రుసుము లు పరీక్ష రాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులకు మద్దతుగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి,పెద్దపల్లి పార్లమెంట్ ఎంపి గడ్డం వంశీకృష్ణ,పలువురు తెలంగాణ ఎంపి లు చామల కిరణ్ కుమార్ రెడ్డి,రఘువీరారెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల సమస్యలపై

## నిరంతర పోరాటం : డీజేఎఫ్

**నినాదం ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో కొమరంభీమ్ అసిఫాబాద్ బస్టాండ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు డీజే ఎఫ్ (డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్) రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది.అనంతరం కొమరం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రేకి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కొమరం భీం జిల్లా డీజే ఎఫ్ అధ్యక్షుడు ఎండి మెహబూబ్ అలీ మరియు ప్రధాన కార్యదర్శి సోగాల గౌతం మాట్లాడుతూ అక్రిడిటేషన్ కార్డ్స్ లతో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వడంతోపాటు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని, జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత విద్య అందించాలని, వర్కింగ్ జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో డిజెఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోటపలుకుల వెంకట్, డీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి మల్లయ్య మహర్షి, కొమురం భీం జిల్లా గౌరవాధ్యక్షుడు అజ్మీరా శ్యాం నాయక్, కొమరంభీం జిల్లా కోశాధికారి ముక్క సంపత్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, ఏడిజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు లింగయ్య, కొమరంభీం జిల్లా ఉపాధ్యక్షుడు దాగం బుచ్చయ్య,పందిర్ల మధునయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ గాంధర్ల సాయిబాబా,ప్రచార కార్యదర్శి తోడే హరీష్ రెడ్డి, రంక రాందాస్ కార్యవర్గ సభ్యులు నరేష్, అజయ్, వంశీ, మోసిన్ ఆత్మార్ రెహమాను తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నినాదం కథనానికి స్పందించిన తహసీల్దార్ కార్యాలయం

**మంచిర్యాల టౌన్ జూన్ 27 (నినాదం న్యూస్ ):**
మన నినాదం పత్రికల్లో ప్రచురితమైన "సమాచార హక్కు చట్టాన్ని కాల రాస్తున్న తహసిల్దార్ సిబ్బంది " అనే కథనానికి స్పందించిన కార్యాలయ సిబ్బంది తహసిల్దార్ 2005 సమాచార హక్కు చట్టం వలన సమాచారాన్ని తెలిపే అధికారుల వివరాలతో బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది అని అలాగే వివిధ సమస్యలలో నెలకొన్న ప్రజలకు కార్యాలయంలో ఎన్ని రోజులు సమస్యలు పరిష్కారం అవుతాయో తెలిపే సమాచార హక్కు చట్ట సూచిక బోర్డ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## పేదలపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 27 (నినాదం న్యూస్):**



మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలో ఇల్లు లేని నిరుపేదల గుడిసెలను ధ్వంసం చేసి దాడి చేసిన భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు.ఇండ్లు లేని నిరుపేదలు తాత్కాలికంగా ఇండ్ల నిర్మాణం చేసుకుంటే ఆ భూమిపై కన్నేసిన కబ్జాదారులు వారిపై విచక్షణ రహితంగా దాడి చేసి చంపడానికి ప్రయత్నించారని ఈ ఘటనపై జిల్లా కలెక్టర్,జిల్లా పోలీస్ అధికారులు,స్థానిక చెన్నూరు ఎమ్మెల్యే లు స్పందించి బాధితుల పక్షాన నిలబడి న్యాయం జరిగేలా చూడాలని కోరారు.గుడిసెలలో ఉంటున్న నిరుపేదలకు రక్షణ కల్పించి,దాడిలో గాయపడిన నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## డీజీఎం సివిల్ ను సన్మానించిన ఏపీఏ జి.ఎం



**రామగిరి జూన్ 27 నినాదం న్యూస్:**
రామగుండం -3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో డీజీఎం సివిల్ శ్రీ పద్మరాజు ఈనెల జూన్ 30న ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా గురువారము ఏపీ ఏ జిఎం కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మానము కార్యక్రమం లో ఏ పీ ఏ జనరల్ మేనేజర్ కె. వెంకటేశ్వర్లు లతో పాటు ఇతర అధికారులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కే .నాగేశ్వరరావు, ఎస్ వో టూ జీ ఎం బి. సత్యనారాయణ, డీజీఎం పర్చేస్ పిడి సుధాకర్, అధికారులు రాజేంద్రప్రసాద్, రామకృష్ణ తోపాటు సివిల్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సింగరేణి నూతన అధ్యక్షుడిగా అంజయ్య




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 27 (నినాదం న్యూస్):**
లయన్ బండి ప్రభాకర్ అధ్యక్షతలో 2024,25 సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ ఆఫ్ సింగరేణి అధ్యక్షులుగా లయన్ కొంకటి అంజయ్య ను సభ్యులు గురువారం ఎన్నుకున్నారు.అదేవిధంగా కార్యదర్శి గా లయన్ వంగల చక్రపాణి,కోశాధికారిగా లయన్ కోడిప్యాక శ్రీనాథ్,మెంబర్షిప్ కో ఆర్డినేట్ గా లయన్ బోనగిరి వేణుగోపాల్, సర్వీస్ కో ఆర్డినేట్ గా లయన్ పెద్ది రాజేందర్,మార్కెటింగ్ కో ఆర్డినేట్ గా లయన్ నల్మాసు సంతోష్ లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సింహరాశి కోదండరాం,జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ లయన్ కట్కూరి సత్యనారాయణ,రీజినల్ చైర్ పర్సన్ లయన్ అరికెల రాజయ్య,జోన్ చైర్ పర్సన్ లయన్ కుడికాల పాపయ్య,ప్రోగ్రాం చైర్ పర్సన్ లయన్ రేణికుంట్ల శ్రీనివాస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం ఎక్కడి చెత్త అక్కడే

## • కంపు కొడుతున్న డ్రైనేజీలు • పొంచి ఉన్న సీజనల్ వ్యాధులు





**కాటారం, జూన్ 27 (నినాదం న్యూస్):** కాటారం మండలంలో పారిశుధ్య సేవలు నామ మాత్రంగా మారాయి. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో కార్యదర్శులు తమ బాధ్యతను విస్మరిస్తున్నారు. దీంతో ఎక్కడ చెత్త అక్కడే అన్నట్లుగా మారింది. అసలే వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు పొంచి ఉన్నాయి. అస్తవ్యస్తంగా మారిన పారిశుధ్యం ఇలాగే కొనసాగితే సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉందని పలు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాటారం మండలంలో 24 పంచాయతీ లున్నాయి. వీటి పరిధిలో 54 గ్రామాలున్నాయి. పారిశుధ్య సేవలకు గానూ 116 మంది కార్మికులున్నారు. కాగా కాటారం మండల కేంద్రంలోని పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచి కంపు కొడుతున్నాయి. మరోవైపు నివాసాల మధ్య నీటిమడుగులు దోమలకు నిలయంగా మారాయి. పందులు, పశువులు వాటిలో దొర్లుతూ అశుభ్రతను పెంచుతున్నాయి. మరోవైపు వీధుల్లో చెత్తాచెదారం పేరుకు పోతోంది. దాదాపు అన్ని వార్డుల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. స్థానిక పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడంతో మండల కేంద్రంలోనే సమస్య నెలకొంది. పారిశుధ్య కార్మికులు 44 మంది ఉన్న కాటారంలోనే పారిశుధ్య సేవలు గాడి తప్పగా ఇక గ్రామాల్లో పరిస్థితి చెప్పనక్కర్లేదు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఇంతకంటే అధ్వాన పరిస్థితి. గ్రామాల్లోని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. మొత్తం పారిశుధ్ద సమస్య మాత్రం అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి. మండల కేంద్రంలోనైతే పరిస్థితి దారుణంగా ఉంది. రోజూ చెత్త సేకరిస్తున్నామని చెబుతున్న ఎక్కడి గొంగడి అక్కడే అన్నట్టు ఉంది. కాటారంలోని దుకాణాల సముదాయాలతోపాటు కాలనీల్లోనూ చెత్తాచెదారం కుప్పలుతెప్పలుగా పేరుకుపోతోంది. గతంలో వేలాది రూపాయలు ఖర్చు చేసి పంచాయతీ అధికారులు చెత్త కుండీలు ఏర్పాటు చేసిన వీటి నిర్వహణ సరిగ్గా లేక నిరుపయోగంగా మారాయి. కాటారంలోని అయ్యప్ప ఆలయ వీధి, హమాలీ వీధిలో జనావాసాల మధ్య నీరు నిల్వ ఉండడంతో కాలనీవాసులు రోగాలభారిన పడుతున్నారు. గతేడాది ఈ కాలనీ వాసులు మలేరియా. డెంగీ. జ్వరాలు భారిన పడ్డాడు. అయితే మళ్లీ అదే పరిస్థితి పున రావృతమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రధాన వీధుల్లో డ్రెయినేజీ నీరు రోడ్లపైనే పారుతోంది. ఫాగింగ్, డ్రెయినేజీల్లో దోమల స్ప్రేలు, క్లోరినేషన్ చర్యలు చేపట్టాల్సి ఉండగా ఇంత వరకు ఆ దిశగా ప్రయత్నాలు జరుగలేదు.

**పరిశీలిస్తాం...**

**మండల కేంద్రంతోపాటు గ్రామాల్లోని పారిశుధ్య సమస్య పరిష్కరిస్తాం. జనావాసాల మధ్య నిల్వ ఉన్న మురుగు నీటిని త్వరలోనే తొలగిస్తాం. సీజనల్ వ్యాధులు సోకకుండా తగు చర్యలు తీసుకుంటాం. - ఉపేంద్రయ్య కాటారం ఎంపీఓ**

## జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తా

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి, (నినాదం న్యూస్):** ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో మీడియాతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో గణనీయమైన ఒరవడులు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. జిల్లా అభివృద్ధిపై తన ప్రాధామ్యాలను పాత్రికేయులతో పంచుకున్నారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి కృషి చేస్తానని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యా ప్రమాణాలు పెరుగుదలకు పాఠశాలలపై పర్య వేక్షణ పెంచుతామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చేపట్టిన పనులు పూర్తయ్యేలా చొరవ చూపుతామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను బలోపేతం చేసి పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపా యాలు కల్పించి వైద్యంపై ప్రజలకు నమ్మకం పెంపొందిస్తామని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా ఉచిత వైద్య పరీక్షలు ప్రజలు వినియోగించు కునేలా అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాలు మొదలుకొని సర్వజన ఆసుపత్రి వరకు కాలానుగుణంగా వచ్చే వ్యాధులు ప్రబలకుండా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. వర్షాకాలంలో వరద ప్రభావిత ప్రాంతాలను ముందస్తుగా గుర్తించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవడానికి మండల వారిగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నామని తెలిపారు. ముంపు ప్రాంతాలను గుర్తించి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులు కలెక్టరేట్ ముందు పాత్రికేయులకు కేటాయించిన స్థలాల్లో ఇండ్లు నిర్మాణానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో పాత్రికేయుల పిల్లలకు 50% శాతం ఫీజు రాయితీ కల్పించాలని, అర్హులైన పాత్రికేయులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపి ఆర్వో శ్రీనివాస్, పాత్రికేయులు పాల్గొన్నారు.

## గుంతల మయం గుండెల్లో భయం



- భయం గుప్పెట్లో ప్రయాణం
- అస్తవ్యస్తంగా సుల్తానాబాద్ రోడ్లు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు
- ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న అధికారులు



**సుల్తానాబాద్, జూన్ 27 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని రోడ్ల పరిస్థి తి దారుణంగా తయారైంది. ముఖ్యంగా అంబే ద్కర్ చౌరస్తా నుండి ఎంపీడీవో కార్యాలయం, ప్ర భుత్వ ఆసుపత్రి, నీరుకుల్ల రోడ్డు,మసీదు వద్ద రోడ్లు భారీ గుంతలమయం అవ్వడంతో వాహ నదారులు చావు నోట్లో తలపెట్టి ప్రయాణం చేసే పరిస్థితి ఏర్పడింది. సుల్తానాబాద్ నుండి కాల్వ శ్రీరాంపూర్, జమ్మికుంట, ఓదెల తదితర మండలాలకు ప్రయాణం చేయాలంటే ఇదే ప్రధానరహదారి. అలాంటి ప్రధాన రహదారిపూర్తిగా ధ్వంసమై ప్రమాదాలకు గురవుతున్నామని ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రతి రోజు గ్రానైట్ రవాణా లారీలతో రోడ్లు ధ్వంసం అవుతున్న అధి కారులు పట్టించుకోవడం లేద ని, అధ్వానమైన రోడ్లతో ఇబ్బంది పడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ప్రజలు వాపోతున్నారు.గ్రానైట్ లారీలే కాగా గత ప్రభుత్వం ఏర్పాటుచేసిన అనేక మైన ఇసుక క్వారీల ద్వారా నిత్యం వందల సంఖ్యలో ఇసుక లారీలు ఈ రహదారిగుంట వెళ్లడం వలన రహదారి పూర్తిగా దెబ్బతింది.ఈ రోడ్డు పై వెళ్తున్న వాహనాల రద్దీతో ప్రజలకు ఇబ్బందిగా మారింది, గ్రానైట్ లారీలు నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడ్ తో వెళుతున్న అధికారులు పట్టించు కోవడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.తెలంగాణ చౌరస్తా నుండి గట్టేపల్లి రోడ్డు వరకు తారు రోడ్ల తో పాటు సీసీ రోడ్లు సైతం చెడిపోయి ప్రయాణీకులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి మూల మలుపు వద్ద వర్షం పడితే చాలు గుంతల్లో నీరు నిలిచి ఉంటుంది.ఆ గుంత లతో ద్విచక్ర వాహనాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీరుకుల్ల రోడ్డు మసీదు వద్ద సీసీ రోడ్డు పగిలిపోయి పెద్దపెద్ద పెచ్చులు పైకి లేవడంతో భారీ గుంతలు ఏర్పడి రోడ్డుపై ప్రయాణించే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఈ మార్గం ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.అలాగే మండల పరిషత్ కార్యా లయం పక్కన పెద్ద పెద్ద గోతులు పడి ద్విచక్ర వాహనాలపై వెళ్లే వా రికి తీవ్ర ఇబ్బందులతొ నరకయా తన పడుతున్నారు. మజీద్ ముందు మూల మలుపు వద్ద లోతైన గుంత ఏర్పడి ద్విచక్ర వాహనదారులకు ఏ సమయంలో ఏం జరుగుతుందో అని భయ భ్రాంతులకు గురవుతున్నారు. అంబేద్కర్ చౌరస్తా వ ద్ద రోడ్డు కటింగ్ తో భారీ గుంత ఏర్పడి ప్రతిరోజు హమాలి, రైల్వే కార్మికులు ద్విచక్ర వాహనదారులు అనేక సందర్భాలలో కిందపడి గాయాల పాలయ్యారు. ఏదో ఒక ప్రమాదం,లారీలు చెడిపోవడం జరుగుతున్నాయి. దీనివల్ల రాకపోకలకు ఇబ్బందిగా మారుతుంది.ఇవే కాకుండా ఈ రహదారి నుండి పెద్ద పెద్ద బండ రాళ్లతో అధికలోడుతో గ్రానైట్ లారీలు,గోదాములు,రైల్వే వ్యాగన్ కు వెళ్లే లారీలు,ఇటుక బట్టీలకు మట్టి రవాణాతో రోడ్లు పూర్తిగా చెడిపోయాయి.అలాగే దుమ్ము ధూళితో ప్రజలు రోగాల బారినపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి రహదారులు పూర్తిగా ధ్వంసం కాకముందే ప్రజలు ఇబ్బందుల పాలు కాకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

## ఆషాఢ మాసం బోనాల జాతర సందర్భంగా సమీక్షా సమావేశం



**హైదరాబాద్, జూన్ 27 (నినాదం న్యూస్) :** సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆషాఢ మాసం బోనాల జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బి సీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సమీక్షా సమావేశం.లో పాల్గొన్న డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి బోనాల జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరిన డిప్యూటీ మేయర్.. సమావేశం లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గారు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ,కమిషనర్ హన్మంతరావు , . పోలీస్ , జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బి,వాటర్ వర్క్స్ ,విద్యుత్ ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్యాంగ్ స్టర్ మూవీ టీజర్ లాంచ్



**చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంచన్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా గ్యాంగ్ స్టర్. ఈ చిత్రంలో అభినవ్ జనక్, అద్ల సతీష్ కుమార్, సూర్య నారాయణ తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్‌లో రవి, నరసింహా సమర్పణలో ఈ చిత్రానికి కొరియోగ్రఫీ, ఎడిటింగ్, ఫైట్స్ అందించడమే కాదు నిర్మిస్తూ దర్శకత్వం వహించారు . చంద్రశేఖర్ రాథోడ్. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న గ్యాంగ్ స్టర్ సినిమా ఆగస్టులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.**




తాజాగా ఈ చిత్ర టీజర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటుడు అభినవ్ జనక్ మాట్లాడుతూ - రెండు గ్యాంగ్స్ మధ్య వార్ ను మా డైరెక్టర్ చంద్రశేఖర్ ఆకట్టుకునేలా డిజైన్ చేశాడు. ప్రతి సీన్ రిచ్ గా ఉంటుంది. ఈ చిత్రంలో నేనొక ఇంపార్టెంట్ రోల్ ప్లే చేశాను. గ్యాంగ్ స్టర్ మా అందరికీ మంచి పేరు తెచ్చే సినిమా అవుతుంది. అన్నారు. నటుడు అద్ల సతీష్ కుమార్ మాట్లాడుతూ - గ్యాంగ్ స్టర్ సినిమాతో సక్సెస్ కొట్టబోతున్నాం. ఈ మూవీ ఆడియెన్స్ కు మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. ఒక టీచర్ కు ఉన్నంత పేషెన్స్ మా డైరెక్టర్ గారికి ఉంది. మాతో క్యారెక్టర్స్ బాగా చేయించాడు. ఆల్ ది బెస్ట్ టు ఎంటైర్ టీమ్. అన్నారు. రచయిత మామిడి హరికృష్ణ మాట్లాడుతూ - కలలు కనాలి వాటిని సాకారం చేసుకోవాలి అని అన్నట్లు..చంద్రశేఖర్ రాథోడ్ తను హీరో కావాలి, ఫిలిం మేకర్ కావాలనే కలకన్నాడు. గ్యాంగ్ స్టర్ చిత్రంతో ఆ కలను నిజం చేసుకున్నాడు. మేము ఈ సినిమాను చూశాం చాలా బాగుంది. ఇటీవల కాలంలో నాకు బాగా నచ్చిన టీజర్ గ్యాంగ్ స్టర్ మూవీదే. ఈ టీజర్ కూడా తనే కట్ చేశాడు. ప్రతి విషయంలో చంద్రశేఖర్ ఇన్వాల్వ్ ఈ మూవీని తెరకెక్కించాడు. ఖచ్చితంగా తన కష్టానికి ఫలితం ఉంటుంది. గ్యాంగ్ స్టర్ సినిమాను మీడియా, ప్రేక్షకులు అంతా ఆదరించాలని కోరుతున్నా. అన్నారు. నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ - సినిమాకు ఒక డిపార్ట్ మెంట్ వర్క్ చేయడమే కష్టం. అలాంటిది నాలుగైదు క్రాఫ్ట్ చేస్తూ దర్శకత్వ బాధ్యతలు వహిస్తూ హీరోగా నటించడం మామూలు విషయం కాదు. చంద్రశేఖర్ లాంటి వాళ్లు నిజంగా ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకోవాలి. వీళ్లు ఇండస్ట్రీకి అవసరం, ప్రేక్షకులకు కూడా అవసరం. గ్యాంగ్ స్టర్ సినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు. హీరోయిన్ కాశ్వీ కాంచన్ మాట్లాడుతూ - గ్యాంగ్ స్టర్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రంలో నాకు అవకాశం ఇచ్చిన దర్శకుడు చంద్రశేఖర్ గారికి థ్యాంక్స్. 24 గంటలు కష్టపడేంత ప్యాషన్ సినిమా మీద ఉన్న వ్యక్తి ఆయన. ఈ సినిమా బిగ్ హిట్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు. రజాకార్ మూవీ డైరెక్టర్ యాట సత్యనారాయణ మాట్లాడుతూ - గ్యాంగ్ స్టర్ మూవీ టీజర్ చూసి ఎడిటర్ బాగా కట్ చేశాడు అని చెప్పాను. ఎడిటర్ కూడా చంద్రశేఖర్ చేశాడని తెలిసి ఆశ్చర్యపోయా. టీజర్ లోని సీక్వెన్స్ ఒకటి నన్ను బాగా ఇంప్రెస్ చేసింది. ఇది స్టార్స్ లేరు కాబట్టి చిన్న సినిమా అంటున్నారు గానీ ఇది కంటెంట్ పరంగా పెద్ద సినిమా. దర్శకుడిగా, నిర్మాతగా, రచయితగా, స్టంట్స్, కొరియోగ్రాఫర్ గా చంద్రశేఖర్ సక్సెస్ అయ్యాడు. ఇక ఏ క్రాఫ్ట్ లో ముందుకు వెళ్లాలో తానే నిర్ణయించుకోవాలి. అన్నారు. నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్ కుమార్ మాట్లాడుతూ - గ్యాంగ్ స్టర్ సినిమా టీజర్ చూసి నేను డిస్ట్రబ్ అయ్యాను. అంత బాగుంది టీజర్. కల్కి సినిమా మనం థియేటర్‌లో చూస్తున్నాం. అందులోని ఓ ఆరు నిమిషాలు ఎలా ఉంటుందో అంత పవర్ ఫుల్ కంటెంట్ గ్యాంగ్ స్టర్ టీజర్‌లో చంద్రశేఖర్ రాథోడ్ చూపించాడు. మంచి టీమ్ తో ఈ సినిమా చేసిన చంద్రశేఖర్ కు సక్సెస్ దక్కాలని కోరుకుంటున్నా. అన్నారు. హీరో, దర్శక నిర్మాత చంద్రశేఖర్ రాథోడ్ మాట్లాడుతూ - సినిమా అంటే నాకు చాలా ఇష్టం. అన్నపూర్ణ స్టూడియోస్ లో డీఎఫ్ టీ కోర్స్ చేశాను. కొన్ని షార్ట్ ఫిలింస్ చేసిన తర్వాత నాలుగేళ్ల కిందట ఈ మూవీ స్టోరీ డెవలప్ చేశాం. ఆ తర్వాత ఒక్కొక్కటిగా వర్క్ చేసుకుంటూ వచ్చాం. మనం ఏదైనా బలంగా అనుకుంటే జరిగి తీరుతుంది అనేందుకు గ్యాంగ్ స్టర్ సినిమా ఎగ్జాంపుల్. మాకు ఫిలిం మేకింగ్ లో ఎన్నో ఇబ్బందులు వచ్చేవి. అయితే ఎలాగోలా, ఎవరో ఒకరి ద్వారా అవి సాల్వ్ అయ్యేవి. ఈ రోజు మా ఈవెంట్ కు ఇంతమంది పెద్దలు వచ్చి బ్లెస్ చేయడం కూడా నేను ఎక్స్ పెక్ట్ చేయలేదు. సినిమా టైటిల్స్ లో నాలుగైదు పేర్లు నావే ఉండాలని నేను అనుకోలేదు. డబ్బులు లేక ఫైట్స్, ఎడిటింగ్, కొరియోగ్రఫీ నేనే చేసుకున్నా. గ్యాంగ్ స్టర్ సినిమా టీజర్ ను విజయేంద్రప్రసాద్ గారికి చూపించాను. ఆయన హగ్ చేసుకుని టీజర్ బాగుందంటూ ఆశీర్వదించారు. నా ముందే దిల్ రాజు గారికి ఫోన్ చేసి గ్యాంగ్ స్టర్ సినిమా టీజర్ చూశాను బాగుంది మీరూ చూడండి అని అడిగారు. ఏడాదిన్నరగా దిల్ రాజు గారిని కలిసేందుకు నేను ప్రయత్నించినా కానిది విజయేంద్రప్రసాద్ గారి ఒక్క ఫోన్ తో అయ్యింది. దిల్ రాజు గారు టీజర్ చూసి బాగుందన్నారు. వారి సంస్థలో మా సినిమా రిలీజ్ కావాల్సిఉంది. వారి టీమ్ చూసి డిసైడ్ చేయబోతున్నారు. రేపు రాజమౌళి గారు కూడా మా సినిమా టీజర్ చూస్తారని ఆశిస్తున్నా. త్వరలోనే మీ ముందుకు మా గ్యాంగ్ స్టర్ సినిమాను తీసుకు రాబోతున్నాం. కల్కితో పాటు మా మూవీ టీజర్ కొన్ని థియేటర్స్ లో ప్లే చేస్తున్నాం. కల్కి మూవీ వెయ్యి కోట్ల వసూళ్లు సాధించాలి. అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బోగేంద్ర గుప్తా, డైరెక్టర్ డాక్టర్ కాజా, డిస్ట్రిబ్యూటర్ అచ్చిబాబు ఎం అతిథులుగా పాల్గొన్నారు నటీనటులు - చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంఛన్, అభినవ్ జనక్, అద్ల సతీష్ కుమార్, సూర్యనారాయణ తదితరులు

టెక్నికల్ టీమ్... సమర్పణ - రవి అండ్ నరసింహా, బ్యానర్ - వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్, కెమెరామెన్ GL బాబు, Co డైరెక్టర్.. విజయ్ సారధి, పీఆర్ఓ - శ్రీపాల్ చొల్లేటి, ఫైట్స్, కొరియోగ్రఫీ, ఎడిటింగ్, రచన, నిర్మాత దర్శకత్వం- చంద్రశేఖర్ రాథోడ్

## విజయ్ సరసన జాన్వీకపూర్

### కోలీవుడ్‌లో జోరుగా ప్రచారం

నినాదం సినిమా



అగ్రనటుడు విజయ్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ నటించనుందనే వార్త కోలీవుడ్‌లో హల్చల్ చేస్తుంది. ప్రస్తుతం విజయ్ 'ది గోట్' చిత్రంలో నటిం చారు. ఆ తర్వాత హెచ్. వినోద్ దర్శకత్వంలో విజయ్ తన 69 వ చిత్రంలో నటించనున్నారు. ఇందులో పలువురు హీరోయిన్ల పేర్లను పరిశీలించినప్పటికీ చివరకు జాన్వీ కపూర్‌ను ఎంపిక చేసినట్టు వార్తలు వస్తున్నాయి. ఇటీవల కాలంలో జాన్వీ కపూర్ ఎక్కువగా ముంబై టు చెన్నై మధ్య చక్కర్లు కొడుతున్నారు. చెన్నైతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోని పుణ్యస్థలాలను సందర్శిస్తోంది. అయితే, తన తల్లి శ్రీదేవి నిలదొక్కుకున్న తమిళంలో తాను ఎంట్రీ ఇచ్చేందుకు ఆమె ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో తన కుమార్తె కోర్కెను తీర్చేందుకు ఆమె తండ్రి, బాలీవుడ్ నిర్మాత బోనీ కపూర్ ముందుకు వచ్చారు. విజయ్ 69వ చిత్రంలో కుమార్తెకు అవకాశం ఇప్పించేందుకు తన వంతు ప్రయత్నాలు మొదలుపెట్టారు. దీనికి కారణం లేకపోలేదు. హెచ్. వినోద్ దర్శకత్వంలో అజిత్ హీరోగా నటించిన 'వలిమై', 'తుణివు' చిత్రాలను బోనీ కపూర్ నిర్మించారు. దీంతో దర్శకుడు హెచ్. వినోద్ - బోనీ కపూర్ మధ్య మంచి సత్సంబంధాలు ఉండటంతో విజయ్ చిత్రంలో జాన్వీ కపూర్‌ను హీరోయిన్‌గా నటింపజేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారని టాక్ వినిపిస్తుంది. మరో వైపు జాన్వీ కపూర్ ఇప్పటికే సౌత్‌లో తన సత్తా చాటేందుకు సిద్ధమైంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ 'దేవర సినిమాలోనూ.. అలాగే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ , బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఖీఅ16 చిత్రంలోనూ ఆమె అవకాశం సొంతం చేసుకుంది. 'దేవర' చిత్రం రెండు పార్ట్‌లుగా రానుంది కాబట్టి.. జాన్వీలో సౌత్‌లో మూడు సినిమాలు చేస్తున్నట్లుగా చెప్పుకోవచ్చు. ఇప్పుడు విజయ్ సినిమాలో కూడా ఆమెకు అవకాశం వచ్చినట్లుగానే టాక్ వినబడుతోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## కల్కి విడుదల కోసం ప్రపంచమంతా ఆసక్తి

### ఉత్కంఠ మధ్య విడుదలతో ఊపిరి పీల్చుకున్న జనం



మాహిష్మతీ ఊపిరి పీల్చుకో... అన్నట్టుగా కొన్నాళ్లుగా సరైన సినిమాలు లేక డీలా పడిన భారతీయ బాక్సాఫీస్‌కు తిరిగి కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చింది ప్రభాస్ 'కల్కి 2898 ఎ.డి'. మన దేశంలోనే కాదు, విదేశాల్లోనూ కొన్ని రోజు లుగా సినీ ప్రియులు ఈ సినిమా గురించే మాట్లాడుకుంటున్నారు. కథానాయకుడు ప్రభాస్‌కీ, 'కల్కి' సినిమాకీ ప్రేక్ష కుల్లో ఉన్న ఆసక్తికి అద్దం పట్టే విషయమది. అత్యంత భారీ బడ్జెట్‌తో దాదాపు రూ.600 కోట్లతో రూపొందిన సినిమా ఇది. సైన్స్ ఫిక్షన్, హిందూ పురాణాలు, భవిష్యత్ కాలం, అగ్ర తారాగణం... మేళవింపుగా రూపొందిన ఈ సినిమా ప్రేక్షకుల దృష్టిని ప్రముఖంగా ఆకర్షించింది. ఎప్పుడెప్పుడా అని విడుదల కోసం ఎదురు చూసేలా చేసింది. ఈ సినిమా నిర్మాణం వెనక ఎన్నో విశేషాలు ఉన్నాయి. సినిమాలో కీలకమైన ఓ పాత్రగా కనిపించే బుజ్జి కార్ కోసమే రూ.6 కోట్లు పైగా ఖర్చు చేశారు. దేశవ్యాప్తంగా పలు నగరాల్లో సందడి చేసిన ఆ కార్ సినిమా ప్రచారంలోనూ కీలక పాత్ర పోషించింది. ఓ ఇంజినీరింగ్ అద్భుతం అంటూ ఆ కార్‌ని పలువురు ప్రముఖులు మెచ్చుకున్నారు. బుజ్జి కార్‌కి అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ గొంతునిచ్చారు. ఈ సినిమా కోసం భవిష్యత్ కాశీ, కాంప్లెక్స్, శంబల అనే మూడు ప్రపంచాల్ని సృష్టించారు దర్శకుడు నాగ్ అశ్విన్. ఆ మూడు ప్రపంచాల నేపథ్యంలోనే ఈ కథ సాగుతుంది. తారాగణం పరంగానూ ఎన్నో విశేషాలున్న చిత్రమిది.

## ప్రసాద్ ఐ మాక్స్ వద్ద సందడి





రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా రూపొందిన 'కల్కి 2898 ఏడీ' రిలీజ్ సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రసాద్ ఐమాక్స్ వద్ద సందడి నెలకొంది. సినిమా చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సినిమాలో ఉపయోగించిన 'బుజ్జి' (వాహనం)ని అక్కడ ప్రదర్శనకు ఉంచారు. దాని వద్ద ఫొటోలు తీసుకునేందుకు ఫ్యాన్స్ పోటీ పడ్డారు. పెద్ద ఎత్తున అభిమానులు తరలి రావడంతో ఐమాక్స్ వద్ద ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741